V3 NEWS
www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
బుధవారం
01-01-2025
సంపుటి : 01 | సంచిక : 240 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## సమష్టిగా ప్రయత్నించాం.. మార్పు సాధించాం..

- కొత్త సంవత్సరంలో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం
- ప్రధాని నరేంద్ర మోడీ



**ఢిల్లీ :** నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోఢీప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. 2024 ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు.'సమష్టిగా ప్రయత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు.. మిగతా2లో...

నోటీసులు ఇచ్చిన

## 24 గంటల్లోనే కూల్చివేతలా?

- బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారు..?
- ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా?
- ఆక్రమణల తొలగింపునకు సంబంధించి చట్టప్రకారమే చర్యలు తీసుకోవాలి
- హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

2







## 'చిన్న మొత్తాలపై' పాత వడ్డీ రేట్లే..

- నాలుగోసారీ యథాతథం
- జనవరి 1 నుంచి మార్చి 31 వరకు ఈ వడ్డీ రేట్లు వర్తిస్తాయి
- ఆర్థిక మంత్రిత్వ శాఖ

2



## సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులు

- మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుంది
- ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలి
- జనవరి 9 నుంచి 15 వరకు అందుబాటులో ప్రత్యేక బస్సులు
- టీజీఎస్ ఆర్టీసీ వెల్లడి

**విశ్వంభర, హైదరాబాద్:**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది.
గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల.. మిగతా2లో...





## తీర్పు ఇచ్చే వరకు..
# కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

- క్వాష్ పిటిషన్‌పై ముగిసిన విచారణ
- మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు
- ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చు
- పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు
- తదుపరి విచారణను ఈనెల 27కి వాయిదా వేసిన ధర్మాసనం



**విశ్వంభర, హైదరాబాద్:**

ఫార్ములాఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్‌దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది.
కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా.. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది.

**ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారు: ఏజీ సుదర్శన్‌రెడ్డి**

ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు.
దానకిశోర్ తరపున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్... మిగతా2లో...

జనవరి 4న

## తెలంగాణ కేబినెట్ భేటీ

- రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం
- భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చించే అవకాశం
- యాదగిరిగుట్ట దేవాలయానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై నిర్ణయం తీసుకునే అవకాశం
- నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం

2



## ధనిక సీఎం చంద్రబాబు

- పేద ముఖ్యమంత్రి మమత
- ముఖ్యమంత్రుల సగటు ఆదాయం ఏడాదికి రూ.13,64,310
- 31 మంది ముఖ్యమంత్రుల మొత్తం ఆస్తి రూ.1,630 కోట్లు
- వెల్లడించిన ఏడీఆర్ నివేదిక

2



మరిన్ని తాజా వార్తల కోసం
స్కాన్ చేయండి

## డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్..

- లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయి
- జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉంది
- కొత్త ఏడాది ప్రభాస్ వీడియో మెసేజ్!

2



## ప్రారంభమైన కొత్త సంవత్సరం..

- దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు
- తెలుగు రాష్ట్రాల్లో అట్టహాసంగా న్యూ ఇయర్ వేడుకలు
- విద్యుద్దీపాలంకరణలు.. లేజర్ షోలు.. టపాసుల మోతలు.. యువత కేరింతలు

2





## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 91 | ₹ 113 |
| స్కిన్‌తో | స్కిన్‌లెస్ |
| ₹ 166 | ₹ 190 |

ప్రజాపాలనలో..

## ప్రజలకు మంచి చేశాం

- హామీల అమలులో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నాం
- నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2



# సమష్టిగా ప్రయత్నించాం.. మార్పు సాధించాం..

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

# డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్..

### కొత్త ఏడాది ప్రభాస్ వీడియో మెసేజ్!

**విశ్వంభర, హైదరాబాద్:** న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు.లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

# 'చిన్న మొత్తాలపై' పాత వడ్డీ రేట్లే..




**ఢిల్లీ:** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్రం మరోసారి యథాతథంగా ఉంచింది. జనవరి మార్చి త్రైమాసికానికి పాత వడ్డీ రేట్లే కొనసాగనున్నాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాలపై వడ్డీ రేట్లను సవరించకపోవడం వరుసగా ఇది నాలుగోసారి. అక్టోబర్ డిసెంబర్ త్రైమాసికంలో కొనసాగిన వడ్డీ రేట్లే మూడో త్రైమాసికంలోనూ కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 1 నుంచి మార్చి 31 వరకు ఈ వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

నోటిఫికేషన్ ప్రకారం.. సుకన్య సమృద్ధి యోజన పథకంపై ఎప్పటిలానే 8.2 శాతం వడ్డీ లభించనుంది. మూడేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ పథకానికి (PPF) 7.1 శాతం, పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్‌పై 4 శాతం వడ్డీ లభిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర పథకంపై 7.5 శాతం లభిస్తుంది. 115 నెలల్లో గడువు తీరుతుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7 శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4 శాతం చొప్పున వడ్డీ లభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

# సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులు

(మొదటి పేజీ తరువాయి)




దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది.

ఏపీలోని ప్రధాన నగరాలకు సర్వీసులు..

హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేస్తోంది.

మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను www.tgsrtcbus.in లో చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 04069440000, 04023450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.

# ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశాం

### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే కూల్చివేతలా?

### హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం



**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలోని ఖాజాగూడ బ్రాహ్మణ కుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి.. 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడంపై అసహనం వ్యక్తం చేసింది. కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే పద్ధతి కొనసాగిస్తున్నారని.. ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని న్యాయస్థానం హెచ్చరించింది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారని ఖాజాగూడలో హైడ్రా నిర్మాణాలను కూల్చి వేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య, మరి కొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు.

శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని కొన్ని నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తర్వాతనే చర్యలు చేపట్టారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారని జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

వాదనలు విన్న న్యాయమూర్తి.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. అయితే, నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా? నోటీసులు జారీ చేసి భాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధరిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణల తొలగింపునకు సంబంధించి చట్టప్రకారమే చర్యలు తీసుకోవాలని హైడ్రాను ఆదేశించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ వివరణ తీసుకొని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


# జనవరి 4న తెలంగాణ కేబినెట్ భేటీ..

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి టీటీడీ తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు.

# ప్రారంభమైన కొత్త సంవత్సరం..



**విశ్వంభర, హైదరాబాద్:** దేశవ్యాప్తంగా కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. టపాసుల మోతలు, కేక్ కటింగ్‌లు, డీజే శబ్దాల మధ్య 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ ప్రజలు 2025కి ఘన స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన వేళ ప్రజలు కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు చెప్పారు. దిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పుణె వంటి నగరాల్లో కొత్త ఏడాది సంబరాలు ఆకాశాన్నంటాయి. తెలుగు రాష్ట్రాల్లో కొత్త సంవత్సర వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి.. నగరాల నుంచి మొదలుకొని పట్టణాలు, గ్రామాల వరకు ప్రజలు వీధుల్లోకి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కొత్త ఏడాదికి స్వాగతమంటూ సంబరాలు చేసుకున్నారు.విద్యుద్దీపాలంకరణలు.. లేజర్ షోలు.. టపాసుల మోతలు.. యువత కేరింతల నడుమ తెలుగు రాష్ట్రాల్లో కొత్త సంవత్సరం వేడుకలు అంబరాన్నంటాయి. బాణసంచా వెలుగుల్లో నగరాలు శోభాయమానంగా వెలుగులీనాయి. కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలుకుతూ ఎక్కడికక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు, డీజేలు, నృత్యాలతో యువత హోరెత్తించారు.హైదరాబాద్, విశాఖ, విజయవాడ, తిరుపతి, వరంగల్, గుంటూరు, నిజామాబాద్, ఖమ్మం, రాజమహేంద్రవరం తదితర నగరాలు, పట్టణాల్లో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాట్లు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యువత నృత్యాలతో హోరెత్తించారు. మిరుమిట్లు గొలిపే బాణసంచా వెలుగుల మధ్య ఆటపాటలతో సందడి చేశారు.పలు చోట్ల ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా బేకరీలు, మటన్ షాపులు, రెస్టారంట్లు, వైన్ షాపుల వద్ద జనం బారులు తీరారు. మరో వైపు పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.




# అప్పు తీర్చమని అడిగితే.. నకిలీ పోలీసులతో దాడి

**ఒంగోలు:** బాకీ డబ్బులు ఎగ్గొట్టడంతో పాటు భారీగా సొమ్ము కాజేసేందుకు నకిలీ పోలీసులతో నాటకమాడిన నిందితుడితో పాటు అతనికి సహకరించిన వారిని ఒంగోలు పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను ప్రకాశం ఎస్పీ ఏఆర్ దామోదర్ మీడియాకు మంగళవారం వెల్లడించారు.శ్యామ్‌కుమార్ ఒంగోలులోని భాగ్యనగర్ రెండో లైన్‌లో సెలూన్ షాపు నిర్వహిస్తున్నాడు. అవసరాల కోసం ఒంగోలుకు చెందిన ఓ వ్యక్తి వద్ద ఆరు నెలల క్రితం రూ.10 లక్షలు అప్పు తీసుకున్నాడు. నెలలు గడిచినా డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో, అప్పు ఇచ్చిన వ్యక్తి ఒత్తిడి పెంచాడు. అప్పు ఎగ్గొట్టడంతో పాటు, ఎలాగైనా అతని నుంచి భారీగా డబ్బు కాజేయాలని శ్యామ్ కుమార్ పథకం పన్నాడు. తనకు పరిచయం ఉన్న హైదరాబాద్‌లో ఫ్యాషన్ డిజైనింగ్ చేస్తూ అప్పుడప్పుడు చిన్న చిన్న యూట్యూబ్ వీడియోలు చేసే విజయలక్ష్మిని సంప్రదించాడు. తనకు సహాయం చేయాలని, అందుకు ప్రతిఫలంగా డబ్బులు ఇస్తానని చెప్పడంతో హైదరాబాద్ నుంచి సందాపురం శ్రీశైలం, దోర్నాల శ్రీశైలంను హైదరాబాద్ నుంచి ప్రకాశం పంపించింది. హైదరాబాద్ కృష్ణానగర్‌లో సినిమా షూటింగ్‌లకు



అద్దెకు దుస్తులు సప్లై చేసే వారి నుంచి నాలుగు జతల పోలీస్ యూనిఫామ్ తీసుకున్నారు.ఈనెల 29న ఉదయం ఒంగోలులోని శ్యామ్ కుమార్ రూమ్ వద్దకు చేరుకున్నారు. పథకంలో భాగంగా అదే రోజు సాయంత్రం 4.30గంటలకు తన రూమ్ వద్దకు వస్తే డబ్బులు ఇస్తానని చెప్పడంతో బాధితుడు శ్యామ్‌కుమార్ చెప్పిన రూమ్ వద్దకు వెళ్లాడు. అప్పటికే అక్కడ విజయవాడకు చెందిన ఓ యువతి గదిలో ఉంటోంది. పథకం ప్రకారం పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న నలుగురు ఒక్కసారిగా వచ్చి బాధితుడిపై దాడి చేసి రేప్ కేసు పెడతామని బెదిరించారు. ఎస్ఐ యూనిఫామ్‌లో ఉన్న వ్యక్తి బాధితుడి వద్ద ఉన్న ఉంగరం లాక్కుని, దుస్తులు తీసేశారు. రూ.కోటిన్నర ఇవ్వాలని లేకపోతే ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెడతామని బెదిరించారు. డబ్బులు ఎగ్గొట్టేందుకు శ్యామ్ కుమార్ ఇదంతా చేశాడని గుర్తించిన బాధితుడు.. వెంటనే ఒంగోలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు చలగర్ల సాయిశ్యామ్ కుమార్, నిమ్మల విజయలక్ష్మి, సందాపురం శ్రీశైలం, సురేష్, అంబర్‌పేట శ్రీలక్ష్మి, కొక్కిరపాటి దుర్గాప్రసాద్, దోర్నాల వినోద్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాజు, శ్రీశైలం పరారీలో ఉన్నట్టు ఎస్పీ తెలిపారు.

# తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయెుద్దు


(మొదటి పేజీ తరువాయి)



ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్ధిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ములాఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్ధార్థ్ దవే ప్రస్తావించారు. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని న్యాయమూర్తిని కోరారు.

# ధనిక సీఎం చంద్రబాబు..

### పేద ముఖ్యమంత్రి మమత



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచారు. ఆయన కుటుంబం ఆస్తులు రూ.931 కోట్లున్నాయి. అప్పు రూ.10 కోట్లుంది. రూ.15 లక్షల ఆస్తి ఉన్న పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఈ జాబితాలో అట్టడుగున నిలిచారు. ముఖ్యమంత్రుల ఆస్తుల వివరాలను సోమవారం అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విడుదల చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబు దాఖలుచేసిన అఫిడవిట్ ప్రకారం.. ఆయన పేరిట రూ.36 కోట్ల ఆస్తులుండగా.. ఆయన సతీమణి భువనేశ్వరి పేరిట రూ.895 కోట్ల ఆస్తులున్నాయి. ఇందులో హెరిటేజ్ ఫుడ్స్‌లో ఉన్న షేర్లనూ కలిపి లెక్కించారు.

**ఏడీఆర్ నివేదిక ఏం చెప్పిందంటే..**

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రుల సగటు ఆస్తి రూ.52.59 కోట్లుగా ఉంది. ముఖ్యమంత్రుల సగటు ఆదాయం ఏడాదికి రూ.13,64,310గా ఉంది. 31 మంది ముఖ్యమంత్రుల మొత్తం ఆస్తి రూ.1,630 కోట్లుగా ఉంది. సంపన్న ముఖ్యమంత్రుల్లో రెండో స్థానంలో ఉన్న పెమా ఖండూ (అరుణాచల్) ఆస్తి రూ.332 కోట్లు. ఆయనకు అత్యధికంగా రూ.180 కోట్ల అప్పుంది. మూడో స్థానంలో ఉన్న సిద్ధరామయ్య (కర్ణాటక) ఆస్తి రూ.51 కోట్లు. ఆయనకు రూ.23 కోట్ల అప్పుంది.రూ.55 లక్షల ఆస్తులతో జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉన్నారు.రూ.1.18 కోట్ల ఆస్తులతో కేరళ సీఎం పినరయి విజయన్ అట్టడుగు నుంచి మూడో స్థానంలో నిలిచారు.

# ఐఏఎల్ పాకెట్ కేలండర్ ఆవిష్కరణ

**విశ్వంభర, మలక్‌పేట:** రంగారెడ్డి జిల్లా కోర్టులో మలక్‌పేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) పాకెట్ కేలండర్‌ను ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీఎల్, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ జయ శ్రీనివాస్ లు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు ఆర్బీ రామారావు, లక్ష్మయ్య, నాగేశ్వరరావు, గంగా ప్రసాద్, పులిగారి గోవర్ధన్‌లు పాల్గొన్నారు.



అసెంబ్లీలో చెప్పిన మెను వేరే..

# హాస్టల్‌లో మెను వేరే.. : హరీశ్‌రావు



**విశ్వంభర, సిద్దిపేట:** నూతన సంవత్సర వేడుకలు విద్యార్థుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి బీసీ హాస్టల్‌లో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో బ్లాంకెట్స్, టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆరు నెలల నుంచి కాస్మోటిక్ చార్జీలు రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు హాస్టల్‌కు వచ్చానన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు రాకపోవడం బాధాకరమన్నారు.అసెంబ్లీలో చెప్పిన మెను వేరే ఉందని.. హాస్టల్‌లో మెను వేరే ఉందన్నారు. విద్యార్థులు ధరించే దుస్తులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని.. మీకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వంలో ఉన్న వారితో మాట్లాడి అమలు అయ్యేలా చేస్తానన్నారు. నూతన సంవత్సరం అంటే విందు వినోదాలు కాకుండా ఉండాలని హాస్టల్ విద్యార్థులకు అవసరమైనవి ఇవ్వాలని చెప్పడంతో కార్యకర్తలు అందరూ ముందుకు రావడం సంతోషమన్నారు. విద్యార్థులు డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడకుండా ఉండాలని.. మంచిగా చదువుకోని తల్లితండ్రుల గౌరవం కాపాడాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాల వైపు వెళ్లడానికి చాలా మంది చూస్తుంటారని.. వాటికి దూరంగా ఉండాలని సూచించారు.తెలిసిన వారెవరైనా ఏదైనా మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్టు తెలిస్తే సార్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇటీవల ఆన్ లైన్ గేమ్ ఆడి ఇద్దరు కానిస్టేబుల్స్ ఆత్మహత్య చేసుకున్నారని.. విద్యార్థులు ఎవరూ ఆన్‌లైన్ గేమ్స్ బారినపడకూడదన్నారు. మన మాజీ మన్మోహన్ సింగ్, అబ్దుల్ కలాం లాంటి వారంతా వీధిదీపాల కింద చదువుకొని పైకి వచ్చారని.. ఫోన్‌లో గేమ్స్ ఆడుకుంటూ సమయాన్ని వృథా చేయకుండా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. 10వ తరగతి విద్యార్థులు బాగా చదవాలని.. ఉజ్వల భవిష్యత్ పది నుంచే ప్రారంభం అవుతుందన్నారు. ప్రత్యేక తరగతుల్లో సొంత ఖర్చులతో స్నాక్స్ ఏర్పాటు చేపిస్తానన్నారు. 10/10 సాధించిన విద్యార్థులకు ఐ ప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానన్నారు. డాక్టర్ చదవాలనుకునే విద్యార్థులను తాను చదివిపిస్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

## జలమండలి కార్మికుల సమస్యల పరిష్కరానికి తగు ఆదేశాలు జారీ

- జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి వెల్లడి



**విశ్వంభర, హైదరాబాద్ :** దీర్ఘకాలికంగా పెండింగ్ లోఉన్న జలమండలి కార్మికుల సమస్యల పరిష్కరానికి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి తగు ఆదేశాలు జారీ చేసారని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్, ఖైరతాబాద్ జలమండలి కార్యాలయంలో మంగళవారం జలమండలి కంగార్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం జలమండలి కార్మికుల సమస్యలపై జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ ను కలసి వినతి పత్రం అందజేసి చర్చించారు. వివిధ సర్కిల్ లలో పెండింగ్లో ఉన్న ప్రమోషన్స్ జి.పి .ఈ నుండి ఎస్.పి.ఇ, టెక్నికల్ గ్రేడ్. 2 మరియు అన్ని బ్రాంచిలు, బోర్డు లో ఖాళీగా ఉన్న ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, జె.టీ.ఓ, క్యూ.ఏ.టీ అప్గ్రేడ్ ప్రమోషన్, ఎన్. వేణుగోపాల్ జె. టీ. ఓ పెండింగ్ ప్రమోషన్ లపై చేర్చించమని, అలాగే జలమండలి కార్మికులకు ఉచిత హెల్త్ కార్డుల వెంటనే తగు చెర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కరానికి వెంటనే ఆదేశాలు జారీ చేసారని మొగుళ్ళ రాజి రెడ్డి తెలిపారు. యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ బి. భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామ రాజు, ప్రధాన కార్యదర్శి సి. హెచ్. సురేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు రఘునాథ్, నాగరాజు వర్మ, వెంకటేష్ తదితరులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.

## పాకిస్థాన్ అమ్మాయితో ప్రేమాయణం..

### సరిహద్దులు దాటి కటకటాల్లోకి వెళ్లిన యువకుడు

**ఇస్లామాబాద్:** ఫేస్‌బుక్‌లో ఏర్పడిన ఇద్దరి మధ్య పరిచయం ప్రేమగా మారింది. తన ప్రేయసిని కలుసుకునేందుకు ఆ యువకుడు అక్రమంగా దేశ సరిహద్దులు దాటి వెళ్లాడు. అక్కడి పోలీసుల చేతికి చిక్కి.. కటకటాల పాలయ్యాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌కు చెందిన 30 ఏళ్ల బాదల్ బాబుకు పాకిస్థాన్‌లోని పంజాబ్‌కు చెందిన మహిళతో ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. అది క్రమంగా ప్రేమగా మారింది.

'ఆమెను కలిసేందుకు బాదల్ బాబు ఇండియాపాక్ సరిహద్దును దాటి ఆ దేశానికి అక్రమంగా వెళ్లాడు. విషయం తెలుసుకున్న అక్కడి పోలీసులు మండి బహుద్దీన్ పట్టణంలో అతడిని అరెస్టు చేసి.. అక్కడి చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజుల కస్టడీ విధించింది. డిసెంబరు 27న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పాకిస్థాన్ వెళ్లేందుకు బాదల్ బాబు ప్రయత్నించడం ఇది మొదటిసారేం కాదు. గతంలో రెండుసార్లు ప్రయత్నించి విఫలమయ్యాడు. మూడోసారి విజయవంతంగా ప్రేయసి దగ్గరికి చేరుకున్నప్పటికీ.. పోలీసుల చేతికి చిక్కాడు. బాదల్ బాబు అక్రమ ప్రవేశంపై పాక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇక్కడికి రావడానికి కేవలం ప్రేమ వ్యవహారమే కారణమా? దీని వెనక ఇంకేమైనా కారణాలున్నాయా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

## వైభవంగా వేగ జ్యువెలర్స్ నూతన సంవత్సర వేడుకలు




**విశ్వంభర, హైదరాబాద్ :** కాలాతీత నైపుణ్యం, విలాసానికి ప్రతిరూపమైన వేగా జ్యువెలర్స్, పండుగ సీజన్‌లో హైలైట్‌గా నిలిచే దగదగల ఆభరణాల సోయగం వేగ జ్యువెలర్స్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మై హోం భూజ ప్రెసిడెంట్ నడింపల్లి నాని రాజు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేకమైన ఈవెంట్ 31వ తేదీన మై హోమ్ భూజా, హైటెక్ సిటీలో కుటుంబాలతో, చిన్న పిల్లలు అందరూ కలసి వినోదం, కమ్యూనిటీ యొక్క భావాన్ని మిళితం చేయడం ద్వారా మేము 2025 ని సుమారు 2 వేల మందితో సంతోషాలతో స్వాగతిస్తున్నామన్నారు. అనంతరం వేగ జ్యువెలర్స్ అధినేత మనిదీప్ మాట్లాడారు. మన సమిష్టి ప్రయాణాన్ని పునర్నిర్వచించు కోవడానికి సిద్ధంగా ఉన్న 2025లో ప్రపంచం ధైర్యంగా అడుగు పెట్టింది. ప్రతి నూతన సంవత్సరంలో తాజా అవకాశాలు, కొత్త లక్ష్యాలు, ప్రగతి కోసం ఉమ్మడి ఆకాంక్షల వాగ్దానం వస్తుంది. ఈ సంవత్సరం, గతంలో కంటే ఎక్కువగా, ప్రతి రంగంసాంకేతికత, సుస్థిరత, ఆరోగ్య సంరక్షణ, అంతకు మించి పరివర్తనాత్మక పురోగతికి సంభావ్యతను కలిగి ఉంటుందన్నారు.

అతిరథమహారథులు సినీ దర్శకులు నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, మలనేని గోపి చంద్, సంజన రెడ్డి, నటీమణులు మీనాక్షి చౌదరి, ఇషా రెబ్బ, నిర్మాతలు ఎస్‌కేఎన్, నాగ వంశీ, చిరంజీవి కుమార్తె సుస్మిత, మహా న్యూస్ సీఈఓ వంశీ, ఆర్ జే హేమంత్, సుమారు 2 వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొని కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు.

## వర్సిటీలో విద్యార్థినిపై దారుణం..

### మదురై నుంచి చెన్నైకి బీజేపీ నిరసన ర్యాలీ

**చెన్నై:** అన్నా వర్సిటీలో విద్యార్థినిపై అత్యాచార ఘటనకు వ్యతిరేకంగా బీజేపీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తోంది. బాధితురాలికి న్యాయం చేసేందుకు పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీకి పిలుపునిచ్చింది. మదురై నుంచి చెన్నై వరకు దాదాపు 450కి.మీల మేర ర్యాలీ చేపట్టనున్నట్లు భాజపా తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై వెల్లడించారు. ఈ కేసులో నిందితులు డీఎంకేకు చెందినవారని, అందుకే ఈ విషయాన్ని దాచిపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

మహిళలపై అకృత్యాలను నిరసిస్తూ భాజపా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఉమరాతి రాజన్ ఆధ్వర్యంలో ఈ న్యాయ ర్యాలీ జనవరి 3న ప్రారంభం కానుంది. ఈ ర్యాలీ చెన్నైకి చేరుకున్న అనంతరం మహిళా విభాగం తమ డిమాండ్లపై గవర్నర్‌కు వినతిపత్రం అందజేయనుందని అన్నామలై తెలిపారు. అన్నావర్సిటీలోని క్యాంపస్‌లో ఇటీవల 19 ఏళ్ల విద్యార్థిపై లైంగిక దాడి ఘటన రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ దారుణంపై విపక్షాలతో పాటు పౌర సమాజం నుంచి నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితుడు అధికార డీఎంకేకు చెందిన వ్యక్తి అంటూ పలువురు చేస్తున్న ఆరోపణల్ని ఆ పార్టీ ఖండించింది. మరోవైపు, తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం మహిళలకు భద్రత కల్పించడం లేదని అన్నామలై ఆరోపిస్తున్నారు. అన్నా విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై అత్యాచార ఘటనకు వ్యతిరేకంగా ఇటీవల ఆయన కోవైలో తన ఇంటి ఎదుట కొరడా (జాటి)తో కొట్టుకుంటూ నిరసన తెలిపిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకూ పాదరక్షలు ధరించబోనంటూ ఆయన శపథం చేశారు.

## ఇది శాసనమండలి హృదయవేదన..

### రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ మధుసూదనాచారి లేఖ



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బహిరంగ లేఖ రాశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచక పోవడం భాధాకరమని మధుసూదనాచారి తన లేఖలో పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇది తన అభిప్రాయం కాదు శాసనమండలి హృదయ వేదన అని మధుసూదనాచారి పేర్కొన్నారు. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు అని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదనాచారి సూచించారు.

## కొండాపూర్‌లోని అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్ని ప్రమాదం



**విశ్వంభర, హైదరాబాద్:** కొండాపూర్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీ గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లో మంగళవారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులో అగ్ని ప్రమాదం సంభవించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే అగ్ని ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాద తీవ్రతకు అపార్ట్‌మెంట్ వాసులు భయంతో బయటకు పరుగులు తీశారు.

### సంక్షేమం, అభివృద్ధి..

## ప్రజల సహకారంతో చేసి చూపిస్తాం

### : చంద్రబాబు

**విశ్వంభర, అమరావతి:** తెలుగు ప్రజలందరికీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో ప్రజలకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు. ''2024లో ప్రజలు ఇచ్చిన చారిత్రక తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది. కేవలం ఆరు నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను ఆవిష్కృతం చేశాం. పేదవాడి భవిష్యత్‌కు భరోసా కల్పిస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచాం. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లోనే చెల్లించి రైతన్నల్లో సంతోషాన్ని నింపాం. ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. సరికొత్త విధానాలు అమలు చేయడం ద్వారా ఏపీకి మళ్లీ పెట్టుబడులు రప్పిస్తున్నాం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికాం. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోంది. 'స్వర్ణాంధ్ర2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి.. ప్రజలందరి సహకారంతో చేసి చూపిస్తాం'' అని చంద్రబాబు తెలిపారు.




## డీడీఎంఎస్‌లో వివిధ వొకేషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**విశ్వంభర, ఉస్మానియా యూనివర్సిటీ :** దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవతరగతి అని వివరించారు.రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్‌ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యుజన్ టెక్నీషియన్ వంటి పారామెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు వచ్చే నెల 20వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6305895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఏర్పాటైన సిట్‌లో మార్పులు



**విశ్వంభర, అమరావతి:** రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, స్మగ్లింగ్‌పై సమగ్ర విచారణ కోసం ఏర్పాటైన సిట్ బృందంలో మార్పులు చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసుల దర్యాప్తు, విచారణ కోసం గతంలో ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. బృందంలో కొందరు సభ్యుల నియామకంపై వచ్చిన అభ్యంతరాలపై స్పందించిన ప్రభుత్వం సిట్‌లో మార్పులు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు, బీసీ సంక్షేమశాఖ కాకినాడ ఈడీ ఎ.శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమశాఖ కర్నూలు ఆర్జేడీ పి.రోహిణి, విజయనగరం జిల్లా పౌరసరఫరాల అధికారి కె.మధుసూదన్‌రావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాల సరస్వతి సిట్ సభ్యులుగా ఉన్నారు. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడలో నమోదైన 13 కేసులపై సిట్ విచారణ జరపనుంది. సిట్‌లో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ హోదా అధికారులు, పౌరసరఫరాల శాఖకు చెందిన అధికారులు ఉన్నారు. గతంలో నియమించిన నలుగురు డీఎస్పీలపై అభ్యంతరాలు వచ్చిన నేపథ్యంలో ఇతర శాఖల అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.






మనం ఎన్నుకున్న ప్రభుత్వాలే..

# మనకు ద్రోహం చేస్తున్నాయి

- ఒకపక్క చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దుకై జరుగుతున్న పోరాటం
- ఈసమయంలోనే ప్రమాదకరమైన సింథటిక్ కెమికల్ కంపెనీ నిర్మాణం ఎందుకు?
- ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండానే దొడ్డిదారిలో అనుమతులకోసం ప్రయత్నాలు
- వెంటనే ఆపేయాలంటూ పౌర, ప్రజా, కార్మిక సంఘాల డిమాండ్

**చిత్తనూరు విత్తనాలు కంపెనీ ఏర్పాటుచేసిన జూరాల ఆర్గానిక్ ఫార్మ్, ఇండస్ట్రీస్ వారు ఆ కంపెనీని అనుమతులు స్థాయికి మించి పెంచబోతున్నారు.దానితోపాటు కాలుష్య కారక ఫార్మా ఉత్పత్తులకు ఏ నియమ నిబంధనలు జాగ్రత్తలు పాటించకుండానే రోజుకు రెండు లక్షల లీటర్ల అమ్మోనియం తయారు చేసే సింథటిక్ కెమికల్ ప్లాంట్ ఏర్పాటుకు తెగబడుతున్నారు. నిజానికి ఇటువంటి పరిశ్రమ బీ2 కేటగిరి కిందకి రాదు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు తప్పకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి. అవేవీ జరపకుండానే నైట్రోజన్ మరియు హైడ్రోజన్ నుండి అమోనియం తయారు చేస్తామని ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ముందు పెట్టారు. ఆ శాఖ దొడ్డిదారిలో అనుమతులు మంజూరు చేయడానికి సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది. ఇదే జరిగితే ప్రజలు ఈ ప్రాంతాన్ని ఉన్న ఆధారాల్ని వదిలి పోవలసి వస్తుంది. మనం ఎన్నుకున్న ప్రభుత్వాలే మనకు ఇలా ద్రోహం చేస్తున్నాయి. ఈ అన్యాయాలను ఎట్లా సహించాలి. ఎట్లా తట్టుకోవాలి. ఇది చిత్తూరు పరిసర గ్రామాలకు మహబూబ్నగర్ జిల్లాకే కాదు తెలంగాణకు మన కృష్ణానదికి ప్రమాదం. దేవరకద్ర శాసనసభ్యుడు కోయిల్ సాగర్ లిఫ్ట్ నీరు 50,000 ఎకరాల పూర్తి ఆయికట్టుకు ఇవ్వాలని ఇప్పుడు 12,000 ఎకరాలకు ఇస్తున్నారని అసెంబ్లీలో అడిగాడు. ఆయనకు కోయిల్ సాగర్ నీరంతా ఇథనాల్ కంపెనీ తన్నుకు పోతున్నదని తెలుసు. ఈ అక్రమాన్ని ఆపడానికి ఆయన చిన్న ప్రయత్నం కూడా చేయలేదు. పైగా ఇప్పుడు బి టు కేటగిరీ కింద అనుమతించిన ఇథనాల్ ప్లాంట్ కు ఏకంగా సింథటిక్ కెమికల్స్ ను తయారు చేసే ఇథనాల్ ఇంధన ప్లాంట్ గా మార్చడానికి పూనుకుంటున్నారు. మరి కంపెనీ యాజమాన్యం ఎవరిని శాసించి ఈ అక్రమానికి తగపడుతున్నది ప్రభుత్వము స్థానిక ఎమ్మెల్యేలు అడగాలి కదా కాలుష్య కంపెనీ వద్దని అన్న ప్రజల్ని హింసించడానికి ప్రభుత్వం ఉంది కానీ నేరానికి పాల్పడుతున్న కంపెనీని ఆపడానికి యాజమాన్యాన్ని శిక్షించడానికి ప్రభుత్వం లేదా అని అడగవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఇథనాల్ ఉత్పత్తి కంపెనీ ఏర్పాటు చేస్తున్న వాళ్లు ప్రజలను మోసం చేసి కడుపులు కొట్టి పన్నులు కూడా ఎగవేసి దోచుకున్న సొమ్ముతో ఏర్పాటు చేస్తున్నారు.**

ఆ దోపిడీ సొమ్ముతోనే రాజకీయ పదవులు కొంటున్నారు. ఒకవేళ ప్రజల మీద ప్రేమ బాధ్యత ఉంటే రాజకీయ నాయకులు అయితే ప్రజలు నాశనమయ్యే కంపెనీలు పెట్టరు. అలాంటి వ్యాపారాలు చేయరు. సంపన్నులు తమ ప్రయాణ వాహనాలతో వాడే పెట్రోల్ లో కలిపిన 20% ఇథనాల్ ఇంధనంతో నడిచే వాహనాల వల్ల వెలువడే కర్బన ఉద్గారాలు తగ్గవని ఇథనాల్ ఉత్పత్తి క్రమం లో విసర్జించే విషపూరిత కాలుష్య పదార్థాలతో గాలి, నీరు, నేల పాడవుతాయని ఇథనాల్ ఉత్పత్తికి వాడే ఆహార పదార్థాలతో దేశంలో ఆకలి సమస్య వస్తుందని ప్రజా శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.విద్యుత్ తో నడిచే వాహనాలను వాడమని సూచిస్తున్నారు. అయినా ప్రభుత్వాలు అక్రమంగా పెట్టుబడులు పోగేసుకున్న దోపిడీ వర్గాలకు అండగా ఉంటూ ప్రజల మీదకే కేసులు నిర్బంధాలు లాఠీలు ప్రయోగిస్తున్నారు పారిశ్రామిక రంగంతో ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయి అంటున్నారు కానీ చిత్తనుర్ లో రైతుల మీద లాటిలు విరిగి చావులు దాపురించాయి తప్ప ఉద్యోగాలు రాలేదు ఇప్పుడు తెలంగాణ అంతటా ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాటాలు తీవ్రమవుతున్నాయి. వ్యవసాయ రంగం చూపిన స్థాయిలో వెయ్యో వంతు కూడా ఇథనాల్ కంపెనీలు స్థానికులకు ఉపాధి చూపజాలవు. పైగా నోటికాడి ముద్దలు లాగేస్తాయి. ఆహార ధాన్యాలు కొలత రావడంతో ధరలు విపరీతంగా పెరుగుతాయి.

జూరాల ఆర్గానిక్ ఫార్మ్ మరియు ఇండస్ట్రీస్ వారు చిత్తనూరులో అల్లనేరేడు పండ్ల రసాల కంపెనీ ఏర్పాటు చేస్తున్నామని ప్రజలను నమ్మించి పనులు ప్రారంభం చేసుకున్నారు. ఆ సమయానికి కేంద్రం ఇథనాల్ పాలసీ ప్రకటించింది. ప్రజలకు సమాచారం






ఇవ్వకుండా రెడ్ కేటగిరీకి చెందిన ఇథనాల్ ఉత్పత్తి కంపెనీ కోసం భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టారు. ఇది గమనించి ప్రశ్నించిన చిత్తనూర్ రైతాంగాన్ని పోలీసులతో బెదిరించారు. అయినా ఆ గ్రామ యువరైతాంగం దీక్షాశిబరం ఏర్పాటు చేసి ఇథనాల్ ఉత్పత్తి పర్యవసానాలను వివరంగా తెలుసుకున్నారు. కంపెనీ యాజమాన్యం ప్రజలకు అధికారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అబద్ధాలు చెప్పి ముడుపులు మార్గంలో అనుమతులు తెచ్చుకుంది. ప్రజల వైపు నుంచి పర్యావరణం వైపు నుంచి ఆలోచించవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రోరల్ బాండ్లకు లొంగి గుడ్డిగా అనుమతిలిచ్చాయి. గ్రామ రైతాంగం పూనుకొని కంపెనీ యాజమాన్యం చెప్పిన అబద్ధాలు పొట్ట విప్పి చూపించడం మొదలుపెట్టారు.కంపెనీ రద్దు కాకపోతే గ్రామాలు నష్టపోతాయని అనేక పోరాటాలతో సాధించుకున్న కోయిల్ సాగర్ నీరు రైతాంగానికి దక్కకుండా పోతుందని ఇప్పుడిప్పుడే స్థానికంగా ఉంటున్న ప్రజలు తిరిగి వలస బాట పట్టే స్థితి కలుగుతుందని ఓపికగా వివరించింది. ఇంకోవైపు రైతాంగంతో కలిసి అనేక సదస్సులు, ఆందోళనలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, పాదయాత్రలు బహిరంగ సభలు నిర్వహించింది ఇతని ఉత్పత్తితో తెలంగాణ ముప్పున పడుతుందని రాష్ట్రమంతా తెలుసుకున్నాం నిరంతర కార్యాచరణ అమలు చేసింది దానితో కంపెనీ యాజమాన్యం అధికారులను సంస్థలను వ్యవస్థలను తమకు అనుకూలంగా మలుచుకుంది కంపెనీ యాజమాన్యం లోని బండి పార్థసారథి రెడ్డి ఏకంగా రాజ్యసభ ఎంపీ పదవి తెచ్చుకున్నాడు

శాంతికంగా ప్రజాస్వామ్య బద్ధంగా సాగిన పోరాటం మీద హింసను ప్రేరేపించాడు.

ఈ ఉద్యమానికి అప్పటికి ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులందరూ మద్దతు ప్రకటించారు. వామపక్ష పార్టీలు పారిశ్రమక అభివృద్ధి అవసరం కదా అంటూనే కొన్ని సందర్భాలలో మద్దతు తెలిపారు .బిజెపి వారు ఇథనాల్ పాలసీకి సొంతదారులు కనుక ఉద్యమంలోకి రాలేకపోయారు. ఇక భారత రాష్ట్ర సమితి వారు తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. కంపెనీ ఏర్పాటును అడ్డుకుంటే సహించేది లేదన్నారు .22 అక్టోబర్ 2023న పోలీసులను సంఘటిత పరిచి తీవ్రంగా దాడి చేయించారు. రైతులు పోరాట కమిటీ ప్రతినిధుల ను జైలు పాలు చేశారు. అప్పుడు చిత్తనురు ఎక్లాస్పూర్ జిన్నారం రైతులు యువకులు రెండు నెలలపాటు గ్రామాలలోకి రాలేని పరిస్థితి కల్పించారు ఇప్పటికీ ఆ నిర్బంధం కొనసాగుతూనే ఉంది కాలుష్య కంపెనీలు ఏర్పాటు పోలీసులకు ఎందుకంత ఇష్టమో.. అన్నం పెట్టే రైతుల మీద ఎందుకంత కోపం ప్రజలు ఆలోచించారు. బిఆర్ఎస్ కు తమ ఆగ్రహం రుచి చూపించారు. ఎన్నికల్లో ఆ పార్టీ ఈ ప్రాంతంలో మూడు ఎమ్మెల్యే సీట్లు కోల్పోయింది.

చిత్తనూరు ఇత్తనాలు కంపెనీ ఎత్తేయాలని ప్రజలు పోరాడుతున్నప్పుడు కానీ ఆ ఉద్యమం మీద పోలీసులు హింస ప్రయోగించినప్పుడు కానీ దిలావత్పూర్ ఇథనాల్ వ్యతిరేక ఉద్యమ సందర్భంలో లగచర్ల రైతుల పోరాటం సందర్భంలో స్పందించినట్లుగా పార్టీలు సంఘాలు స్పందించలేకపోయాయి. వామపక్ష పార్టీలు ముఖ్యమంత్రితో చర్చించే ఆలోచన చేయలేదు. అనేక రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్న వారు కూడా న్యాయం కోసం ప్రయత్నం చేయలేకపోయారు ఉమ్మడి మహబూబ్ నగర్ రైతాంగం మా వెనుకబాటుతనం మీకు పట్టరానిదైందా? మేము ఓపికతో చేసిన శాంతియుత పోరాటం మీద పోలీసులు చేసిన హింస మీకు కనిపించలేదా అని అంటే ఏం జవాబు చెప్తారు? అన్నీ అర్థం చేసుకుందాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తనను గెలిపిస్తే తనకు బలమిస్తే వెనుకబాటు తనానికి నెట్టిన మహబూబ్నగర్ ను అభివృద్ధి చేస్తానన్నాడు.

ఫార్మా రసాయన కంపెనీల అభివృద్ధి మహబూబ్ నగర్ కి అవసరం లేదు కొత్త అభివృద్ధి ఏమో కానీ మా భూములు పోకుండా మేము కాలుష్యానికి బలి కాకుండా చూడాలని రైతాంగం ముఖ్యమంత్రిని కోరుకున్నారు. మీరు కంపెనీ వైపు ఉంటారా పోలీసులతో మమ్మల్ని హింసిస్తారా లేక మా భూములు నీళ్ల మా బతుకులు నాశనం చేసే కంపెనీలు రద్దుచేసి మమ్మల్ని కాపాడతారా అని అడుగుతున్నారు. ఎంత అణచివేసిన ఊపిరికి ఊపిరికి మధ్య విరామం లాగా విరామం ఉంటుందేమో గాని పోరాటం ఆగదు. కంపెనీ ఎత్తేసినప్పుడు మాత్రమే ముగింపు.

ప్రజలు చీకోడుతున్న ప్రతిక్షణం హీనులు అనీ అవమానిస్తున్న లజ్జా రహితంగా కంపెనీ యజమాన్యం నేరానికి పాల్పడుతూ నిలబడుతున్నదంటే అది ప్రభుత్వాన్ని లొంగదీసుకునీ నేరాలు చేస్తున్నది. ఇది శాసనసభ్యులకు ముఖ్యమంత్రి కి తెలంగాణ ప్రభుత్వానికి అటు కేంద్ర ప్రభుత్వానికి కూడా సవాలు. ప్రజలు పోరాడి గెలుస్తారు. భూమిని, నీటిని, గాలిని కలుషితం చేసి నోటికాడ ముద్ద గంజి తయారు చేసే విత్తనాలతో తెలంగాణకు కీడే కానీ మేలు కాదు.

పౌర, ప్రజా, కార్మిక సంఘాల డిమాండ్లు ఇవే..

- చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలి
- ప్రమాదకరమైన సింథటిక్ కెమికల్స్ కంపెనీ నిర్మాణం ఆపాలి.
- పెద్ద ధన్వాడ విత్తనాలు కంపెనీ పనులు మొదలుపెట్టురాదు. హిందూపూర్ కంపెనీ పనులు ఆపివేయాలి.
- తెలంగాణలో మొదలు పెట్టదలచిన 30 విత్తనాలు కంపెనీల అనుమతులు రద్దు చేయాలి.
- ప్రమాదకర విత్తనాలు ఉత్పత్తికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలపై కార్యకర్తలపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలి.

చిత్తనూరు విత్తనాలు కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ. భాగస్వామ్య సంఘాలు.చిత్తనూరు యువక, రైతు మండలి, ఎక్లాస్ పూర్ రైతు మండలి, పాలమూరు అధ్యయన వేదిక (పీఏవీ) కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి (కేవీఎన్పీఎస్) కుల నిర్మూలన పోరాట సమితి( కే ఎన్ పి ఎస్) తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య(టీఎఫ్టీయూ ), ఏఐఎస్ఎఫ్, ప్రజా కళామండలి (పీకేఎం) సావిత్రిబాయి పూలే మహిళా సంఘం( ఎస్ఎంఎస్) తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) చైతన్య మహిళా సంఘం(సీఎంఎస్ )



- ఖలీల్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య (టీఎఫ్టీయూ)

# ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్

**- నేడు ఆయన జయంతి**



సత్యేంద్రనాథ్ బోస్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో జనవరి 1, 1894 నాడు అమోదిని దేవి, సురేంద్రనాథ్ బోస్ దంపతులకు జన్మించారు.1909 లో జరిగిన మెట్రిక్యులేషన్ ప్రవేశ పరీక్షలో అత్యధిక మార్కులు పొంది ఉత్తీర్ణుడయ్యాడు. కలకత్తాలో గల ప్రెసిడెన్సీ కళాశాలలో తన జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించడానికి ప్రేరణనిచ్చిన గొప్ప ఉపాధ్యాయులైన జగదీశ్ చంద్రబోస్, ప్రఫుల్ల చంద్రరాయ్ ల ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్రంలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసాడు ఘనాథ్ సాహ, పి.సి.మహలానోబిస్, సిసిర్ కుమార్ మిత్రా కూడా ఇతని సహధ్యాయులే. సత్యేంద్రనాథ్ బోస్ బి.యస్సీలో "అనువర్తిత గణిత శాస్త్రం "ను ప్రధాన విషయంగా తీసుకొని 1913 లో మొదటి స్థానంలో ఉత్తీర్ణుడయ్యాడు. 1915 లో అనువర్తిత గణిత శాస్త్రంలో ఎం.యస్సీ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడై కలకత్తా విశ్వవిద్యాలయంలో కొత్త రికార్డు ను స్వంతం చేసుకున్నాడు. అది ఇంతవరకు ఎవరూ అధికమించకపోవడం విశేషం.

ఎం.యస్సీ పూర్తి చేసిన తర్వాత 1916 లో కలకత్తా విశ్వవిద్యాలయంలో పరిశోధకునిగా చేరాడు. అపుడే ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతం వెలువడింది.అచట అతను సాపేక్ష సిద్ధాంతం పై తన పరిశోధనలు ప్రారంభించాడు. ఇది విజ్ఞాన శాస్త్ర అభివృద్ధి చరిత్రలో ఒక విశేషమైన యుగంగా చెప్పుకోవచ్చు. మేఘనాథ్ సాహాతో పాటు, బోస్ 1919 లో ఐన్‌స్టీన్ ప్రత్యేక, సాధారణ సాపేక్షతపై రాసిన పత్రాలు జర్మన్, ఫ్రెంచ్ భాషా అనువాదాల ఆధారంగా ఆంగ్లంలో మొదటి పుస్తకాన్ని సిద్ధం చేశాడు.

ఢాకా విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్ర విభాగానికి రీడర్‌గా పని చేసేటపుడు ఎం.యస్సీ, బి.యస్సీ (ఆనర్స్) వంటి అధునాతన కోర్సులు నేర్పడానికి బోస్ ప్రయోగశాలలతో సహా సరికొత్త విభాగాలను ఏర్పాటు చేశాడు.అదేవిధంగా బోస్ క్లాసికల్ భౌతికశాస్త్రం గురించి ప్రస్తావించకుండా, ఒకేలా ఉండే కణాలతో గణన స్థితుల అద్భుతమైన మార్గం ద్వారా ప్లాంక్ యొక్క క్వాంటం వికిరణాల నియమాన్ని ఉత్పాదించిన ఒక పరిశోధనా పత్రాన్ని వ్రాసాడు. ఈ పత్రం క్వాంటం గణాంకాల రంగంలో ప్రభావశీలమైనది. దీనిని నేరుగా జర్మనీలోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌కు పంపాడు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆ పరిశోధనా పత్రం ప్రాముఖ్యతను గుర్తించి, దానిని జర్మన్ భాషలోకి అనువదించాడు. దానిని బోస్ తరపున ప్రతిష్ఠాత్మక "జీట్స్‌క్రిఫ్ట్ ఫర్ ఫిజిక్"కు సమర్పించాడు. ఈ గుర్తింపు ఫలితంగా, బోస్ యూరోపియన్ ఎక్స్‌రే, క్రిస్టల్లాగ్రఫీ ప్రయోగశాలలలో రెండు సంవత్సరాలు పని చేయగలిగాడు. ఈ సమయంలో అతను లూయిస్ డి బ్రోగ్లీ, మేరీ క్యూరీ , ఐన్‌స్టీన్‌లతో కలిసి పనిచేశాడు. బోస్ ఒక ఎక్స్‌రే క్రిస్టల్లాగ్రఫీ ప్రయోగశాల కోసం ఉపకరణములను కూడ రూపొందించాడు. ఎక్స్‌రే వర్ణపటశాస్త్రం, ఎక్స్‌రే వివర్తనం, పదార్థ అయస్కాంత లక్షణాలు, దృశా వర్ణపటశాస్త్రం, నిస్తంత్రీ విధానం, ఏకీకృత క్షేత్ర సిద్ధాంతాలలో పరిశోధనా కేంద్రంగా మార్చడానికి అతను ప్రయోగశాలలు, గ్రంథాలయాలను ఏర్పాటు చేశాడు. అతను మేఘనాథ్ సాహాతో కలిసి ఆదర్శ వాయువులకు సమీకరణాన్ని ప్రచురించాడు.అతను బక్రేశ్వర్ వద్ద వేడి నీటి బుగ్గలలో హీలియం వెలికితీత వంటి అనువర్తిత పరిశోధనలలో పనిచేశాడు. ప్రతి విద్యార్థి స్థానిక సామగ్రిని, స్థానిక సాంకేతిక నిపుణులను ఉపయోగించి తన సొంత పరికరాలను రూపొందించాలని పట్టుబట్టాడు. దైవ కణాల పరిశోధన విశ్వ సృష్టికి సంబంధించిన దైవ కణాల పరిశోధన వెనక సత్యేంద్ర నాథ్ బోస్ కృషి చాలా ఉంది. బోస్ అణు భౌతిక శాస్త్రంలో అనేక పరిశోధనలు జరిపాడు. క్వాంటమ్ ఫిజిక్స్‌పై అధ్యయనం చేశాడు. విశ్వంలోని ప్రాథమిక కణాలపై పరిశోధనలో భాగంగా 1920లలో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌తో కలిసి క్వాంటం మెకానిక్స్‌లో బోస్ఐన్‌స్టీన్ స్టాటిస్టిక్స్, బోస్ఐన్‌స్టీన్ కండెన్‌సేట్ సిద్ధాంతం నిర్మాణా అధ్యయనం వల్లే అణు భౌతికశాస్త్రంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రాథమిక కణాలపై వీరు సమర్పించిన అధ్యయన ఫలితాలను ప్రస్తుతం బోస్ఐన్‌స్టీన్ స్టాటిస్టిక్స్‌గా పరిగణిస్తున్నారు. వీరు ప్రతిపాదించిన కణాల ఆధారంగానే తర్వాతి కాలంలో దైవకణానికి సంబంధించిన సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి.విజ్ఞాన శాస్త్రానికి అతను చేసిన సేవల జ్ఞాపకార్థం, కణ భౌతిక శాస్త్రంలో ప్రాథమిక ఉప పరమాణు కణాలలోని ఒక కణానికి "బోసాన్స్" అని సత్యేంద్ర నాథ్ బోస్ పేరు పెట్టి ఆతనికి అరుదైన గౌరవాన్ని అందించారు.దైవకణం ఉనికిని గుర్తించడంలో భారతీయులూ కీలకపాత్ర పోషించారని యూరోపియన్ పరిశోధన సంస్థ 'సెర్న్' శాస్త్రవేత్తలు 'ఈ చరిత్రాత్మక ప్రాజెక్టుకు భారత్ తండ్రి వంటిది' అని వ్యాఖ్యానించారు. భారతీయ శాస్త్రవేత్తలు సీవీరామన్, మేఘనాథ్ సాహా, సత్యేంద్రనాథ్ బోస్‌లను ఫిజిక్స్‌లో చెరగని ముద్రవేసిన త్రిమూర్తులుగా చెబుతారు.

బోస్ ప్రతిపాదించిన బోసన్, బోస్ఐన్‌స్టీన్ గణాంకాలు ,బోస్ఐన్‌స్టీన్ కండెన్సేట్ భావనలకు సంబంధించిన పరిశోధనల కోసం ఏడు నోబెల్ బహుమతులు లభించినప్పటికీ, బోస్‌కు స్వయంగా నోబెల్ బహుమతి లభించలేదు.బోస్ఐన్‌స్టీన్ కండెన్సేట్ అనేది చాలా తక్కువ ఉష్ణోగ్రతల వద్ద సంభవించే పదార్థ స్థితి, ఇక్కడ బోసాన్‌ల సమూహం ఒకే క్వాంటం స్థితిని ఆక్రమిస్తుంది. ఈ దృగ్విషయం వివిధ రంగాలలో అనువర్తనాలను కలిగి ఉంది, వీటిలో:

- మెరుగైన ఖచ్చితత్వం మరియు స్థిరత్వంతో అత్యంత పొందికైన లేజర్‌లను సృష్టించడానికి బీఈసీలను ఉపయోగించవచ్చు.
- బీఈసీలు సూపర్ కండక్టివిటీని అధ్యయనం చేయడంలో సహాయపడతాయి, విద్యుత్ నిరోధకత అదృశ్యమయ్యే స్థితి, ఇది శక్తి ప్రసారం మరియు నిల్వలో సంభావ్య పురోగతికి దారితీస్తుంది.
- క్వాంటం కంప్యూటర్ల యొక్క ప్రాథమిక యూనిట్లు అయిన క్వాంటం బిట్‌లను సృష్టించడానికి బీఈసీలను ఉపయోగించవచ్చు, ఇవి కంప్యూటింగ్ శక్తిని విప్లవాత్మకంగా మార్చగలవు.
- గురుత్వాకర్షణ, భ్రమణం మరియు ఇతర భౌతిక పరిమాణాలను కొలవడానికి అత్యంత సున్నితమైన సెన్సార్‌లను సృష్టించడానికి బీఈసీలను ఉపయోగించవచ్చు.
- బీఈసీ లను అపూర్వమైన ఖచ్చితత్వంతో అణు గడియారాలను సృష్టించడానికి ఉపయోగించవచ్చు, ఇది జీపిఎస్,ఇతర నావిగేషన్ వ్యవస్థలను మెరుగుపరుస్తుంది.

ప్రోటీన్లు, డీఎన్ఏ వంటి జీవసంబంధమైన అణువుల నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం లక్ష్యంగా ఉన్న మందులు మరియు చికిత్సల అభివృద్ధికి దారితీసింది. ఉదాహరణకు, హెచ్ఐవీ ప్రోటీజ్ ఎంజైమ్ యొక్క నిర్మాణాన్ని ఎక్స్‌రే క్రిస్టల్లాగ్రఫీని ఉపయోగించి నిర్ణయించారు, ఇది ప్రభావవంతమైన యాంటీరెట్రోవైరల్ ఔషధాల రూపకల్పనకు దారితీసింది.

- ఎక్స్‌రే క్రిస్టలోగ్రఫీ పరిశోధకులు లోహాలు, సిరామిక్స్ మరియు పాలిమర్లు వంటి పదార్థాల నిర్మాణాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడింది, ఇది మెరుగైన లక్షణాలతో కొత్త పదార్థాల అభివృద్ధికి దారితీసింది.
- ఎక్స్‌రే క్రిస్టలోగ్రఫీని ఉపయోగించి ఎంజైమ్ నిర్మాణాల అధ్యయనం మరింత సమర్థవంతమైన మరియు లక్ష్యంగా ఉన్న పురుగుమందులు మరియు కలుపు మందుల అభివృద్ధికి దారితీసింది.
- జీవ అణువుల నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం వల్ల బయో ఇంధనాలు, బయోప్లాస్టిక్‌లు మరియు జన్యుపరంగా ఇంజనీరింగ్ చేయబడిన పంటలు వంటి బయోటెక్నాలజీ ఉత్పత్తుల అభివృద్ధి సాధ్యమైంది.
- ఫోరెన్సిక్ పరిశోధనలలో జుట్టు మరియు ఫైబర్ నమూనాలు వంటి ఆధారాలను విశ్లేషించడానికి ఎక్స్‌రే క్రిస్టలోగ్రఫీని ఉపయోగించవచ్చు.

ఈయన చేసిన ప్రయోగాలు నేటి సమాజానికి ఎంతగానో ఈ విదంగా తోడ్పడుతున్నాయి.

భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం, జీవ శాస్త్రం, లోహ సంగ్రహణ శాస్త్రం, తత్వ శాస్త్రం, కళలు, సాహిత్యం, సంగీతం వంటి అనేక రంగాలలో కృషిచేశాడు. అతను స్వతంత్ర భారత దేశంలో అనేక పరిశోధనా కమిటీలలో పనిచేసి విశేష సేవలనందించాడు. కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పదవీ విరమణ చేసిన తర్వాత శాంతినికేతన్ లోని విశ్వభారతి విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా తన సేవలనందించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ సైన్స్‌పై తన పుస్తకమైన ' విశ్వపరిచయ్ ' లేదా ఇంట్రడక్షన్ టు ది యూనివర్స్‌ను బోస్‌కు అంకితం చేయడం అదనపు గౌరవం.

ఇతని సేవలకు గుర్తింపుగా బోస్‌ను 1954లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారం తో సత్కరించింది.1959 లో నేషనల్ ప్రొఫెసర్‌గా నియమితుడయ్యాడు. ఇది ఒక పండితుడికి దేశంలో ఇచ్చిన అత్యున్నత గౌరవం, ఈ పదవిలో 15 సంవత్సరాల పాటు కొనసాగాడు. 1986 లో ఎస్ బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్" కలకత్తాలోని సాల్ట్ లేక్‌లో అతని పేరు పై స్థాపించబడింది.బోస్ కొత్తగా ఏర్పడిన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(CSIR)కు సలహాదారు అయ్యాడు. అతను ఇండియన్ ఫిజికల్ సొసైటీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యక్షుడిగా పనిచేశాడు..ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యాడు. అతను భారత గణాంక సంస్థ కి అధ్యక్షునిగా పనిచేసాడు. 1958 లో అతను రాయల్ సొసైటీ లో ఫెలోషిప్ పొందాడు. అతను రాజ్యసభ సభ్యునిగా నామినేట్ అయ్యాడు.బోస్ క్వాంటం స్టాటిస్టిక్స్ యొక్క మూల కర్తగా , క్వాంటం మెకానిక్స్ , క్వాంటం ఫీల్డ్ థియరీ వెనుక ఒక ముఖ్యమైన వ్యక్తిగా గుర్తింపబడ్డాడు.ఫిబ్రవరి 4 1974న మరణించాడు.



- మడక మధు
ప్రభుత్వ ఉపాధ్యాయులు
9440946542

# మెట్లబావుల పునరుజ్జీవానికి కృషిచేయాలి

**ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ యశ్వంత్ రామమూర్తి**



**విశ్వంభర, సంగారెడ్డి:** సాంస్కృతిక మైలురాళ్ల వంటి మెట్లబావులను సంరక్షించుకోవాలని, మన వారసత్వ సంపదను పరిరక్షించు కోవడంతో పాటు వాటి పునరుజ్జీవానికి కృషిచేయాలని ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ యశ్వంత్ రామమూర్తి పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో 'తెలంగాణ మర్చిపోయిన మెట్లబావులు' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తెలంగాణ సాంస్కృతిక ప్రకృతి దృశ్యంలో కీలకమైన, ఇంకా తరచుగా విస్మరించబడిన మెట్లబావుల ప్రాముఖ్యతపై దృష్టిసారించి, ఈ ప్రాంతం యొక్క నిర్మాణ వారసత్వం యొక్క గొప్ప అన్వేషణను ఆవిష్కరించారు. తెలంగాణలోని మెట్లబావులను గుర్తించి, వాటిని డాక్యుమెంట్ చేయడానికి అంకితం చేసిన తన విస్తృతమైన ఆరేళ్ల ప్రయాణంపై రామమూర్తి, తన లోతైన అవగాహనను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ అద్భుతమైన నిర్మాణాల యొక్క చారిత్రక, సామాజిక, ఆర్థిక అంశాలపై పలు వివరాలను వెల్లడించడమే గాక, చరిత్ర అంతటా నీటి సంరక్షణ, సమాజ జీవితంలో వాటి కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ఈ ఉపన్యాసాన్ని విన్న విద్యార్థులకు మెట్లబావుల నిర్మాణ అంశాలపై లోతైన అవగాహనతో పాటు, అమూల్యమైన జ్ఞానాన్ని అందించారు. ఇది ప్రస్తుత ఆర్కిటెక్చర్ విద్యార్థులతో పాటు ఫీల్డ్ లోని నిపుణులకు ఖచ్చితంగా ప్రయోజనం చేకూరుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ సీనియర్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ కరుణాకర్.బి, యశ్వంత్ రామమూర్తిని స్వాగతించి, సత్కరించారు. చివరగా, ఆర్కిటెక్చర్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా, నిర్మాణ వారసత్వంపై విద్యార్థులకు లోతైన అవగాహనను పెంపొందించడమే గాక, విస్తృత సమాజంలో వారసత్వ పరిరక్షణకు వినూత్న విధానాలను స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ప్రోత్సహిస్తోంది.

**సౌందర్యాన్ని మెరుగుపరచడంలో**

**ఇంటీరియర్ డిజైనర్ ది కీలక పాత్ర**

కార్యాచరణ, సౌందర్యాలను మెరుగుపరచడలో ఇంటీరియర్ డిజైనర్ పాత్ర, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అంతర్గత డిజైన్లను రూపొందించడంలో వారి కీలక భూమికలను గీతం స్కూల్ ఆఫ్ డైరెక్టర్ బందర్ కుమార్ మిశ్రా వివరించారు. కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. సమకాలీన ఆర్కిటెక్చర్ లో ఇంటీరియర్ డిజైనర్ పాత్ర, వారి బాధ్యతలు, బహుముఖ స్వభావాల గురించి అక్కడి విద్యార్థులకు డాక్టర్ మిశ్రా లోతైన అవగాహనను కల్పించారు.

## రిజ్వానా షమీం మసూద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ సోదరుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగినది. మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివా దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఆఫీసర్స్ క్లబ్‌లో న్యూ ఇయర్ వేడుకలు



**విశ్వంభర, వరంగల్:** న్యూ ఇయర్ వేడుకలకు హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్ కార్యాలయంలో సర్వం సిద్ధం చేశామని జెయింట్ సెక్రెటరీ కన్నారెడ్డి మీడియా కు వెల్లడించారు. ఈ సందర్భంగా కన్నా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకుంటామని అందులో భాగంగానే నూతన కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 31 రాత్రి ఆఫీసర్స్ క్లబ్ మెంబర్స్ కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ ఈవెంట్స్, చిల్డ్రన్స్ ఈవెంట్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ కమిషనర్, వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కన్నారెడ్డి కోశాధికారి మనోహర్, ఈసీ మెంబర్లు, దుర్గాప్రసాద్ జితేందర్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**బేడ, బుడగ, జంగాల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం**

**విశ్వంభర, హైదరాబాద్:** విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తమకు రావాల్సిన వాటా ఇవ్వాలని ఎస్సీ వర్గీకరణలో బేడ, బుడగ, జంగాలకు సముచిత స్థానం కల్పించాలని, ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బేడ బుడగ జంగాలను ఛైర్మన్ నియమించాలని బేడ, బుడగ, జంగాల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బేడ, బుడగ, జంగాల హక్కుల సంఘం 23వ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడచిన బేడ బుడగల అభివృద్ధి, సంక్షేమం జరగలేదని వాపోయారు. బేడ బుడగ జంగాలకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని సీఎం రేవంత్రెడ్డిని కోరారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు నర్సింహ, కర్నాటక రాష్ట్ర అధ్యక్షుడు అంజనప్ప, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వీరప్ప, నాయకులు శ్రీనివాసులు, మంతప్ప, చిన్నకో టయ్య, సహదేవుడు, మల్లికార్జున్, రమేష్, వెంకటేష్, రాజు, రాంగో పాల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలకు రిజిస్టర్ల పంపిణీ



**విశ్వంభర, అంబర్ పేట్:** అంబర్ పేటలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాలులో పొదుపు సంఘాలకు రిజిస్టర్లను పంపిణీ చేశారు. ఏబీవీ ఫౌండేషన్ ఛైర్మన్ కావ్య కిషన్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు మాజీ మంత్రి కృష్ణ యాదవ్ కార్పొరేటర్లు అమృత ఉమా రమేష్ యాదవ్ శ్యామ్ రాజ్ శేఖర్ జ్యోతి పలువురు పాల్గొన్నారు.

## వాటర్ లైన్ పనులకు శంకుస్థాపన



**విశ్వంభర, అంబర్ పేట్:** బాగ్ అంబర్ పేట డివిజన్ లో 55 లక్షల నిధులతో స్ట్రామ్ వాటర్ లైన్ పనులకు అంబర్ పెట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి కలిసి, డివిజన్ పరిధిలోనీ డీడీ కాలని, బీ లేన్ నుండీ సీ లేన్ వరకూ జరగబోయే స్ట్రాంగ్ వాటర్ లైన్ పనులకు 55 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాగ్ అంబర్ పేటలో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలిచిపోకుండా పైప్ లైన్ ద్వారానే దిగువకు వర్షపు నీరు వెళ్లే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్, అసిస్టెంట్ ఇంజనీర్ రోహిత్ గా జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రవి, డివిజన్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్, స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలి

**ఎమ్మెల్యే కూనంనేనికి విన్నవించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి**



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని రామన్నపేట, కొమ్మాయిగూడెం గ్రామాల పరిధిలో గత రెండు సంవత్సరాల కిందట లాజిస్టిక్ పార్క్ పేరుతో భూములను కొనుగోలు చేసిన అధానీ వారు ఇప్పుడు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెడతామని అక్టోబర్ 23న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని, అసలు ప్రాథమిక విచారణలోనే రిజెక్ట్ కావలసిన సిమెంట్ ప్రాజెక్టు అధికారుల అలసత్వం వల్ల, ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి వల్ల స్థాపించాలనే ఆలోచన వరకు వచ్చిందని, అయినా కూడా అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో ముక్తకంఠంతో వ్యతిరేకించినా, మళ్ళీ వారు సిమెంటు పరిశ్రమను నెలకొల్పుటకు ప్రయత్నాలు చేస్తున్నారని, కొత్తగూడెం యం.ఎల్.ఏ కూనంనేనికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వివరించారు. దానికి ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ జనవాసాలు తిరిగే ఏరియాలో సిమెంట్ ఫ్యాక్టరి ఎలా పెడతారని, ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకించిన తర్వాత వారు ఎలాంటి నిర్మాణం చేపట్టరాదని, తాను ప్రత్యక్షంగా వచ్చి పాల్గొంటానని, అదానీ గాని, ఎవరైనా గానీ, సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పనిచ్చే పరిస్థితే లేదని, తాను అసెంబ్లీలో కూడా ప్రస్తావించి సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పకుండా చూస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నల్లగొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్, రామన్నపేట సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా, మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సీపీఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, భగవంత, గీతపనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, రచ్చ యాదగిరి, నర్సింహ్మా చారి, పల్లె మల్లేశం, పర్సా సుదర్శన్, రామచంద్రం, జగన్నాథం, గాలయ్య, ఎర్ర బిక్షపతి, పెండెం రవీందర్, అక్బర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6 వేల మంది రిసోర్స్ పర్సన్ (ఆర్ పీ)లు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ( మెప్మా) పరిదిలో పని చేస్తున్న ఉద్యోగుల భారీ ధర్నా హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన 6 వేల గౌరవ వేతనాలు పొందుతున్నా అవి కూడా సకాలంలో రాక ఏడు నెలలు గడిచింది. పెండింగ్ జీతాలు అధికారుల ఒత్తిడి, వెట్టిచాకిరీలను అరికట్టి, ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించి కనీసం 26 వేల రూపాయలు ను ఇచ్చి ఆర్ పీ లను ఆదుకోవాలని తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్ పీ ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మాను కోట సునీత, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ఎల్. రూప్సింగ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, వారిలో ఆర్థిక పురోగతి సాధించడంలో శక్తి వంచదన లేకుండా కృషి చేస్తున్నాం. అలాగే ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాల సర్వేలు నిర్వహించి సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తున్నాం. ప్రభుత్వ కార్యక్రమాలకు మహిళలను సమీకరించడములో, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడములో గురుతరమైన బాధ్యతలను ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా మోస్తున్నాం. కాని మాకు తగిన గుర్తింపులేదు. శ్రమకు తగిన ఫలితము లేదు. పైగా అధికారులు మమ్ములను మాకు సంబంధము లేని పనులను కూడా చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కాబ్బటి పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి, అధికారులు చేస్తున్న ఒత్తిడి, వేధింపులు, వెట్టిచాకిరిలను అరికట్టాలని, 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ధర్నాలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కంకణాల, కోశాధికారి ఎస్ కే జహార పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగులతో కలసి బీఆర్ఎస్ కేవి నాయకులు రాంబాబు, మారన్న, నారాయణ ధర్నాలో మద్దతు నినాదాలతో స్ఫూర్తి నింపారు.

## షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి అకస్మిక తనిఖీ

**డాక్టర్ బి వెంకటేశ్వరరావు జిల్లా వైద్యాధికారి**

**విశ్వంభర, రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు, జిల్లా డీ సీ హెచ్ డాక్టర్ చంద్రశేఖర్ షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం తనిఖీ చేశారు. అక్కడికి ఓపీ సేవలకు వచ్చిన ప్రజలతో కలిసి మాట్లాడారు. మరియు ఓపీ సేవలలో డబ్బులు వసూలు చేస్తున్నారు అన్న అభియోగంపై శ్రీధర్ రెడ్డి, సంపత్ లపై ఎంక్వైరీ చేశారు. జిల్లా వైతాధికారి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డిని మరియు సంపత్ లతో మరియు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ యొక్క వివరణ తీసుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు రిపోర్టు సమర్పిస్తాము అని తెలియజేశారు. తదుపరి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఏ విధమైన నిర్ణయం తీసుకుంటే దాని ప్రకారంగా చర్య తీసుకుంటామని పత్రికా విలేకరులతో రంగారెడ్డి జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి వెంకటేశ్వర్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి



జిల్లా డీసీహెచ్ డాక్టర్ చంద్రశేఖర్ మరియు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెడ్డి, షాద్ నగర్ డివిజన్ డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి విజయలక్ష్మి జిల్లా మాస్ మీడియా ఇన్చార్జి కె.శ్రీనివాసులు మరియు హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులు తిరిగి రావాలి

**విద్యార్థులు, విద్యార్థి సంఘాల డిమాండ్**



**విశ్వంభర, షాద్ నగర్:** నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడెం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 వరకు మొత్తం 356 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ, తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల కోరిక మేరకు గుర్రంపల్లి పాఠశాల నుండి వారానికోసారి వచ్చి తెలుగు సబ్జెక్టు బోధించి వెళ్తున్నారని, తద్వారా పాఠాలు జరగక ఇబ్బందులకు గురైతున్నామని విద్యార్థులు,విద్యార్థి సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు తిరిగి రావాలని అన్నారు. సబ్జెక్టు బోధించే వాళ్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న దానిపై విద్యార్థి సంఘం నాయకులు,సంబంధిత ఉపాధ్యాయులను సమాచారం అడగగా,డిప్యూటీషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు పై అధికారుల పైరవీలతో విషయంలో జిల్లా కాకుండా స్టేట్ నుండి పంపినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సబ్జెక్టు టీచర్ లేకుంటే విద్యార్థుల పరిస్థితి ఏంటని మీడియా ద్వారా ఆకాష్ నాయక్ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీషన్ పై వెళ్లిన తెలుగు టీచర్ ను తిరిగి ఇదే పాఠశాలకు వచ్చేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిచో విద్యార్థులు,మరియు వారి తల్లిదండ్రులతో కలిసి మండల కేంద్రంలో ధర్నా చేయడం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ నియోజకవర్గం నాయకులను హెచ్చరించారు.

## రైతు దినోత్సవం నాటక ప్రదర్శన



**విశ్వంభర, కూకట్ పల్లి:** వివేకానంద నగర్ నారాయణ ఇ టెక్నో హైస్కూల్లో ఫార్మర్స్ డే రైతు దినోత్సవం ఘనంగా నిర్వించారు. ఈ సందర్భంగా పిల్లలు వివిధ రకాల వ్యవసాయ వృత్తులను కండ్లకు కట్టేటట్టు నాటకం ప్రదర్శించారు. దేశానికి రైతే వెన్నుముక అని ప్రిన్సిపల్ శ్వేత అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు రైతు పడే కష్టం నాటక రూపంలో ప్రదర్శించారని నేటి తరం పిల్లలకి రైతు విలువ తెలిసేలా ఈ ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్స్ ఏజీఎం వేణుగోపాల్ రావు, ప్రిన్సిపల్ శ్వేత, కోఆర్డినేటర్ సల్మా, వైస్ ప్రిన్సిపల్ కవిత రెడ్డి, నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**విశ్వంభర, బోడుప్పల్:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీ అధ్యక్షులు గోపు రాములు నివాసంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురు స్వామి నానాజీ ఆధ్వర్యంలో స్వామిని పుష్పాలతో అలంకరించి, బజన కార్యక్రమాలు, అభిషేకాలతో పడిపూజ అంగరంగ వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనిత యాదగిరి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## యాసంగి పంటకు జొన్న విత్తనాలు సరఫరా




**విశ్వంభర, ఫరూక్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలానికి యాసంగి 2024-25 సీజన్ కు గాను జాతీయ ఆహార భద్రత మిషన్ కింద జాతీయ విత్తన కార్పొరేషన్ ద్వారా డెమో కొరకు తెల్ల జొన్నలు పూలే సుచిత్ర రకం సబ్సిడీ కింద ఒక బ్యాగు నాలుగు కిలోల చొప్పున 100 కిలోల జొన్న విత్తనాలు రైతులకు ఇవ్వబడునని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. ఒక బ్యాగు పూర్తి ధర 260 రూపాయలు ఉండగా, ప్రభుత్వ రాయితీతో 140 రూపాయల కి రైతులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సాధారణ విత్తనాల కింద 21 క్వింటాళ్ళ జొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయి కావున ఈ యాసంగిలో జొన్నలు వేసే రైతులు వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించగలరని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## మద్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీఓ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల ఎంపీడీఓ మంగళవారం మధ్యాహ్న భోజన పథకం తనిఖీలో భాగంగా మండలంలోని ఇస్కిల్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లడం జరిగింది. ఇక్కడ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా, లేదా అని పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో పాటుగా సహ పంక్తి భోజనం చేయడం జరిగింది. భోజనం సదుపాయాలు రుచికరంగా పిల్లలకు అందిస్తున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరియు సిబ్బందిని అభినందించడం జరిగింది. మరియు పాఠశాల పరిసర ప్రాంతం అంతా కూడా అన్ని సౌకర్యాలతో చాలా చక్కటి చాలా చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాల కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో సొసైటీ గోదాంలో అక్రమ దందా



**విశ్వంభర, వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో సొసైటీ గోదాంలో కోరమండల్ ఎరువుల బస్తాను రైతులకు సబ్సిడి ఇవ్వకుండా అధిక ధరకు అమ్ముతున్నారని మాజీ ఉప సర్పంచ్ బిర్రు చంద్రయ్య తెలిపారు. నల్లబెల్లి గ్రామంలో కిరణ్ ఫర్టిలైజర్ రిటైల్ షాప్ లో 1700ల రూపాయలకు అమ్ముతున్నారని, అదే ఎరువుల బస్తాను సొసైటీ గోదాంలో తక్కువ ధరకు ఇవ్వాల్సింది పోయి బజారు షాపులలో రేటు ప్రకారం అమ్ముతున్నారని వాపోయారు. సొసైటీ గోదాం వెళ్లి కోరమండల్ ఎరువుల బస్తా రేటు ఎంత అని అడిగానని, కోరమండల్ ఎరువుల బస్తా ధర 1700 ల రూపాయలు వసూల్ చేస్తున్నాము అని సమాధానం చెప్పారని అన్నారు. ఏందుకు హోల్ సెల్ గా అమ్మడం లేదు అని అడగగా సమాధానం చెప్పలేకపోయారు. దీనితో రైతులు 40 రూపాయలు అదనంగా చెల్లించడం వల్ల చాల ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. పై అధికారులు పట్టించుకోకుండా ఉండడంతో ఇలా జరుగుతుందని, కావున సొసైటీ ఛైర్మన్ వెంటనే స్పందించి సీఈఓ పై యాక్షన్ తీసుకోవాలని ఉప సర్పంచ్ బిర్రు చంద్రయ్య, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి కోరారు.

# ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా సాదుల మధుసూదన్

**విశ్వంభర, ఎల్బీనగర్ :** ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షునిగా అంబర్ పేట ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్ ఛైర్మన్ సాధుల మధుసూదన్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. సాదుల మధుసూదన్ కు 2220 ఓట్లు పోల్ కాగా ఆయన సమీప అభ్యర్థి ప్రకాష్ బాబుకు 91 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 2129ఓట్ల భారీ మెజార్టీతో ఆయన ఎన్నికైనట్లు తెలంగాణట్రస్మా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు ఎన్నికల కమిషన్ ఛైర్మన్ నర్రా నారాయణరెడ్డి తెలిపారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్రా నారాయణరెడ్డి మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరాలు ప్రకటించారు.ప్రధాన కార్యదర్శిగా ఎన్. రమేష్ రావు కు 2217 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి కే. వీరన్నకు 94 ఓట్లు పోలయ్యాయి. 2123 ఓట్ల భారీ మెజారిటీతో ఆయన విజయం సాధించారు. అదేవిధంగా కోశాధికారిగా పీ. రాఘవేంద్ర రెడ్డి 2193 ఓట్లు నమోదు కాగా సమీప ప్రత్యర్థి ఆర్. విష్ణువర్ధన్ రావుకు 118 ఓట్లు పోలయ్యాయి. పి రాఘవేంద్ర రెడ్డి 2075 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాష్ట్రంలోని 11,000 పాఠశాలల్లో 35,00,000 మంది విద్యార్థులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా సాదుల మధుసూదన్ ఎన్నిక కావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది. పోలైన ఓట్లలో 92 శాతం ఓట్లు సాధించి సరికొత్త చరిత్రకు సాదుల మధుసూదన్ శ్రీకారం పలికినట్లు అయిందని ప్రైవేట్ పాఠశాల వ్యవహర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు దేశంలోనే మొట్టమొదటిసారిగా డిజిటల్ బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి నారాయణరెడ్డి తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి అత్యద్భుతంగా ప్రతి ఓటరు ఉత్సాహంగా ప్రతి జిల్లాలో ఆన్లైన్ లో ఓటింగ్ కు అవకాశం లభించిందని ఆయన వెల్లడించారు. అందరి సభ్యుల అభిప్రాయ సేకరణ తీసుకొని ఈ ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కరెస్పాండెంట్ల నుంచి వచ్చిన ప్రతిపాదన మేరకు ఎంతో సాహసోపేతమైన... చరిత్రలో ఇప్పటి వరకు ఎవరు చేయని విధంగా డిజిటల్ బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం విశేషం.ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు తొలిసారి నిర్వహించినప్పటికీ 53.1 ఓటింగ్ జరిగిందని ఆయన వివరించారు. ఎన్నికల కమిషన్ నిర్ణయం మేరకు ఓటింగ్ చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సంగారెడ్డి, ములుగు, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, జిల్లాలో 95 నుంచి 98 శాతం ఓటింగ్ జరిగిందని చెప్పారు. అదేవిధంగా జోగులాంబ, సిరిసిల్ల, నారాయణపేట, మంచిర్యాల జిల్లాలో 20 శాతం పైగా ఓటింగ్ జరిగింద ని చెప్పారు. ట్రస్మాలో మొత్తం 4353 ఓట్లు ఉండగా 2311 ఓట్లు పోలయ్యాయన్నారు. ఎన్నిక ధ్రువీకరణ పత్రాల అందజేశారు. ట్రస్మా ఎన్నికల కమిషనర్ నర్రా నారాయణరెడ్డి తోపాటు ఎన్నికల కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రెడ్డి, రామ కవచం నాగరాజు, కే ఇన్నారెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బండి లక్ష్మణ్, ఈ ప్రభాకర్ రెడ్డి, బత్తుల లక్ష్మణ్, ఆదినాథ్, పి. సుందర్, ఎస్. కొమురయ్యలు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ గౌడ్, కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, గొట్టిపర్తి భాస్కర్, గుల్షని, బోల్ల శ్రీకాంత్, ఈ. అచ్చయ్యా గౌడ్, ఉమామహేశ్వరరావు, మంచాల రఘు సహిద్, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి లు నూతనంగా ఎన్నికైన నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## మృతురాలి కుటుంబానికి సంతాపం



**విశ్వంభర, చారకొండ:** చారకొండ మండలం నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో అంకిల జక్కమ్మ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్ వారి నివాసనికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులార్పించి సంతాపం తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా భాష్యం పాఠశాల వార్షికోత్సవం



**విశ్వంభర, ఎల్బీనగర్ :** భాష్యం పాఠశాల దిల్సుఖ్నగర్ బ్రాంచ్ 12వ వార్షికోత్సవం పల్లవి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ ఆర్ ఎస్ సి / ఇస్రో శాటిలైట్ స్టేషన్ ఇంజనీరు గోడి వెంకటరమణ, భాష్యం విద్యాసంస్థల సిఇఓ చైతన్య లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల మానసిక పరిపక్వతతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించే విధంగా కృషి చేయాలి అన్నారు. విద్యార్థులు మొబైల్ వాడటం వల్ల వారి జ్ఞాపక శక్తి నశిస్తుందని, విద్యార్థుల మొబైల్ వాడకాన్ని తల్లిదండ్రులు అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు నూటికి నూరు శాతం హాజరు కల్గిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వార్షికోత్సవ ఘన విజయంలో పాలు పంచుకున్న ప్రతిఒక్కరికి జెడ్ఇఓ అంకమ్మరావు , హైస్కూల్ ప్రిన్సిపాల్ పల్లవి , లిటిల్ చాంప్స్ ప్రిన్సిపాల్ భానుమతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బస్సులు నడపాలని డిఎంకు వినతి



**విశ్వంభర, ఇనుగుర్తి:** తొర్రూర్ నుంచి ఇనుగుర్తి మీదుగా కేసముద్రం వరకు ఒక బస్సు, తొర్రూర్ నుంచి ఇనుగుర్తి వయా నెక్కొండకు మరో బస్సు నడపాలని కోరుతూ తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, చిన్న నాగారం గ్రామానికి చెందిన బైరు శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తార్ డబుల్ రోడ్డు ఉన్నప్పటికీ ఈ రోడ్లలో బస్సులు నడపకపోవడంతో వందల మంది ప్రయాణికులు ఆటోలలో వెళ్లాల్సి వస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం స్త్రీలు,బాలికలు వినియోగించుకోలేక పోతున్నారన్నారు. నల్ల తండా2 బస్సులు 8 ట్రిప్పులు నడిచేలా ప్రయాణికులకు వసతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యడి యాకాంతం గౌడ్ ఉన్నారు.

## ఆకాష్ జూనియర్ కళాశాల వార్షికోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్:** శ్రీ ఆకాష్ జూనియర్ కళాశాల నారాయణగూడ 7 వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. పాత సంవత్సరాన్ని వీడుతూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో కళాశాల యువత వార్షికోత్సవం పురస్కరించుకొని ర్యాంపు వాక్ లతో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సాయిరెడ్డి ఈశ్వరయ్య శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపాల్ వంశీదర్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గత సంవత్సరం ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. చదువుతోపాటు సామాజిక స్పృహ అలవాటు చేసుకోవాలని సూచించారు.

## క్షణికావేశంలో భార్యను చంపిన భర్త

**విశ్వంభర, మేడిపల్లి:** దుష్కర్మ వారణం.. శరణం శరణం శరణం శరణం.. అని అయ్యప్పస్వామి మాలధారణ గురించి ఎంతో గొప్పగా స్తుతిస్తుంటారు. అంటే.. మాల వేసుకోవటమనేది ఎన్నో నియామాలతో కూడుకున్న ఓ పవిత్ర యజ్ఞంలాంటిది. ఎన్నో చెడు కార్యాలను నివారింపజేసి జన్మను ధన్యం చేసుకునే అద్భుత కార్యం. అలాంటి అయ్యప్ప మాల ధరించిన ఓ స్వామి.. ఈ మాటలను తుంగలో తొక్కి ఆ మాలధారణ పవిత్రను భగ్నం చేస్తూ అత్యంత దారుణానికి పాల్పడ్డాడు. మాల ధరించిన స్వాములు చీమకు కూడా హాని తలపెట్టకూడదన్న నియమాన్ని మరిచి.. తన సొంత భార్యను అత్యంత కిరాతకంగా చంపేశాడు. ఈ ఘోరం.. మేడ్చల్ జిల్లాలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ప్రతాప సింగారం గ్రామంలో భార్య నిహారిక (35)ను భర్త శ్రీకర్ రెడ్డి బండ రాయితో తలపై కొట్టి చంపేసిన ఘటన సర్వత్రా సంచలనంగా మారింది. ఈ ఘటన సోమవారం అర్ధ రాత్రి జరిగింది బోడుప్పల్ టెలిఫోన్ కాలనీకి చెందిన నిహారికకు 2017లో ఖమ్మం జిల్లా తిరమలపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన బండారు శ్రీకర్ రెడ్డితో వివాహం జరిగింది. వీరికి ఐదేళ్ల కుమారుడు, మూడేళ్ల కూతురు ఉన్నారు. నిహారికకు తల్లిదండ్రులు ప్రతాప సింగారం గ్రామంలో ఓ ఇల్లు కొనిచ్చారు. ఈ ఇంటి విషయంలో భార్యభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి.. ఇద్దరికీ పలుమార్లు ఘర్షణ జరిగింది. తన పుట్టింటి వాళ్లు ఇచ్చిన ఇల్లు అంటూ నిహారిక పదే పదే ప్రస్తావిస్తుండటం శ్రీకర్ రెడ్డికి నచ్చేది కాదు. దీంతో ప్రతిసారి ఇద్దరి మధ్య గొడవలు తలెత్తేవి. ఇదేక్రమంలో సోమవారం రాత్రి కూడా నిహారిక, శ్రీకర్ రెడ్డి మధ్య ఇంటి గురించి వాగ్వాదం చోటుచేసుకోగా.. అది కాస్త చిలికి చిలిక ఘర్షణగా మారింది. అయ్యప్ప మాలలో ఉన్న శ్రీకర్ రెడ్డి.. సహనం కోల్పోయేంత స్థాయికి ఆ గొడవ చేరుకుంది. దీంతో.. క్షణికావేశంలో భార్య నిహారిక తలపై బండ రాయి తో కొట్టడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. గమనించిన స్థానికులు.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. హుటాహుటిన ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. భర్తపై భార్య డామినేషన్ వల్లే ఈ హత్యకు దారి తీసిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

## గ్లోబల్ నావిగేటర్స్ 2025
## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



విశ్వంభర, హైదరాబాద్ : గ్లోబల్ నావిగేటర్స్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎంతోమందిని ఉన్నత చదువులకు పంపివ్వడంలో గ్లోబల్ నావిగేటర్స్ వారి కృషి ఎంతగానో ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం రాజశేఖర్ రెడ్డి వ్యవస్థాపకుడు, ఎండి ఎం అమర్ కుమార్ రెడ్డి, సహ వ్యవస్థాపకుడు అండ్ సీఈవో ఎం శ్రీనాథ్ రెడ్డి సిఓఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫౌండర్ ఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజనీరింగ్ విద్యార్థులు విదేశీ విద్య వైపు మొగ్గు చూపుతున్నారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పరిమితంగా ఉండటమే అందుకు కారణం అన్నారు. ఇతర దేశాలకు చదువు కోసం వెళ్లే వారికి వీసా వివరాలను తెలుసుకోవడానికి గ్లోబల్ నావిగేటర్ నీ సంప్రదించవలసిందిగా కోరారు.

## షాద్ నగర్ డివిజన్ సమీక్ష సమావేశం



**విశ్వంభర, షాద్ నగర్ :** షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీసులో డాక్టర్ బి విజయలక్ష్మి ఆధ్వర్యంలో షాద్ నగర్ డివిజన్ లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్య అధికారులకు, హెల్త్ సూపర్వైజర్లకు, డీఈఓ లకు, ఏఎన్ఎం లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో డాక్టర్ వి విజయలక్ష్మి, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క అచీవ్మెంట్ గురించి తెలియచేసి, గర్భవతులను ఎర్లీగా గుర్తించి త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. ప్రతి గర్భవతిని ఆన్లైన్లో ఎంటర్ చేయాలని, ఈడిడి డేటు ( కాన్పు తేదీ ) తెలియజేయాలని చెప్పారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆసుపత్రి కాన్పులను పెంచాలని వైద్యాధికారులకు డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. పుట్టినప్పటినుంచి 2సంవత్సరములోని పిల్లలందరికీ వ్యాక్సిన్ లను తప్పకుండా వేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. గ్రామాలలోని 30 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరికి బి.పి మరియు సుగర్ పరీక్షలను చేయాలని వైద్యాధికారులకు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయిలో నాగర్ కర్నూల్ కబడ్డీ జట్టుకు తృతీయ స్థానం




**విశ్వంభర, నాగర్ కర్నూల్:** ఇటీవల జనగామ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలుర కబడ్డీ ఛాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించారు. రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించిన నాగర్ కర్నూల్ బాలుర కబడ్డీ జట్టు క్రీడాకారులను నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి క్రీడాకారులను మంగళవారం సన్మానం చేసి అభినందించారు. అధ్యక్షులు మాట్లాడుతూ మునుముందు క్రీడాకారులకు కబడ్డీ మంచి భవిష్యత్తు ఉందని మీరు కష్టపడి ఆడితే సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షులు మ్యకాల శ్రీనివాసులు, ఆర్గనైజ్ సెక్రెటరీ రమేష్, మోహన్ లాల్, ప్రకాష్, కోచ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పడిపూజలో సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** కందుకూర్ మండలం ఆగర్మియా గుడ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లిక్కి జంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఇరుముడి కార్యక్రమానికి మాజీ మంత్రి మహేశ్వరం సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు ఘనస్వాగతం పలికి శాలువా మెమోంటో తో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే అయ్యప్పస్వామి పూజ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాని, స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఉప్పల సహాయం



**విశ్వంభర, కల్వకుర్తి:** నియోజకవర్గంలోని తర్నికల్ తాండాకు చెందిన సీత్య నాయక్ కుటుంబం నివసిస్తున్న పూరిగుడిసె ప్రమాదవశాత్తు నిప్పు అంటు కొని కాలిపోయినది. విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ మంగళవారం బాధితునికి 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం, దుస్తులు స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. బాధితుని ఇంటి నిర్మాణానికి తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా బాధితుడు సీత్య నాయక్ ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు .

# భక్తి శ్రద్ధలే సన్మార్గంలో నడిపిస్తాయి

తల్లోజు ఆచారి



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగలు పట్టణంలోని అయ్యప్ప కొండ లో సోమవారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అయ్యప్ప దేవస్థానంలో పడిపూజను అభిషేకాలను చేయాలంటే పట్టణ ప్రజలు భక్తులు స్వాములు వేలంలో పోటీపడి గెలుచుకొని కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ వేలం పాటలో గెలిస్తే మంచి జరుగుతుంది అని భక్తుల నమ్మకం. ఈ సంవత్సరం మహా పడిని ఒక లక్ష ఒక వెయ్యి రూపాయలకు నాగిళ్ల అశోక్, అభిషేకం 55 వేలకు జనుంపల్లి నరసింహ, కనకాభిషేకానికి 30 వేల రూపాయలకు బొల్లంపల్లి కృష్ణ వేలం పాటలో గెలుచుకొని కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ట్రస్ట్ చైర్మన్ తల్లోజు ఆచారి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలు పాటిస్తే మనుషులు ఆటోమేటిక్ గా సన్మార్గం లో నడుస్తారని కాబట్టి ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శబరిమల తంత్రి రంజిత్ స్వామి, రామ్ రెడ్డి, రామ్ పాల్, దుర్గయ్య, అల్లాజి, స్వామి వెంకటయ్య స్వామి, బండ కృష్, భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయండి

షాద్ నగర్ ఎమ్మెల్యే



**విశ్వంభర, షాద్ నగర్ :** నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డిని కోరారు. పక్క నియోజకవర్గాలైన పరిగి జడ్చర్ల తో పాటు షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కాలేజీ లేనందున నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న షాద్ నగర్ లో మైక్రోసాఫ్ట్,పిఎన్జి లాంటి పెద్ద సంస్థలు తమ కార్యాలయాలు స్థాపించి ఐటీ రంగాన్ని షాద్ నగర్ కు విస్తరించిన నేపథ్యంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే చాలామంది విద్యార్థులు విద్యను అభ్యసించి పెద్ద కంపెనీలలో సులువుగా కొలువులు సాధించే అవకాశం ఉంది. కాబట్టి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరీ కై సహకరించగలరని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థనను స్వీకరించిన చైర్మన్ షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కళాశాల కోసం కమిటీని వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు.

# ఆశాల రాష్ట్ర బస్సుయాత్ర ముగింపు సభ



**విశ్వంభర, హైదరాబాద్:** ఆశాల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో 17 రోజుల పాటు ఆశా నాయకత్వం 'బస్సుయాత్ర' నిర్వహించింది. 2024 డిసెంబర్ 15 నుండి 31 వరకు వెలాది మంది ఆశా వర్కర్ల ను చైతన్య పరుస్తూ బస్సుయాత్ర నిర్వహించారు. ముగింపు సభ నేడు హైదరాబాద్ ధర్నా చౌక్ లో భారీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు హేమలత పాల్గొని ప్రశాంగించారు. పెరిగిన ధరలకనుగుణంగా పారితోషికాలను రూ.18,000/-లకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వర్కర్లు పిడికిలి బిగించి భారీ నినాదంతో నిరసన తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**విశ్వంభర, ఎల్బీనగర్ :** కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 2002-03 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు, వ్యా పార రంగాలలో కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు రామకృష్ణ, రామ్ రెడ్డి, సుజాత, వసుమతి, అరుణ, భారతి, హైమావతి, పద్మనాభం రావు, నర్సింగ్ రావు. పూర్వ విద్యార్థులు మంచాల స్వామి, గుండమల్ల ప్రవీణ్, రాజ్ కుమార్, రాజేష్, మహేష్, నరసింహ చారి, సురేందర్, సుధాకర్, సతీష్, రాఘవేంద్ర, సతీష్ గౌడ్, కార్తీక్, శ్రీను, సురేష్, రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, యాలాద్రి, నవీన్ రెడ్డి, శ్రీనివాస్, దీప, వరలక్ష్మి, కవిత, దుర్గా ప్రసన్న, శ్వేత, ధనలక్ష్మి, సరిత, పద్మావతి, టి పద్మ, జే పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మెరుపు పర్యటన



**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం బయ్యారం,గార్ల,డోర్నకల్, మండలంలోని పలు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల నిర్వహించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.ధాన్యానికి సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మ్యాచర్ ఏ విధంగా ఉంది అని చెక్ చేశారు. సెంటర్కు కేటాయించిన రైస్ మిల్లులకు ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగే లా చూడాలని, కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రూ.10 వేల ఆర్థిక సహాయం

**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం తర్నికల్ తండా కి చెందిన సీత్యా నాయక్ ఇల్లు షాక్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా మూడు రోజుల క్రితం దగ్ధమైపోయింది, కట్టు బట్టలతో సహా అన్ని పూర్తిగా కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న టాస్క్ సీ ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా పది వేల రూపాయలను అందజేశారు. బాధితునితో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మళ్లీ ఇల్లు కట్టుకోవడానికి తన వంతు సహాయాన్ని ఖచ్చితంగా చేస్తానని చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ నగదును యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు, తండా యువజన కాంగ్రెస్ నాయకుడు రాజు నాయక్ లు బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, చంద్రు, వసురాం, గోపాల్, లక్పతి, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వ్యవసాయ మార్కెట్‌కు సెలవు

**విశ్వంభర, ఇనుగుర్తి :** ఆంగ్ల నూతన సంవత్సరం ప్రభుత్వ సెలవు పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు నేడు సెలవు ప్రకటించినట్లు ఎఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినట్లు ఏఎంసి ఇనుగుర్తి డైరెక్టర్ కొట్టం రాము చెప్పారు. రైతులెవరు తమ పంటలను మార్కెట్ కు తీసుకురావద్దని పేర్కొన్నారు.తిరిగి గురువారం యధావిధిగా మార్కెట్ తెరిచి ఉండి కొనసాగుతుందని వెల్లడించారు.వ్యాపారస్తులు, గుమస్తాలు,హమాలీలు,కూలి పనివారలు పలు మండలాల రైతులు గమనించాలని కోరారు.

## పిరమిడ్ చైర్మన్ దంపతులను సన్మానించిన దశరథ్ నాయక్




**విశ్వంభర, కడ్తాల్ :** అనుమాస్ పల్లి మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ ముగింపు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి దంపతులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఆసియాలోనే రెండవ అతి పెద్ద పిరమిడ్ అయిన మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ కడ్తాల్ కు వన్నెతెచ్చే విధంగా ఉందని ఆయన అన్నారు. ప్రపంచ ధ్యానులంతా కైలాసపురిలోని పిరమిడ్ కు వచ్చిన సందర్భంగా వారికి అన్ని సౌకర్యాలను కల్పించి ధ్యాన సభలను విజయవంతం చేసిన ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి దంపతులకు ఈ సందర్భంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ డైరెక్టర్ సేవ్య నాయక్, నాయకులు జగన్, అంజి, ప్రేమ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ మండల సంఘం అధ్యక్షుడిగా ఐలయ్య యాదవ్



**విశ్వంభర,ఇనుగుర్తి:** సీడ్స్ మరియు ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సంగం మండల అధ్యక్షులుగా కాసాని ఐలయ్య యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రం ఇనుగుర్తి లో వివిధ గ్రామాలకు చెందిన షాపుల డీలర్లు మంగళవారం సమావేశమయ్యారు. ఉపాధ్యక్షులుగా గంజి సురేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా నూకల యాకయ్య యాదవ్, కోశాధికారిగా దాసరి సంపత్ లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ..సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,తన ఎంపికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## బిర్యాని సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**విశ్వంభర, వరంగల్ :** నయీమ్ నగర్ మూడుచింతల వద్ద బిర్యాని సెంటర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై హిత్వి ఫుడ్ కోర్ట్ బిర్యానీ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... హిత్వి బిర్యాని సెంటర్లో నాణ్యమైన బిర్యాని అతి తక్కువ ధరలలో కస్టమర్లకు అందించే ఉద్దేశంతో హిత్వి బిర్యాని సెంటర్ ను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం నిర్వాహకులు కిరణ్ మాట్లాడుతూ బిర్యాని సెంటర్లో ఆన్లైన్ బుకింగ్ డోర్ డెలివరీ సౌకర్యం కలదని అతి తక్కువ ధరలకే అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా మా హిత్వి బిర్యాని సెంటర్ ని సందర్శించి ఆశీర్వదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు స్నేహితులు శ్రేయోభిలాషులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

## నెహ్రూ బాబుకు పదవి విరమణ శుభాకాంక్షలు




**విశ్వంభర, చార్మినార్ :** చార్మినార్ మండల డిప్యూటీ ఐఓఎస్ నెహ్రూ బాబు పదవి విరమణ సందర్భంగా సైదాబాద్ మండల డిప్యూటీ డిఈఓ రాధాకృష్ణ , చార్మినార్ మండల డిప్యూటీ డిఈఓ సుజాత, డిప్యూటీఐఓఎస్ వెంకట నరసరాజు, పి ఆర్ టి యు జిల్లా వైస్ ప్రెసిడెంట్ మందడి వెంకట్ రెడ్డి, బాల్భవన్ సూపర్డెంట్ విజయలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు అల్వాల శ్రీనివాస్, సత్యవతి కాలడేర ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవలు అన్నింటిని పలువురు కొనియాడారు.

## ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 ప్రారంభం



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** గత మూడు సంవత్సరాలుగా మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే సంస్థాన్ నారాయణపురం ప్రీమియర్ లీగ్ క్రికెట్ 8 వ తేదిన ప్రారంభం కానుందని ప్రీమియర్ లీగ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ కు గత మూడు సంవత్సరాలుగా స్పాన్సర్స్ గా నిలుస్తున్నటువంటి నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామికి టోర్నమెంట్ ఆర్గనైజర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరం కూడా ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి స్పాన్సర్స్ గా కొనసాగుతున్నారని తెలిపారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుండి యువకులు మండల కేంద్రంలో నిర్వహించే ఈ క్రికెట్ పోటీలో పాల్గొని విజేతలుగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు కొండ శ్రీకాంత్ గౌడ్,కొప్పు రామకృష్ణ,మిరియాల శ్రీహరి, కొండ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట రూరల్ పరిధిలో గల బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సిలబస్ నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి పదవ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేసుకోవలని సూచించారు.కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న 6 వ తరగతి విద్యార్థులని పలు ప్రశ్నలు అడగగా విద్యార్థులు చెప్పిన సమాధానాలకి జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. 9వ తరగతి విద్యార్థులకి ఫిజిక్స్ సబ్జెక్ట్ పై పలు ప్రాబ్లమ్స్ వేయగా అందరు ఆ ప్రాబ్లమ్స్ కి సరైన సమాధానం చెప్పగా కలెక్టర్ విద్యార్థులని మెచ్చుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల క్లాస్ నోట్స్ పరిశీలించగా రైటింగ్ బాగుందని అలాగే ఇంగ్లీష్ లో విద్యార్థులు చక్కగా మాట్లాడటంతో కలెక్టర్ మెచ్చుకున్నారు. విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలలో శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల కి మరల వస్తా అని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకి పాఠశాల స్థాయి లోనే కంప్యూటర్ లో స్కిల్స్ నేర్చుకుంటే భవిష్యత్ లో ఉన్నత స్థానానికి ఎదగవచ్చు అన్ని పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్ బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్, ఎం ఈ ఓ శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు సోమశేఖర్, సైదులు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ స్కానింగ్ సెంటర్‌లపై ప్రత్యేక నిఘా



**విశ్వంభర, మహబూబ్ బాద్:** అక్రమ స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా, గర్భస్థలింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంగళవారం కలెక్టరేట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి పిసి అండ్ పీఎన్ డిటి కమిటీ సమావేశం జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్ అధ్యక్షతన సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్లు, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాలని, ఆయా సెంటర్లలో అర్హత కలిగిన రేడియాలజిస్టులను లేడీ అటెండెరు, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్ , త్రాగునీరు తదితర సౌకర్యాలు, ప్రభుత్వం సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, జిల్లాలో అవసరం లేకున్నా స్కానింగ్లు చేస్తే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, కమిటీ సభ్యులు పీడియాట్రిషన్ డాక్టర్ జగదీశ్వర్, గైనకాలజిస్ట్ డాక్టర్ చైతన్య స్రవంతి, సిడబ్ల్యూ సి చైర్పర్సన్ డాక్టర్ నాగవాణి, గవర్నమెంట్ ప్లీడరు నగేష్ కుమార్, సిడిపిఓ శిరీష, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకుడు కెవి రాజు, అరుణ్ కుమార్, మనోహర్ పాల్గొన్నారు

# ఘనంగా జేఎన్‌ఆర్ జన్మదిన వేడుకలు



**విశ్వంభర, చింతపల్లి :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చందంపేట మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ (జెఎన్ఆర్ ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్) ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రధాన అనుచరుడు, జాల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద జేఎన్ఆర్ అభిమాన సంఘం నాయకులు జాలా నరసింహారెడ్డిని భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి, బాణసంచా కాలుస్తూ, స్వీట్లు పంచుతూ కేక్‌కట్ చేయించారు. దేవరకొండ బస్టాండ్ వద్ద జేఎన్ఆర్ అభిమానులు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందించి బ్రెడ్, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో జేఎన్ఆర్ అభిమాన సంఘం నాయకులు సిరసనగండ్ల యాదయ్య, గొడ్డటి రమేష్ యాదవ్, ఉప్పు శ్రీశైలం, కట్ట మహేష్, చిరంజీవి, గుణమోని కొండల్, నేరటి వెంకటయ్య, ఎర్ర జగన్, ఎలిమినేటి నర్సింహా, బాడిగ యాదయ్య, బాలగోని వెంకటయ్య, రియాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తాం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం లోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు అయ్యాయి వాటికి సంబంధించిన చెక్కులను మంగళవారం లబ్దిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలను తప్పకుండా కొనసాగిస్తామని తెలియజేశారు. అహర్నిశలు పేదల సంక్షేమం కోసమే పనిచేస్తామని తెలిపారు అనంతరం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఇద్దరు యువకుల కుటుంబాలను, మరో రెండు దివంగత నాయకుల కుటుంబాలను కలిసి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిబిసి మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో గుత్తా వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కండర క్షీణిత బాధితులకు అలాగే పుట్టపాక లో ఉన్న శ్రీ యాదాద్రి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,గుత్తా అమిత్ రెడ్డి అభిమానులు గూదే లింగస్వామి, జనపాల స్వామి, చిలివేరు రమేష్, కోడూరి కుమార్, జోకు చిరంజీవి, మేకల పరమేష్, శ్రీ యాదాద్రి ఆశ్రమం వ్యవస్థాపకులు వర్గాల చంద్రశేఖర్ సివిఆర్ డిజిబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కత్తుల బాలు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ గుడి నిర్మాణానికి విరాళం



**విశ్వంభర, రంగారెడ్డి :** షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి మైసమ్మ గుడి నిర్మాణం లోని భాగంగా మంగళవారం గ్రామములోని చత్రపతి శివాజీ యూత్ తన వంతు సహాయ సహకారాలతోటి 32,701 రూపాయలు నగదు విరాళంగా అందించారు. నర్సప్పగూడ గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలోని యువకులు ముందుకొచ్చి మన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. మానవ జీవితంలో యుక్త వయసులో సాధించలేనిది ఏదీ లేదని సాటి చూపిన యువకులకు గ్రామ ప్రజలు దేవాది దేవత అయినటువంటి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు.

## గ్రామపంచాయతీని విభజించొద్దు



**విశ్వంభర, త్రిపురారం:** తెలంగాణ ప్రభుత్వంలో కొత్త గ్రామపంచాయతీలు ఏర్పరిచే క్రమంలో నల్గొండ జిల్లా ,నాగార్జునసాగర్ నియోజకవర్గం, త్రిపురారం గ్రామపంచాయతీని రేండుగా విభజించవద్దని త్రిపురారం గ్రామపంచాయతీ ఒక్కటిగానే ఉంచాలని త్రిపురారం గ్రామం మేజర్ గ్రామపంచాయతీగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని త్రిపురారం గ్రామాన్ని విభజించకుండా ఒక్కటిగానే కొనసాగించాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జంగిల్ శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్ రెడ్డి ,అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగ వెంకట్ రెడ్డి, బైరంకృష్ణ , దస్తగిరి చింతకాయల యాదయ్య, సయ్యద్, దానియేలు, శ్రీనివాస్, లక్ష్మణ్ నరసింహ, అశోక్ కుమ్మరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**విశ్వంభర, ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే అనుకున్న పనులు త్వరగా నెరవేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి విషయంలో మరింత దూసుకుపోతుందని తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**విశ్వంభర, రామన్నపేట:** ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – రాజ్యాంగాన్ని కాపాడండి అనే నినాదంతో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ముద్రించిన ప్యాకెట్ క్యాలెండర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల బార్ అసోసియేషన్ హాల్లో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో భార్ సోసియేషన్ అధ్యక్షులు ఎండి.మజీద్, ఆల్ ఇండియా లాయర్స్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రెండు ప్రమాదంలో పడ్డాయని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉన్నదని, ముఖ్యంగా న్యాయవాదులు ప్రధాన భూమిక పోషించాలని వారు అన్నారు. న్యాయవాదులు రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి, 2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్ లో నమోదు చేసుకున్న న్యాయవాదులు అందరికీ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, జూనియర్ న్యాయవాదులకు 5000 స్కాలర్ షిప్ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి కేమ రామదాసు, సీనియర్ న్యాయవాది దూశర్ల నరేంద్రరావు, ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి లింగయ్య, సుక్క శ్రవణ్ కుమార్, గుంటోజు కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కాలనీ ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు



**విశ్వంభర, సరూర్ నగర్ :** త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామీ దివ్య మంగళ శాసనములతో తిరుమల తిరుపతి దేవస్థానం, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారి సౌజన్యం తో హంపి విరూపాక్ష విద్యారన్య సంస్థానం ఆద్వర్యంలో సరూర్నగర్ లోని వెంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాస తిరుప్పావై ప్రవచనములు వెంకట నరసింహ చార్యులు చే 16.12.24 నుండి నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రవచనాలు 16 డిసెంబరు నుండి 13 జనవరి వరకు కొనసాగుతాయి. ప్రతి రోజు భక్తులు ఈ ప్రవచనాలకు హాజరు అవుతున్నారని దేవాలయ కమిటీ తెలిపింది.

## వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవంలో మత్స్యవతారం



**విశ్వంభర, భద్రాచలం :** శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రారంభమైన శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవంలో భాగంగా స్వామి వారు మత్స్యవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు అనంతరం మత్స్య అవతారంలో ఉన్న స్వామివారికి తిరువీధి సేవ నిర్వహించారు. కోలాటం నృత్యాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాల నడుమ ఊరేగింపుగా మిదిలా స్టేడియం వద్దకు తీసుకువెళ్లి అక్కడ వేచి ఉన్న భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన రేపు స్వామివారు కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. మొదలైన అధ్యయనోత్సవాలు సందర్భంగా జనవరి 10 వరకు నిత్య కళ్యాణాలు నిలిపివేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న స్వామివారికి పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం వేడుక జనవరి 10న ముక్కోటి ఏకాదశి రోజు స్వామివారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిస్తారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలో మెడల్ సాధించిన విద్యార్థి



**విశ్వంభర, త్రిపురారం :** త్రిపురారం మండలం అల్ఫా స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న కే. భూమిజా రెడ్డి రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో రజత పతకం సాధించింది. ఈనెల 29, 30న కరీంనగర్ లో స్పోర్ట్స్ స్కూల్లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జుడో పోటీలలో నల్గొండ జిల్లా నిడమనూరు మండలం నారమ్మగూడెం కసిరెడ్డి మోహన్ రెడ్డి లక్ష్మి కూతురు త్రిపురారం ఆల్ఫా హై స్కూల్ ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి కే. భూమిజ రెడ్డి కరాటే పోటీల్లోరజత పతకం సాధించింది. ఈ విద్యార్థిని, జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను కూడా త్రిపురారం మండలం తహసిల్దార్ గాజుల ప్రమీల కార్యాలయంలో విద్యార్థులకు మెడల్స్ వేసి స్వీట్స్ అందజేశారు. కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను ఎమ్మార్వో , ఎంఈఓ రవి నాయక్ అభినందించారు.

## శివాని కళాశాల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**విశ్వంభర, ఎల్బీనగర్ :** కొత్తపేటలోని శివాని మహిళా కళాశాలకు సంబంధించిన 2025 నూతన క్యాలెండర్ ను కళాశాల చైర్మన్ డాక్టర్ పి. రామ్ రెడ్డి, కరస్పాండెంట్, సెక్రటరీ సుదర్శన్ రెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి అనిత, విద్యార్థినిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీసుల తనిఖీలు



**విశ్వంభర, సూర్యాపేట:** నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. యువత ఆదర్శంగా ఉండాలని ఉత్సవాలు జరుపుకునే వారు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఇండ్లలో వేడుకలు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఎస్ పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సెక్యూరిటీ సిబ్బంది జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల్లో బస్టాండ్ లు, రద్దీ ప్రాంతాలలో,దేవాలయాల వద్ద దర్శనం దృష్ట్యా ముందస్తుగా భద్రత పరిశీలన చేశారు.

## ప్లాస్టర్స్ ఫెలోషిప్ యునైటెడ్ క్రిస్మస్ సెలెబ్రేషన్స్




**విశ్వంభర, మీర్పేట్:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహణలో ఉప్పల్ మీర్పేట్ హౌసింగ్ బోర్డులో ప్లాస్టర్స్ ఫెలోషిప్ యునైటెడ్ క్రిస్మస్ సెలెబ్రేషన్స్ ప్లే గ్రౌండ్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బిషప్ రెవ్ డాక్టర్ జి .జకరాయ్య , బిషప్ రెవ్ డాక్టర్ జి దేవదానం. అతిథిగా విచ్చేసిన పవన్ కుమార్ వేమూరి తదితర విశ్వాసులు పాల్గొన్నారు.

## చైతన్య ఎడ్యుకేషన్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్




**విశ్వంభర, మేడ్చల్ మల్కాజ్‌గిరి:** మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉప్పల్ మల్లాపూర్ ఉప్పల్ శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాయకులు ఉస్మాన్ ,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ పెద్దితి బుచ్చిరెడ్డి ,సాయి రెడ్డి , మానస రెడ్డిల చేతుల మీదుగా వారిని సన్మానం చేశారు. విద్యార్థుల నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ర్యాంకులు తెచ్చుకుంటే ఫీజులు కడతానని హామీ ఇచ్చారు.

## భక్తి ముసుగులో బడి పంతులుపై మూకదాడి

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**

**విశ్వంభర, మహేశ్వరం:** తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థినికి మోకాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడు పై 50 మంది మతోన్మాద దుండగులు మూక దాడి చేయడం కిరాతక చర్య అని తక్షణమే వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి కాళ్ళు టీచర్ తో మొక్కించిన అమానుష సంఘటన పై కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లాప్రతినిది బృందంతో కలిసి బాధిత ప్రధానోపాధ్యాయుడు కె రాములు ను కలిసి పరామర్శించారు. కాళ్లు మొక్కించే టైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ ఎంను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు . విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వాల తీరు ప్రజా వ్యతిరేక విధానాలు

**విశ్వంభర, నెల్లికుదురు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలన అనుసరిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో మంగళవారం మండల కార్యదర్శి సైదులు అధ్యక్షతన పార్టీ కమిటీ సమావేశం జరిగింది. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ..కేంద్రం సనాతన ధర్మం పేరుతో మతోన్మాదం రెచ్చగొడుతూ ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.కార్యక్రమంలోగునిగంటి రాజన్న, బాబు గౌడ్, పుల్లన్న, నరసన్న, ఉప్పలయ్య, ఎల్లయ్య, వీరయ్య, యాకాంతం, వెంకన్న, శీను, కొమురయ్య పాల్గొన్నారు.

## సీపీఎస్ ఉద్యోగుల కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా ముబీన్ అహ్మద్

**విశ్వంభర, మహబూబాబాద్:** తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా మహబూబాబాద్ పట్టణ నివాసి ప్రిన్సిపల్ జిల్లా కోర్టు ఉద్యోగి అయిన ముబీన్ అహ్మద్ ను నియమిస్తూ కేంద్ర కమిటీ 30 డిసెంబర్ 2024 నాడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తక్షణమే వీరి నియామకం అమలులోకి వస్తుంది అని తదుపరి ఎన్నిక జరిగే వరకు వీరి నియామకం కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. పాత పెన్షన్ విధానం అమలుకు సంఘం నియమావళికి అనుగుణంగా పూర్తి స్థాయి లో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ విభాగాన్ని నిర్మాణాత్మకంగా పటిష్టం చేసేందుకు కృషి చేయాలని సూచిస్తూ, కేంద్ర కమిటీ అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ వీరిని అభినందించారు. ఈ సందర్భంగా ముబీన్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్రకమిటీ నాయకులకు, జిల్లానాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ కమిటీ ఆశయాలను దృఢచిత్తంతో కొనసాగిస్తానని తెలిపారు.

## ఆదర్శ కిరణం క్యాలెండర్ ఆవిష్కరణ

**విశ్వంభర, బషీర్ బాగ్:** ఆదర్శ కిరణం నూతన సంవత్సర క్యాలెండర్, సంచికను మాజీ మంత్రి, ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బీసీ వర్గాల ప్రజలు తలెత్తుకొని బతకాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కిరణం మాసపత్రిక ఎడిటర్ వంగాల బాలరాజు గౌడ్, ఆదర్శ సంస్థల మేనేజర్ మంజుల గౌడ్, నిర్మల, ప్రొఫెసర్ దాసి సాంబయ్య, అంజన్ గౌడ్, చిలక దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విశ్వంభర, రామన్నపేట:** నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు పెట్టుకోవాలని, ఆ లక్ష్యాలను అందుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, వచ్చే ఏడాది నాటికి వాటిని వారు చేరుకునేలా కష్ట పడాలని, 2024వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 లోకి అడుగుపెడుతున్న నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలని కోరుతూ, అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వైకుంఠధామం స్థల సేకరణకు సహకారం అందిస్తా

కార్పొరేటర్ బన్నాల



**విశ్వంభర, చిల్కానగర్:** చిల్కానగర్ డివిజన్‌లో పద్మశాలి సంఘానికి వైకుంఠ ధామం కోసం స్థల సేకరణ విషయంలో పూర్తి సహకారం ఉండాలని భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు సకినాల ప్రసాద్, బెజగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో అన్ని కులాల వైకుంఠధామాలకు నిధులు కేటాయిస్తూ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పద్మశాలి సంఘానికి సంబంధించిన 674 కుటుంబాలకి వైకుంఠధామం లేదని, వైకుంఠ దామం కోసం స్థల సేకరణ విషయంలో వారి పూర్తి మద్దతు పద్మశాలి సంఘానికి ఉండాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజల ఆశీస్సులతో డివిజన్ కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన వారికి వైకుంఠధామాల కోసం ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. డివిజన్లోని భక్త మార్కండేయ పద్మశాలి సంఘం కోసం వైకుంఠధామం స్థల సేకరణ విషయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించి వైకుంఠధామానికి ప్రభుత్వ స్థల కేటాయింపు విషయంలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్, బింగి శ్రీనివాస్, చిల్కానగర్ డివిజన్ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు నాగార్జున, దాసరి శ్రీనివాస్, దేవసాని బాలచందర్, సామల నాగరాజు, నర్సింగ్ రావు, అంజయ్య , రమేష్ , పాముల ఆంజనేయులు, చందు, కృష్ణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, పాముల బాలకృష్ణ , చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మహిళలు చిరు వ్యాపారాలతో అభివృద్ధి

**డీఆర్డీఓ శ్రీలత**



**విశ్వంభర, మహేశ్వరం:** మహిళలు చిరు వ్యాపారాలతో ఆర్థికంగా ఎదగాలని డీ ఆర్ డీ ఓ శ్రీలత పేర్కొన్నారు. మహేశ్వరం మండలంలోని మహేశ్వరం, మన్సాన్ పల్లి, అమీర్ పేట్, తూప్రాఖుర్దు, గ్రామాలను సందర్శించి సెర్ప్ డీ ఆర్ డీ ఓ ద్వారా అమలు చేస్తున్న సూక్ష్మ జీవనోపాదుల క్రింద మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న ఎంటర్ ప్రైసెస్ షాపులను వివిద రకాలకు సంబందించిన ఎంటర్ ప్రైసెస్ షాపులను పరిశీలించారు. మహేశ్వరం గ్రామంలో సాయినాత్ సంఘం సభ్యురాలు అయిన అల్లు ఉషారాణి నడిపిస్తున్న సాత్విక బ్యూటీ పార్లర్ సెంటర్ కు రూ. 3,00,000లు బ్యాంక్ లింకేజీ ఆర్థిక సహాయంతో సెంటర్ నడిపిస్తున్న తీరును సభ్యురాలితో అడిగి తెలుసుకోగా నెలకి డెబ్బై వెయ్యిల నుండి లక్ష రూపాయలు ఆదాయంతో సంపాదిస్తున్న అని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇంక మంచి నైపుణ్యంతో సెంటర్లను ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి శిక్షణాలు ఇవ్వాలని సూచించారు. మన్సాన్ పల్లి గ్రామం రేణుకా పొదుపు సంఘం అయిన చింథోజు రజిత రూ. 2,00,000 రూపాయలతో ఫోటో స్టూడియో ఏర్పాటు చేసుకున్నారు. ఏర్పాటు చేసుకున్న తనను పరిశీలించి సంవత్సరానికి ఐదు లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు. రాంచంద్రగూడ గ్రామ సంఘంలోని మాధురి పొదుపు సంఘం సభ్యురాలైన రుక్కలి ఎంటర్ ప్రైసెస్ క్రింద 2 లక్షల రూపాయలు తీసుకొని ఏర్పాటు చేసుకున్న కొట్టును పరిశీలించి ఆమెతో మాట్లాడగా రోజుకు ఖర్చులు పోగా రెండు వేల రూపాయలు లాభం వస్తుందని చెప్పడంతో సభ్యురాలిని అభినందించారు. మహేశ్వరం మండలంలో మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి 610 ఎంటర్ ప్రైసెస్ టార్గెట్ ఉండగా 502 పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్‌బిఐ బ్యాంక్ ల ద్వారా స్వయం సిద్ధ స్కీమ్ క్రింద ఒక్కొక్క యూనిట్ కి ఐదు లక్షల వరకు బ్యాంక్ లోనూ తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజ, ఏపీఎం సత్య నారాయణ, ఏపీఓ పరిమళ, సీసీలు సురేశ్, కుమార్, యాదయ్య, రాజబాబు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ



**విశ్వంభర, మిర్యాలగూడ:** మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి మరియు మిర్యాలగూడ సబ్-కలెక్టర్ నారాయణ అమిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ మండలం అలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ యు. పి. హెచ్. సి కేంద్రాన్ని మరియు మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ను సందర్శించి పరిశీలించడం జరిగింది.ఆయా ఆరోగ్య కేంద్రాలలో పరిస్థితులను పరిశీలించి వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించకుండా విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో హాస్పిటల్ సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మిర్యాలగూడ , డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ, మున్సిపల్ కమీషనర్, మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పాల్గొనడం జరిగింది.

## సిపిఎం కార్యాలయం ప్రారంభం



**విశ్వంభర,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తిలో సీపీఎం మండల పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా మండల గ్రామ నాయకులు గునిగంటి రాజన్న,పాపారావు,గొడిషాల వెంకన్న,ఆవుల వెంకన్న,యాకూబ్ రెడ్డి,కిషన్,వెంకటేశ్వర్లు,కావటి నరసయ్య,సావిత్ర, జ్యోతి,వెంకన్న,జలంధర్, ఎల్లయ్య,వెంకన్న, శ్రీనివాస్,ముద్ర కోల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరి బౌద్ధ శిల్పాలు అద్భుతం

**విశ్వాంభరం, నాగారం:** నాగారం మండల కేంద్రానికి 5 కి.మీ. ల దూరంలో ఉన్న రెండు వేల ఏళ్ల నాటి ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని విదేశీ బౌద్ధ పరిశోధకులు సందర్శించారు. స్థానిక ప్రదర్శనశాలలోని శిల్పాలను కొనియాడారని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా, సీఈఓ, బుద్ధవనం కన్సల్టెంట్ డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. న్యూజిలాండ్ కు చెందిన ప్రొ.సారా, ఆస్ట్రేలియాకు చెందిన ప్రొ.జాఫ్రీషా, ఫణిగిరి కొండల పైనున్న బౌద్ధారామాన్ని మంగళవారం నాడు సందర్శించారు. స్థూపం, చైత్య గృహాలు, శిలామండపాలు, విహారాలు, స్థానిక ప్రదర్శనశాలలోని సిద్ధార్థుని జననం, మహాభినిష్క్రమణం, బుద్ధుని ధర్మ చక్రప్రవర్తన, జాతక కథల బుద్ధుని శిల్పాల గురించి వారికి వివరించారు. క్రీ.పూ. 1-క్రీ.శ. 4 శతాబ్దాల మధ్య ఫణిగిరి గొప్ప బౌద్ధ క్షేత్రంగా విరసిలిందని ఆయన వారికి చెప్పారు. సర్పంచ్ గట్టు నర్సింహారావు వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఫణిగిరి మ్యూజియం సిబ్బంది వీరయ్య, యాకయ్య, కార్తీక్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య

**విశ్వంభర, మహబూబ్ నగర్:** గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు అందుబాటులో నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి జానంపేట విశ్వభారతి ఉన్నత పాఠశాల యాజమాన్యం ఎంతో కృషి చేస్తుంది. ఈ ప్రోటీ ప్రపంచంలో విద్యార్థులకు తగిన విజ్ఞానము సాంకేతిక పరిజ్ఞానం మెలకువలను నేర్పించడంలో తగిన చొరవ తీసుకుంటుంది. పాఠశాలను స్థాపించి విజవంతంగా 29 సంవత్సరాలు పూర్తి చేసుకొని 30 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపల్ ని సన్మానించారు.



## నూతన సంవత్సరానికి స్వాగతం




**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ నారాయణగూడ లో నూతన సంవత్సరానికి ముగ్గులు వేసి స్వాగతం పలుకుతున్న జాహ్నవి కళాశాల విద్యార్థినులు

## కొత్త సంవత్సరంలోనైనా అభివృద్ధి జరిగేనా!



**విశ్వంభర, ఆమనగల్లు:** మండల కేంద్రంలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోయి ఉన్నాయి. మున్సిపాలిటీ పాలకవర్గం పదవి కాలం దగ్గరకు వచ్చిన కొత్త ప్రభుత్వం వచ్చి ఈ సంవత్సరం గడుస్తున్న ఆమనగల్లు లో అభివృద్ధి పడకేసింది అనే చెప్పాలి. దశాబ్దాలుగా జూనియర్ కాలేజీ సొంత భవనం కలగానే మిగిలింది మండల కాంప్లెక్స్ భవనం మంజూరైన కేసులతో చిరు వ్యాపారస్తుల చిరు కోరిక తీరడం లేదు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి బస్టాండు అర కొర వసతులతో కొనసాగుతోంది పక్కన కాలి స్థలం ఉన్న వాడుకోవడం లేదు ప్రాథమిక పాఠశాల కు కొత్త పాఠశాల నిర్మించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు వెళ్లడం లేదు, బస్సులకు అసలు ప్లాట్ ఫామ్ లు లేవు, సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటుచేసిన ఆరంభించకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యతో కొట్టుమిట్టాడుతోంది, పాలిటెక్నిక్ డిగ్రీ కాలేజీలు ఏసిపి కార్యాలయం మంజూరైన స్థలాలు లేవు, శుక్రవారం సంత ఇప్పటికీ ఇరుకు గల్లీలో నడుస్తుంది, పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే నడుచుకుంటూ వెళ్లాల్సిందే నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని మెయిన్ రోడ్డు కు మార్చాలని మండలాల ప్రజలు కోరుతున్నా ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు, బీసీ హాస్టల్ శిథిలావస్థలో మురికి పట్టి ఏ కార్యాలయానికి అవసరం రావడం లేదు, సురసముద్ర చెరువు కట్టను ట్యాంకుబండ్ గా మారుస్తామన్న నాయకుల హామీలు కనీసం కొత్త సంవత్సరంలో అయినా ఆగిన పనులు జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నకిరేకల్ నియోజకవర్గ సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో ముఖాముఖి

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో మీడియా ముఖాముఖి కార్యక్రమం తేది:31 డిసెంబర్ 2024 నకిరేకల్ పట్టణంలోని సత్యసాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణలో ప్రజాపాలన వచ్చి ఇందిరమ్మ రాజ్యం ఏర్పడి ఒక సంవత్సర కాలం అయ్యిందని, ఈ సంవత్సర కాలంలో ఈ రామన్నపేట మండలానికి నిధులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో 300 కోట్లు పెడితే పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలు పూర్తి అయ్యేవని, నేడు ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ధర్మారెడ్డి కాల్వకు 129 కోట్లు, పిలాయిపల్లికి 90 కోట్లు ఇవ్వడం జరిగింది. వీటితో పాటు మూసీ ప్రక్షాళన కూడా జరిగి తీరుతుందని, మూసీ ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని, ఈ రోజు మూసీలో చేపలు కూడా బ్రతకటం లేదని, అలాంటి నీళ్లతో వ్యవసాయం ఎలా చేయాలో తెలువక రైతులు తలలు పట్టుకుంటుంటే, మూసీ ప్రక్షాళనను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని అన్నారు. వచ్చే 2025లో పూర్తిగా దెబ్బతిన్న గ్రామీణ రోడ్లను యుద్ధ ప్రాతిపదకణపూర్తి చేస్తామని, రామన్నపేట మండలంలో జనంపల్లి, ఇస్కిల్ల, ఉత్తటూర్, మాంద్ర, నార్కెట్ పల్లి వరకు ఉన్న పాత రాచకాల్వ పనులను పూర్తి చేపిస్తానని అన్నారు. 2025 డిసెంబర్ నాటికి పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. 40 లక్షలతో అన్ని మండల కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టిస్తామని, రామన్నపేట, నార్కెట్పల్లి వ్యవసాయ మార్కెట్లు సబ్-మార్కెట్ నుండి మార్కెట్లుగా అవుతున్నాయని, చిట్యాల మండలంలోని ఎనిమిది గ్రామాలు కూడా వీటి కిందికే చేర్చుతామని, త్వరలో రామన్నపేట ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేస్తామని అన్నారు. చిట్యాల నుండి భువనగిరి రోడ్డు జాతీయ రహదారి అవుతుందని, రామన్నపేట మండలానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు.

## హిందూ సంప్రదాయాన్ని కాపాడుదాం

**విశ్వంభర, మహేశ్వరం :** ప్రతి హిందువుకు ఉగాది పండుగ తో హిందూ కొత్త సంవత్సరం ఆరంభం ఉగాది, స్వదేశీ తెలుగు సంవత్సరం మన ఉగాది పకృతి కాలంలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. ఖగోళ శాస్త్రం పరంగా నిర్ణయించే మన ఉగాది హిందువులకు కొత్త సంవత్సరం ప్రారంభం, సంస్కృతి సంప్రదాయం ఆరోగ్యం అందించేది మన ఉగాది పచ్చడి సేవనం విదేశీ ఆంగ్ల సంవత్సరం జనవరి 1 కేవలం అర్ధరాత్రి తేదీ మార్పు, కాలంలో మార్పు ఉండదు. కేవలం శాసనం దారం నిర్ణయించిన తేదీ, అనారోగ్యం తెచ్చే అలవాటు ఉదాహరణ అర్ధరాత్రి తినడం తాగడం ఇతర చెడు అలవాట్లు యొక్క ఆంగ్ల సంవత్సర దినోత్సవం వల్ల వచ్చేది ఆంగ్ల సంవత్సరం వద్దు ఉగాది పకృతి పండుగను ఆచరిద్దాం.

## చికిత్స పొందుతూ సతీష్ కన్నుమూత



**విశ్వంభర, ఇనుగుర్తి:** చికిత్స పొందుతూ తండ్రి కన్నుమూయడంతో కూతురు వైష్ణవి తలకొరివి పెట్టింది. తండ్రి వర్ధోలు సతీష్ మంగళవారం చనిపోగా, తల్లి నాలుగు సంవత్సరాల క్రితం కాలం చేసింది. దీంతో ఆ బాలిక తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారింది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇనుగుర్తికి చెందిన వర్ధోలు సతీష్(36) మద్యానికి బానిసై రోజు మద్యం సేవిస్తున్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 27న ఉదయం మద్యం తాగి ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డుపై కళ్ళు తిరిగి వెల్లకిలా పడిపోయాడు.తల వెనుక తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఎంజీఎం కు తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశాడు. సతీష్ తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.కాగా సతీష్ భార్య 4సం.ల క్రితం చనిపోయింది. 4 సం.ల కూతురు వైష్ణవి ఉంది. ఆపసి బాలిక తండ్రి తలకొరివి పెట్టి చితికి నిప్పంటించింది. తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారడంతో బంధువులు సతీష్ మిత్రులు చిన్నారిని చూసి కన్నీరు మున్నీరయ్యారు.గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## మిర్యాలగూడ నీటిపారుదల శాఖ ఈఈ సస్పెండ్

**విశ్వంభర, మిర్యాలగూడ:** ఉద్యోగ విధులు, ఎత్తిపోతల పథకాల పనులలో అలసత్వం వహిస్తూ,స్థానికంగా అందుబాటులో ఉండకుండా నీటిపారుదల వ్యవహారంపై మిర్యాలగూడ ఈ ఈ లక్ష్మణ్ బాబు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నీటి పారుదల శాఖ సీ ఈ అజయ్ లు హైదరాబాదులోని జల సౌదాలో జరిగిన పార్లమెంటరీ ఇరిగేషన్ రివ్యూ మీటింగ్ లో ఈ ఈ లక్ష్మణ్ బాబు పై ఫిర్యాదు ద్వారా మంత్రి దృష్టికి తీసుకు పోవడంతో వెంటనే స్పందించి సస్పెండ్ చేశారు.

## ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల ప్రజలకు, పరిసర గ్రామ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ మండల నాయకుడు బొక్క మాధవ రెడ్డి లు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రామన్నపేట మండల ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు ఈ ఆంగ్ల నూతన సంవత్సరాన్ని చక్కగా జరుపుకోవాలని, సుఖ-సంతోషాలతో ప్రతి కుటుంబం ఉండాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ముందుకు ఎదగాలని, బీఆర్ఎస్ ప్రతి కార్యకర్త సుఖ-సంతోషాలతో నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని, ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ప్రజా సమస్యలపై మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఏ పిలుపు ఇచ్చినా ముందుండి పోరాటం చేస్తామని, ప్రతి కార్యకర్త, మండల ప్రజలు సుఖ-సంతోషాలతో నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.

# దల్లేవాల్‌కు వైద్య సహాయంపై పంజాబ్ ప్రభుత్వానికి మరింత సమయమిచ్చిన సుప్రీం



**ఢిల్లీ:** రైతుల డిమాండ్ల సాధన కోసం రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ 36 రోజులుగా నిరవధిక నిరశన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తగిన వైద్య సహాయం అందజేయాలని డిసెంబరు 20న సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత గడువు కావాలని ప్రభుత్వం కోరడంతో.. అందుకు అంగీకరించిన న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2కు వాయిదా వేసింది. దల్లేవాల్‌కు వైద్యసహాయం అందించడానికి ప్రభుత్వానికి మరికొంత సమయం ఇచ్చింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు. దీంతో రోజురోజుకీ ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో వైద్యసహాయం అందించాలని సుప్రీం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని, కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇచ్చేందుకు వీలుచిక్కడం లేదని పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తంచేసింది. బలవంతంగాతరలిస్తేఇరువైపులా ప్రాణనష్టంతప్పకపోవచ్చని వివరించింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరింది. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల సమయం ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న రైతులతో అధికారులు చర్చలు జరుపుతున్నారని.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.డిసెంబర్ 28న జరిపిన విచారణలో దల్లేవాల్‌ను ఆసుపత్రికి తరలించనందుకు పంజాబ్ సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. డెబ్బై ఏళ్లకు పైబడిన నేతకు వైద్యచికిత్స అందడానికి అడ్డుపడుతున్న రైతు నేతల ఉద్దేశం పైనా అనుమానాలు వ్యక్తంచేసింది. నిజంగా ఆయన క్షేమాన్ని కోరుకునేవారైతే, అలా వైద్య సాయాన్ని అడ్డుకోరని పేర్కొంది. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలని సూచించింది.

## ఆ రోజు రాహుల్ గాంధీ బౌన్సర్‌లా ప్రవర్తించారు : బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర



**ఢిల్లీ:** పార్లమెంటు ఆవరణలో డిసెంబర్ 19న ఎంపీల మధ్య తోపులాట జరిగిన ఘటనలో బీజేపీ ఎంపీలు ప్రతాప్‌చంద్ర షడంగీ, ముకేశ్ రాజ్‌పూత్ గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై తాజాగా గాయపడిన వారిలో ఒకరైన ప్రతాప్‌చంద్ర షడంగీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. పార్లమెంట్ ఆవరణలో తాము శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే రాహుల్ ఒక ఎంపీలా కాకుండా బౌన్సర్‌లా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.అటల్ బిహారీ వాజ్‌పేయి లాంటి గొప్ప వ్యక్తులు లోక్‌సభలో విపక్ష నేతలుగా వ్యవహరించారని.. అలాంటి పదవిలో కొనసాగుతున్న రాహుల్ ఈవిధంగా ప్రవర్తించడం సరైనది కాదని అన్నారు. తోపులాటలో గాయపడిన తాను డిసెంబరు 28న ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యానని తెలిపారు. ప్రస్తుతం తన ఆరోగ్యం మెరుగ్గానే ఉందని.. తలపై పడిన కుట్లు ఇంకా మానకపోవడంతో జాగ్రత్తలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో అంబేడ్కర్‌ను అమిత్‌షా అవమానించారంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేశాయి. ఆ సమయంలో కాంగ్రెస్సే రాజ్యాంగ నిర్మాతను అవమానిస్తోందంటూ మకరద్వారం మెట్లపై నిల్చొని డిసెంబర్ 19న పార్లమెంటు ప్రారంభం కావడానికి ముందు ఎన్డీయే ఎంపీలు నిరసన చేపట్టారు. అదే సమయంలో ప్రతిపక్షాల ఎంపీలూ ఆందోళన నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో పక్కనుంచి వెళ్లే అవకాశమున్నా.. మెట్లపై కూర్చున్న తమను తోసుకుంటూ రాహుల్ సభలోకి వెళ్లడానికి ప్రయత్నించారని భాజపా ఎంపీలు ఆరోపించారు. ఈ ఘటనలో భాజపా ఎంపీలు ప్రతాప్‌చంద్ర షడంగీ, ముకేశ్ రాజ్‌పూత్ గాయపడ్డారు. అయితే ఈ ఆరోపణలను రాహుల్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ ఖండించింది. తాను సభలోకి వెళ్తుంటే వారే అడ్డుగా వచ్చి నెట్టేశారని ఆయన ఆరోపించారు.

## మన్మోహన్ సింగ్‌కు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ నివాళి



**ఢిల్లీ:** మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలోని భారత హైకమిషన్‌ను సందర్శించిన యూనస్.. అక్కడ మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాశారు.మన్మోహన్ సింగ్ మరణించినవిషయం తెలిసిందే. ఈ నెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుది శ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్ను కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు.

## యెమెన్‌లో నిమిష ప్రియాకు మరణశిక్ష..

### విడుదలకు కృషి చేస్తున్నామన్న విదేశాంగశాఖ



యెమెన్‌: యెమెన్‌లో ఓ హత్యా నేరంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ నర్స్ నిమిష ప్రియాకు ఆ దేశాధ్యక్షుడు రషీద్ అల్ అలిమి మరణశిక్ష ఖరారు చేశారు. కేరళకు చెందిన ఈ నర్సును విడిపించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఓ హత్యా నేరంపై దాదాపు 2017 నుంచి ఆమె యెమెన్ జైల్లో మగ్గుతోంది. కొన్ని నెలల్లోనే ఆమెకు శిక్షను అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ అంశంపై విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పందించారు. "ప్రియాను కాపాడేందుకు ఆ కుటుంబం అన్ని అవకాశాలను అన్వేషించడాన్ని అర్థం చేసుకోగలం. ఈ విషయంలో భారత ప్రభుత్వం కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది" అని పేర్కొన్నారు.

**అసలేమిటీ కేసు...**నిమిష ప్రియా నర్స్ కోర్సు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరింది. 2011లో కేరళకు వచ్చి థామస్ అనే వ్యక్తిని వివాహం చేసుకొంది. ఆ తర్వాత ఆమె యెమెన్‌లో ఓ క్లినిక్ తెరవాలనుకొంది. కానీ, ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి వ్యాపార భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుంది. దీంతో అక్కడి తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష-థామస్ జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకొని అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత తమ కుమార్తెకు సంప్రదాయ వేడుక కోసం భారత్ వచ్చిన ప్రియా అది ముగియగానే తిరిగి యెమన్ వెళ్లిపోయింది. ఆమె భర్త, కుమార్తె మాత్రం కేరళలో ఉండిపోయారు. మెహది దీనిని అదునుగా భావించి ఆమెనుంచి డబ్బు లాక్కోవడంతోపాటు వేధించినట్లు ప్రియా కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెను తన భార్యగా మెహది చెప్పుకోవడం మొదలుపెట్టి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. చివరికి ఆమెను కుటుంబసభ్యులతో కూడా మాట్లాడనీయలేదు. 2016లో అతడిపై ప్రియా పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది. కానీ, వారు ఆమెను పట్టించుకోలేదు. దీంతో 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ, ఆ డోస్ ఎక్కువవడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పారేసింది. చివరికి అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా.. సరిహద్దుల్లో ఆమెను అరెస్టు చేశారు. మృతుడి కుటుంబానికి కొంత మొత్తం పరిహారం చెల్లిస్తే.. నిందితులను క్షమించి వదిలేసే అవకాశం యెమెన్‌లో ఉంది. దీంతో ప్రియా కుటుంబం దాదాపు 40 వేల డాలర్లను (రూ.34,20,000) మెహది కుటుంబానికి ఇచ్చేందుకు సమీకరించింది. బాధితుడి కుటుంబంతో చర్చలు జరిపేందుకే భారత దౌత్య కార్యాలయం ఏర్పాటుచేసిన న్యాయవాది అబ్దుల్ అమిర్ 20వేల డాలర్లు డిమాండ్ చేశాడని నిమిష ప్రియా తల్లి ప్రేమకుమారీ ఆరోపించారు. దీంతో చర్చలు మధ్యలోనే ఆగిపోయాయి.

## ప్రధాని మోఢీ కార్యదర్శికి కుమార్తె, అల్లుడినంటూ మోసాలు

### అడ్డంగా దొరికిపోవడంతో అరెస్టుచేసిన పోలీసులు



**ఢిల్లీ:** అడ్డదారిలో రూ.కోట్లు సంపాదించేందుకు ఓ జంట ఏకంగా ప్రధాని మోదీ కార్యదర్శి పేరునే ఉపయోగించుకుంది. ప్రధాని వ్యక్తిగత కార్యదర్శి పీకే మిశ్రా కుమార్తె, అల్లుడిగా చలామణి అవుతూ పలువురిని మోసం చేసి అడ్డంగా దొరికిపోయారు. తాజాగా వారిని ఒడిశా పోలీసులు అరెస్టు చేసినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశా లోని ప్రముఖ నేతలు, ఉన్నతాధికారులతో తమకు దగ్గరి సంబంధాలున్నాయంటూ హన్సితా అభిలిప్సా, అనిల్ మహంతి జంట పలువురు బిల్డర్లు, వ్యాపారులను మోసగించారు. భువనేశ్వర్‌లోని ఇన్ఫోసిటీ ప్రాంతంలో ఒక విలాసవంతమైన కార్యాలయాన్ని నిర్వహిస్తూ.. తమకున్న పరిచయాలతో టెండర్లు ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పేవారు. ప్రముఖులతో దిగినట్టుగా ఉన్న ఫొటోలను చూపించి బాధితులను నమ్మించే ప్రయత్నం చేశారు. అలా వారినుంచి భారీ మొత్తంలో సొమ్ము గుంజేవారు. అయితే వీరి చేతిలో మోసపోయిన ఓ గనుల వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ జంట బండారం బయటపడింది.

అభిలిప్సా ప్రధానంగా మైనింగ్, నిర్మాణ, ప్రముఖ సంస్థలకు చెందిన ధనవంతులను టార్గెట్ చేసేదని పోలీసులు వెల్లడించారు. సందర్భాన్ని బట్టి సంపన్నులు, ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల భార్యగా చలామణీ అయ్యేది. తాను ప్రభుత్వం తీసుకునే కీలక నిర్ణయాలను ప్రభావితం చేయగలనని నమ్మించేది. "మాకున్న విశ్వసనీయ సమాచారం మేరకు హన్సితా, అనిల్.. పీకే మిశ్రా సమీప బంధువులుగా పలువురిని బురిడీ కొట్టించారు. వారిపై డిసెంబర్ 26న కేసు నమోదైంది" అని అడిషనల్ డీసీపీ స్వరాజ్ వెల్లడించారు. ఈ జంట చేతిలో మోసపోయిన వారు ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.

## జనవరిలో ఇస్రో 100వ మిషన్.. నింగిలోకి దూసుకెళ్లనున్న జీఎస్ఎల్వీ



**విశ్వంభర, శ్రీహరికోటః** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జనవరి 2025లో జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఎన్‌వీఎస్-02 ప్రయోగం చేపట్టనున్నది. ఈ మిషన్ కోసం సన్నాహాలు చేస్తుంది. వచ్చే ఏడాది ప్లాన్ చేసిన పలు మిషన్‌లో జీఎస్ఎల్వీ మిషన్ ఒకటని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ తెలిపారు. ఇస్రో సోమవారం రాత్రి విజయవంతంగా స్పాడెక్స్ మిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సోమ్‌నాథ్ ఈ ప్రకటన చేశారు.మే 29, 2023న జీఎస్ఎల్వీ-ఎఫ్12 రాకెట్ ఎన్ఎస్‌వీ-01 ఉపగ్రహాన్ని జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్లోకి విజయవంతంగా ప్రవేశపెట్టిందని సోమ్‌నాథ్ పేర్కొన్నారు. ఎన్‌వీఎస్-04 ఉపగ్రహంలో స్వదేశీ అటామిక్ క్లాక్ ఉంటుందన్నారు. ఇది ఇండియన్ కాన్స్టెలేషన్‌తో నావిగేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. కవరేజ్ కోసం ఎల్1 బ్యాండ్ సిగ్నల్ కలిగి ఉంటుందన్నారు. ఎన్‌వీఎస్-2 మిషన్‌తో మరింత పురోగతి సాధించాలని భావిస్తున్నామన్నారు. అధునాతన ఫీచర్స్‌తో నావిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు.

చంద్రయాన్-4పై కీలక సమాచారం..ఇస్రో చీఫ్ ఈ సందర్భంగా చంద్రయాన్-4 మిషన్‌పై కీలక సమాచారాన్ని వెల్లడించారు. మిషన్‌లో వివిధ మాడ్యూల్స్ ఉంటాయని.. వేర్వేరు సమయాల్లో ప్రయోగించనున్నట్లు తెలిపారు. రెండు వేర్వేరు మాడ్యూల్స్‌లో ఒకేసారి కలుపనున్నట్లు తెలిపారు. ఈ మాడ్యూల్స్ కక్షలోకి చేరుకోవాల్సి ఉంటుందని.. ఆ తర్వాత భూమి కక్ష్య, చంద్రుడి కక్ష్యలో రెండింటిలోనూ డాక్ చేయాల్సి ఉంటుందన్నారు. చంద్రుడిపై దిగి విజయవంతంగా తిరిగి రావడమే చంద్రయాన్-4 లక్ష్యమని సోమ్‌నాథ్ స్పష్టం చేశారు.స్పాడెక్స్ మిషన్‌లో పంపిన రెండు ఉపగ్రహాల డాకింగ్ జనవరి 7 వరకు పూర్తవుతుందన్నారు. చంద్రయాన్-4కి ఇది పరీక్ష లాంటిదన్నారు. డాకింగ్ ప్రక్రియ సోమవారం మొదలవుతుందని.. ఇందులో అనేక ప్రక్రియలుంటాయన్న ఆయన.. డాకింగ్ తుది ప్రక్రియ జనవరి 7వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఇస్రోకి స్పాడెక్స్ మిషన్ కీలక మైలురాయి అని ఇస్రో చైర్మన్ తెలిపారు. వచ్చే ఏడాది 100వ ప్రయోగానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

## దేశంలోనే మొట్టమొదటి గాజు వంతెన ప్రారంభం..



**చెన్నైః** దేశంలో ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో తమిళనాడు రాష్ట్రం ఒకటి. అక్కడ ప్రకృతి అందాలతో పాటు ఎన్నో ప్రముఖ ఆలయాలు ఉన్నాయి. వీటిని చూసేందుకు దేశ నలుమూలల నుంచి ప్రజలు నిత్యం తమిళనాడుకు పోటెత్తుతుంటారు. ఈ నేపథ్యంలో పర్యాటకులను ఆకర్షించేందుకు అక్కడి ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను, మౌలిక వసతులను కల్పిస్తోంది. ఇందులో భాగంగానే దేశంలోనే మొట్టమొదటిసారిగా గ్లాస్ బ్రిడ్జ్‌ను నిర్మించింది. బంగాళాఖాతం మధ్యన ఏర్పాటు చేసిన ఈ గాజు వంతెననుఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ సోమవారం ప్రారంభించారు. కన్యాకుమారి తీరంలో వివేకానంద స్మారక మండపానికి 77 మీటర్ల దూరంలో 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి హయాంలో తిరువళ్లువర్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ విగ్రహ ప్రతిష్టాపన జరిగి జనవరి 1వ తేదీకి 25 ఏళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తమిళనాడు ప్రభుత్వం రెండు రోజులపాటు సిల్వర్‌జూబ్లీ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే వివేకానంద మండపం, తిరువళ్లువర్ విగ్రహాన్ని కలిపేలా దేశంలోనే మొదటిసారి సముద్రం మధ్యన ఈ గాజు వంతెనను తమిళనాడు ప్రభుత్వం నిర్మించింది.77 మీటర్ల పొడవు ఉన్న ఈ అద్దాల వంతెన.. 10 మీటర్ల వెడల్పుతో నిర్మించారు.ఇక గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ వ్యయం.. రూ.37 కోట్లు. దీనికి గత ఏడాది మే 24వ తేదీన శంకుస్థాపన చేయగా ఇటీవలె పూర్తయింది. రేపటి నుంచి సిల్వర్‌జూబ్లీ వేడుకల నేపథ్యంలో ఈ గాజు వంతెనను సీఎం ప్రారంభించారు. ఈ వంతెనకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## సిరియాలో సగం మంది పిల్లలు బడి బయటే!



**డమాస్కస్:** దాదాపు 14 ఏళ్ల అంతర్యుద్ధం కారణంగా సిరియాలో బషర్ అల్-అసద్ ప్రభుత్వం పడిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ దేశం తిరుగుబాటుదారుల చేతుల్లో ఉంది. తాజాగా 'సేవ్ ద చిల్డ్రన్' సంస్థ అక్కడ చేసిన ఓ సర్వేలో దేశంలోని సగం మంది చిన్నారులు పాఠశాల విద్యకు దూరంగానే ఉన్నారని తేలినట్లు పేర్కొంది. 14 ఏళ్ల అంతర్యుద్ధం నేపథ్యంలో సగం మంది చిన్నారులు బయటే ఉన్నారని తెలిపింది. ప్రస్తుతం 37 లక్షల మంది పిల్లలను బడిబాట పట్టించాల్సి ఉందని ఛారిటీ డైరెక్టర్ రాషా ముహ్రెజ్ పేర్కొన్నారు. అంతేకాక ఎన్నోఏళ్లుగా జరుగుతున్న యుద్ధాల జ్ఞాపకాల నుంచి వారు బయట పడేందుకు చిన్నారులకు మానసిక సహాయం కూడా అవసరమని గుర్తించామన్నారు. బషర్ అల్-అసద్ ప్రభుత్వం పతనం తర్వాత విదేశాల్లో ఉన్న సిరియన్లు స్వదేశానికి వస్తున్నందున అక్కడి పాఠశాలలను వారికి ఆశ్రయం కోసం వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఆరు నెలల్లో దాదాపు 10లక్షల మంది సిరియన్ శరణార్థులు స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి శరణార్థి విభాగం అంచనా వేసిందని ఇదే జరిగితే.. అక్కడి విద్యార్థులు పాఠశాలలకు పూర్తిగా దూరమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు.

అసద్ సపాలనలోనూ సిరియా ఆర్థికవ్యవస్థ పతనం కావడం, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వల్ల పిల్లలు విద్య, వైద్యం, రక్షణ, ఆశ్రయం వంటి ప్రాథమిక హక్కులను కోల్పోయారని అన్నారు. ఇప్పుడు వారు తిరిగి పాఠశాలలకు వచ్చేలా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. "ప్రపంచ బ్యాంకు ఇటీవల తెలిపిన వివరాల ప్రకారం సిరియాలో నలుగురిలో ఒకరికంటే ఎక్కువమంది ప్రజలు అత్యంత పేదరికంలో జీవిస్తున్నారు. 2023 ఫిబ్రవరిలో సంభవించిన ఘోరమైన భూకంపం అక్కడి వారిని మరింత కుంగదీసింది. యుద్ధ సమయంలో పెరిగిన చాలామంది పిల్లలు హింస, మరణాలను స్వయంగా ఎదుర్కోవడం వల్ల వారి మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడింది" అని ముహ్రెజ్ అన్నారు.

## కొత్త ఏడాది వేళ ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**ఢిల్లీ:**2024 ఏడాది ముగింపు దశకు చేరింది. మరికొన్ని గంటల్లో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టబోతున్నాం. 2025కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పేందుకు యావత్తు ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇందులో భాగంగా కొత్త ఏడాది వేళ దేశంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే దేశంలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. ఉత్తరప్రదేశ్ అయోధ్యలోని రామ మందిరం , కాశీ విశ్వనాథ ఆలయం, అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్, అస్సాంలోని కామాఖ్య ఆలయం, తమిళనాడులోని మధురై మీనాక్షి ఆలయం, ఢిల్లీ కన్నాట్ ప్రాంతంలోని హనుమాన్ టెంపుల్ సహా పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి.

## హైవేపై కూలిన ఐరన్ బోర్డు.. 50కిపైగా కార్లకు పంచర్.. భారీగా ట్రాఫిక్ జామ్

**ముంబై:** మహారాష్ట్రలోని ముంబై-నాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ప్లాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు విరిగిపడింది. దీంతో సుమారు 50కిపైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించకపోవడంతో అర్ధరాత్రి వరకు వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు.సమృద్ధి మహామార్గ్‌ను నాగ్‌పూర్-ముంబైమధ్య నిర్మిస్తున్నారు. మొత్తం 701 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారిని ప్రస్తుత సీఎం ఫడ్నవీస్ కలల ప్రాజెక్టుగా పేర్కొంటారు. ఇప్పటికే ఈ ఎక్స్‌ప్రెస్ వేలో రెండు దశలు పూర్తయ్యాయి.

## దక్షిణ కొరియా అధ్యక్షుడిపై అరెస్టు వారెంట్ జారీ



**దక్షిణ కొరియాః** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆయనకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూన్‌ను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు కోర్టును ఆశ్రయించారు. తాజాగా న్యాయస్థానం అందుకు అంగీకరించినట్లు దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. సియోల్ వెస్ట్రన్ డిస్ట్రిక్ట్ కోర్టు ఈ అరెస్టు వారెంట్‌ను జారీ చేసినట్లు దర్యాప్తు సంస్థలోని ఉన్నతస్థాయి అధికారులు తెలిపారు. త్వరలోనే ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. దీనిపై స్పందించేందుకు కోర్టు నిరాకరించింది. యూన్ సుక్ యోల్ మార్షల్ లా ప్రకటించడం పైనా దర్యాప్తు కొనసాగుతోంది. న్యాయవాదులతో పాటు పోలీసు, రక్షణ మంత్రిత్వశాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన జాయింట్ టీమ్ అధ్యక్షుడిని విచారిస్తోంది. కాగా మూడుసార్లు విచారణకు పిలిచినా ఆయన హాజరుకాకపోవడంతో అధికారులు అరెస్ట్ వారెంట్ కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. దక్షిణ కొరియా అధ్యక్షుడు ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూన్ సుక్ తన ప్రకటనను విరమించుకున్నా.. ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈనేపథ్యంలో 'మార్షల్ లా' అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా.. పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్ లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు.

మార్షల్ లా ఉత్తర్వులు జారీ చేసి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టినందుకు ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్(జాతీయ అసెంబ్లీ)లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. తీర్మానానికి అనుకూలంగా 204 మంది ఓటేయగా.. 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. దీంతో ఆయన తన అధ్యక్ష అధికారాలను, విధులను ప్రధానమంత్రి హన్ డక్ సూకి అప్పగించాల్సి ఉంటుంది. తీర్మాన ప్రతులను రాజ్యాంగ న్యాయస్థానానికి పార్లమెంటు పంపుతుంది. యూన్‌ను తప్పించాలా, కొనసాగించాలా అన్న అంశాన్ని ఈ కోర్టు 180 రోజుల్లోపు తేలుస్తుంది. కాగా యూన్ సైతం దక్షిణ కొరియా అధ్యక్ష పదవి నుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు ఆయన సీనియర్ సలహాదారులు, కార్యదర్శులు చెబుతున్నారు.


# ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్: చంద్రబాబు



**విశ్వంభర, యల్లమంద:** ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎంవెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో చంద్రబాబు ప్రసంగించారు."గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం.ఇంటివద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడిగా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నాఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్లమంది ప్రజలేనాకు హైకమాండ్ "అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### లబ్ధిదారుల ఇంటికి వెళ్లి.. స్వయంగా కాఫీ కలిపిన చంద్రబాబు

పల్నాడు జిల్లా యల్లమందలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు.లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీచేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి..వారితో మాట్లాడారు.శారమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి పింఛన్ నగుదును చంద్రబాబు అంద జేశారు. వారి



కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె కూమార్తె కు మంచి చదువు చెప్పించాలని అధికారులను ఆదేశించారు. నీట్ కోచించి ఇప్పించాలని సూచించారు. శారమ్మ కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. లక్ష రుణం ఇప్పించాలని సూచించారు.

### స్వయంగా కాఫీ కలిపిన చంద్రబాబు..

మరో లబ్ధిదారుడు ఏడుకొండలు ఇంట్లోకి వెళ్లి సీఎం పలకరించారు. వారి ఇంట్లో స్వయంగా కాఫీ కలిపి ఏడుకొండలు కుటుంబ సభ్యులకు చంద్రబాబు అందించారు. వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## అస్సాంలో కొడాలి నాని ప్రధాన అనుచరుడు అరెస్ట్!



**విశ్వంభర, గుడివాడ:** మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని గుడివాడ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. వైసీపీ హయాంలో గుడివాడ తెదేపా కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీని కీలక సూత్రధారిగా పోలీసులు గుర్తించి అతడిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఈ కేసులో 13 మంది వైకాపా కార్యకర్తలు అరెస్టయి రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా కాళీని అస్సాంలో గుడివాడ పోలీసు బృందాలు పట్టుకున్నాయి. వైకాపా హయాంలో గడ్డం గ్యాంగ్ ముసుగులో నిందితులు అరాచకాలకు పాల్పడ్డారు.వైసీపీ అధికారంలో ఉండగా 2022 డిసెంబర్ 25న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టీడీపీ కార్యాలయంపై పెట్రోల్ ప్యాకెట్‌లతో దాడులకు తెగబడ్డారు. ఈ విషయంపై నమోదైన కేసులో ఇప్పటికి వరకు 13 మంది కాళీ అనుచరులను ఇటీవల గుడివాడ వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ప్రధాన నిందితుడు కాళీ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. అతడు ఈశాన్య రాష్ట్రమైన అస్సాం వెళ్లి అక్కడ చేపల వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే కాళీ కదలికలపై నిఘా ఏర్పాటు చేసి మంగళవారం అరెస్ట్ చేసినట్లు తెలిసింది. దీన్ని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. త్వరలో నింది తుడిని గుడివాడ తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచే అవకాశముంది. మరోవైపు ఇదే కేసులో మాజీ మంత్రి కొడాలి నాని కూడా అరెస్ట్ అయ్యే అవకాశముంది. గతంలో అరెస్టయిన 13 మంది నిందితు లను గుడివాడ వన్‌టౌన్ పోలీసులు కస్టడీకి తీసుకుని రెండురోజుల పాటు విచారించారు. ఈ క్రమంలో వారు కొడాలి నాని ఆదేశాల ప్రకారమే దాడులకు పాల్పడ్డామని వెల్లడించినట్లు సమాచారం. వారి మాటల్లో వాస్తవాలు ఉన్నట్లు రుజువైతే కొడాలి నానిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది.

## పింఛన్ల పంపిణీలో సచివాలయ మహిళా పోలీసు చేతివాటం

**విశ్వంభర, జమ్మలమడుగు:** పింఛన్ల పంపిణీలో సచివాలయ మహిళా పోలీసు చేతివాటం చూపించారు. ఈ ఘటన వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగులో చోటు చేసుకుంది. వృద్ధాప్య పింఛనుకు రూ.300, వికలాంగ పింఛనుకు రూ.600 చొప్పున మహిళా పోలీసు వసూలు చేశారు. లంచం ఇవ్వకపోతే వచ్చే నెల నుంచి పింఛను తీసివేస్తారని హెచ్చరించారు. అడిగిన డబ్బు ఇవ్వలేక బాధితులు లబోదిబోమంటున్నారు.

## రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు.. గుడివాడ అమర్‌నాథ్



**విశ్వంభర, అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ( ఏడీఆర్ ) ఇచ్చిన నివేదికపై పలు ప్రశ్నలు సంధించారు. రెండెకరాల నుంచి వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తన ఆస్తుల పై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో మూడు లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం లక్షా 12 వేల కోట్ల అప్పు చేసిందని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రం శ్రీలంక అయిపోయిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేడు రాష్ట్రాన్ని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో 400 కోట్లు ఉంటే దేశంలోనే ధనిక సీఎం వైఎస్ జగన్ అని ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆస్తుల పక్కన ఇంకా ఒకటో రెండో సున్నాలను ఏడీఆర్ మరిచిపోయి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఉంగరాలు, వాచీ, ఫోన్ పెట్టుకోనంత మాత్రన ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర ఆస్తులు లేవంటే ప్రజలు నమ్మరని విమర్శించారు. వైసీపీకి ఈ ఏడాది చేదు జ్ఞాపకాలు ఇచ్చిందని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎన్నో పాఠాలు నేర్పించాయని తెలిపారు. పార్టీని, నిర్ణయాలను సమీక్షించుకునే అవకాశం కల్పించాయని చెప్పారు. ప్రజలు తీసుకున్న నిర్ణయం మంచిదే అనిపించేలా ఈ కూటమి పాలన లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఈ ఏడాది వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ప్రజలు వ్యత్యాసం చూశారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీ కూటమి పార్టీ అని.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ వైసీపీ అని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాల ఊసే లేదని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒక్కో మహిళకు రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల ఆర్థిక శక్తి క్షీణించిపోయిందని అన్నారు. చివరికి దేవుడి గుడిలోని హుండీలో కూడా డబ్బులువేయలని దుస్థితివచ్చిందని పేర్కొన్నారు. ఇంతకీ చంద్రబాబు తెచ్చిన లక్ష కోట్ల అప్పు అంతా ప్రజలకూ చేరక, పథకాలకూ అమలు కాక ఏమైనట్లు అని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని కూడా అక్కడికి ఎంపీకి తెలియదటఅని ఎద్దేవాచేశారు.వైఎస్ జగన్ నిర్దేశకత్వంలో ప్రజా వ్యతిరేక పాలనపై వైసీపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీ హైకోర్టులో పేర్నినానికి ఊరట..

### తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఆదేశం

విశ్వంభర, అమరావతి : మచిలీపట్నం రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీకి చెందిన కీలక నాయకుడు, మాజీ మంత్రి పేర్నినానికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. నానిపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశిస్తూ తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.రేషన్ బియ్యం మాయం కేసులో మంగళవారం బందరు తాలుకా పోలీసులు పేర్నినాని ఏ6 నిందితుడిగా పేర్కొంటూ కేసు నమోదు చేసింది. అతడిని ఏ క్షణంమైనా అరెస్టు చేయవచ్చని పుకార్లు రావడంతో ఏపీ హైకోర్టులో లంచ్‌మోషన్‌లో ముందస్తు పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం పేర్నినానికి ఊరట కలిగించింది.ఇప్పటికే రైస్ గోదాం నుంచి మాయమైన బియ్యం కేసులో పేర్నినాని భార్య జయసుధను ఏ1 కేసు నమోదు చేయగా ఆమె కోర్టును ఆశ్రయించడంతో ఆమెకు కూడా కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాగా ఇదే కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురిని నిన్న రాత్రి మచిలీపట్నం స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల పాటు రిమాండ్ విధించింది. నిందితులుగా ఉన్న మేనేజర్ మానస తేజ్‌ను, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లర్ బొర్రాన ఆంజనేయులు, లారీ డ్రైవర్ మంగారావుకు రిమాండ్ విధించారు.వైసీపీ హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల



శాఖకు అద్దెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. గోదాము మేనేజర్ మానస్‌తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్‌తేజ ఖాతా నుంచి డబ్బు (రూ.లక్షల్లో)లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

## చంద్రబాబు పాలనలో బీసీల అభ్యున్నతికి పెద్దపీట: మంత్రి అనగాని

**విశ్వంభర, అమరావతి:** చంద్రబాబు పాలనలో బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నమని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. 2025లో బీసీల నామ సంవత్సరంగా కూటమి ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. బీసీల నిధులను దారి మళ్లించిన ఘనత జగన్‌దే అని విమర్శించారు. బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.39,007 కోట్లతో నిధులు కేటాయించినట్లు చెప్పారు.

## బీసీల ఉన్నతి కోసం టీడీపీ కట్టుబడి ఉంది: పల్లా

**విశ్వంభర, విశాఖ :** విశాఖ రాష్ట్రంలో బీసీల ఉన్నతి కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా పాలనలో బీసీ లను అణగదొక్కారని విమర్శించారు. ఒక బీసీ అధికారిని సీఎస్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని పేర్కొన్నారు. కేంద్రమంత్రి, స్పీకర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వంటి కీలక పదవులు బీసీలకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దక్కిందని తెలిపారు.

## విద్యుత్ డిస్కంల ప్రైవేటీకరణ ఆపాలి

**విశ్వంభర, విశాఖ :** కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలు వేగవంతం చేసింది. చండీఘర్‌లో విద్యుత్ డిస్కంలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి భాజపా ప్రభుత్వం పూనుకుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే.ఎస్వీ కుమార్ అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఈ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. విద్యుత్తు డిస్కంల ప్రైవేటీకరణ ఆపాలని, స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పి.మణి, నాయకులు కృష్ణారావు, జ్యోతేశ్వరావు, కుమారమంగళం, యూఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

## సముద్రంలో బాలుడి గల్లంతు

**విశ్వంభర, పెదవాల్తేరు:** సముద్ర స్నానానికి దిగిన ఓ బాలుడు గల్లంతయ్యాడు. దీనికి సంబంధించి వివరాలు.. మద్దిలపాలెం వంకలవీటికి చెందిన నగేశ్(13) ఆర్కే బీచ్ వద్ద ఆటలాడుకుని దిగాడు. అలల్లో చిక్కుకొని గల్లంతయ్యాడు. ఈ మేరకు మూడో పట్టణ సీఐ రమణయ్య ఆధ్వర్యంలో బాలుడి కోసం గాలిస్తున్నారు.

## దుకాణంలోకి దూసుకుపోయిన లారీ.. ఒకరు మృతి



**విశ్వంభర, గాజువాక:** దుకాణంలో ఇసుక లారీ దూసుకుపోయి ఒకరు మృతి చెందిన ఘటన సుందరయ్య నగర్ బస్టాండ్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఇసుక లారీ బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అదుపు తప్పి కిరాణా దుకాణంలోనికి దూసుకుపోయింది. అప్పడే అక్కడికి జిరాక్స్ కోసం వచ్చిన రమణ(45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇల్లు కొంతభాగం ధ్వంసం అయింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్.నారాయణమూర్తి జన్మదిన వేడుకలు

విశ్వంభర, రౌతులపూడి: సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు. రౌతులపూడి సామాజిక ఆసుపత్రి ఆవరణలో నారాయణమూర్తి సోదరుడు, మండల సాధకుడు రెడ్డి బుల్లి అబ్బాయి, వైద్యులు, సిబ్బంది కేకు కోసి వేడుకలు చేశారు. ఆసుపత్రి నిర్మాణానికి నారాయణమూర్తి అందించిన స్థల, ఆర్థిక సాయం తో ఎందరో పేదలకు ఉచిత వైద్యం అందుతుందడంతో అంతా హర్షం వ్యక్తం చేశారు.

## అప్పు అడిగినందుకు కత్తితో దాడి

**విశ్వంభర, తిరుపతి :** అప్పు అడిగినందుకు కత్తితో దాడి చేసి ఒకరిని హత్య చేశారు. మరో కరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ఘటన ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్లో మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్కెట్‌లో మహబూబ్ సాహేబ్ అనే ఎస్ఎంఎస్ ట్రేడాస్ నిర్వహిస్తున్నారు. అతని వద్ద నిమ్మకాయల వీధికి చెందిన వ్యాపారి రుద్ర రూ.1500లకు అప్పుగా తీసుకున్నారు. రెండు నెలలు గడుస్తున్న అప్పు ఇవ్వకపోడంతో మంగళవారం మార్కెట్‌లోనికి వచ్చిన రుద్రను ప్రశ్నించారు. పదిమందిలో అప్పు అడుగుతావా అంటూ ప్రతిఘటించాడు. దీంతో రుద్ర మహబూబ్‌సాహేబ్‌పై దాడికి పాల్పడగా..అతని వద్ద పనిచేసే అజంతుల్లా (38) అడ్డుకున్నారు. స్థానికులు నచ్చజేప్పడంతో అక్కడినుంచి వెళ్లిపోయిన రుద్ర కత్తి అనుచరులతో తిరిగి వచ్చాడు. అజంతుల్లా మెడ పై కత్తితో దాడి చేశాడు. మహబూబ్‌సాహేబ్ చేయి తలపైన కత్తిగాయాలు అయ్యాయి. వీరిని స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ.. అజంతుల్లా మృతిచెందాడు. సమాచారం అందుకున్న తిరుపతి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. నిదితుడు రుద్రని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

## విద్యార్థులతో అవగాహన ర్యాలీ

**విశ్వంభర, పత్తికొండ రూరల్:** విలువైన ప్రాణాలు బలి చేసుకోవద్దని ఆదోని ఆర్టీవో సీసీ దీప్తి, పత్తికొండ సీఐ జయన్న అన్నారు. కేపీఆర్ మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్మెట్ల వాడకంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా వాహనాలను నిలపడం వల్ల ప్రమాదాల గురై విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోయి కుటుంబాలకు తీవ్ర వేదన కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామ్మోహన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పింఛన్‌ల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది: మంత్రి

విశ్వంభర, నంద్యాల: రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో ఇంటి వద్దకే వచ్చి మంగళవారం మంత్రి ఫరూక్ పింఛన్‌లు పంపిణీ చేశారు. అనంతంర ఆయన మాట్లాడారు. పింఛన్‌దారులతో మంత్రి మాట్లాడారు. చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, ఫింఛన్ ఎంత వస్తోంది అని అడిగారు. పింఛన్‌ల పంపిణీ చరిత్ర నిలిచిపోతుందన్నారు. నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, ఎస్ఆర్.బి.సి డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్‌నయాబ్‌మహమ్మద్ ఫయాజ్ పాల్గొన్నారు.

## తూ.గో జిల్లాలో రేవ్ పార్టీ.. ప.గో జిల్లా వ్యక్తులే కీలకం!




**విశ్వంభర, ఏలూరు:** తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలో రేవ్‌పార్టీ తరహాలో వేడుకలు కలకలం రేపాయి. పోలీసులు పక్కా సమాచారంతో దాడి చేసి, పలువురిని అదుపులోకి తీసుకున్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడి గేటు సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌పై సోమవారం తెల్లవారుజామున ప్రత్యేక, స్థానిక పోలీసు సిబ్బంది సంయుక్తంగా దాడి చేశారు. ఆ సమయంలో పలువురు పురుషులు మద్యం తాగుతుండగా, మహిళలు నృత్యం చేస్తూ కనిపించారు. అందరినీ అదుపులోకి తీసుకున్నారు. ఫంక్షన్ హాల్ నిర్వాహకులు సత్తి బామిరెడ్డి, సత్తి రామిరెడ్డి, గుంటూరుకు చెందిన ఫెర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రంగేటి గోపాలకృష్ణ సహా మొత్తం 19 మందిని అరెస్టు చేశారు. కాకినాడకు చెందిన ముగ్గురు, రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకుని ప్రత్యేక హోమ్‌కు తరలించారు.ఈ రేవ్ పార్టీలో పశ్చిమ గోదావరి జిల్లా వ్యక్తులే కీలకంగా ఉన్నట్లు సమాచారం. గోపాలకృష్ణ అనే వ్యక్తి రూ.18 వేలకు ఫంక్షన్ హాల్ బుక్ చేసి పార్టీ నిర్వహించినట్లు తెలుస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా తణుకు, ఆచంట, గోపాలపురానికి చెందిన 10 మంది ఎరువుల డీలర్లను గోపాలకృష్ణ రప్పించాడు. కాకినాడకు చెందిన మహిళద్వారా వచ్చిన ఐదుగురు అమ్మాయిలుతో మద్యం తాగుతూ డ్యాన్స్‌లు చేశారు. ఈ కేసులో ఫంక్షన్ హాల్ యజమాని కుమారుడు సహా 10 మంది డీలర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## భవిష్యత్తులో జ్యోతిష శాస్త్ర విశ్లేషణలకు 'శంకరమంచి' పరిశోధనలు స్ఫూర్తి



**బెంగళూరు:** కర్ణాటకలోని శృంగేరి శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా విశేష జ్యోతిష పరిశోధనల సారాంశాన్ని స్వామి వారికి శృంగేరి ఆస్థాన జ్యోతిష విద్వాంసులు శంకరమంచి రామకృష్ణ శాస్త్రి సమర్పించారు. శంకరమంచి పరిశోధనలపై విధుశేఖర భారతీ స్వామి ప్రశంసించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ పరిశోధనలు భవిష్యత్తులో ఆధ్యాత్మిక, జ్యోతిష శాస్త్ర విశ్లేషణలకూ స్ఫూర్తిగా నిలుస్తాయ న్నారు. ఈ సందర్భంగా శంకరమంచి రామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ శ్రద్ధతో, కష్టపడి చేసిన ఏ కృషికైనా దైవానుగ్రహం అవసరమన్నారు. జగద్గురువుల ఆశీస్సులతో పరిశోధనలు మరింత ఉన్నత స్థాయికి అధిరోహిస్తాయని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం భక్తులందరికీ ఆధ్యాత్మిక ప్రేరణతో పాటు భవిష్యత్తు సాధనకు ఒక దిశానిర్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో దర్శనం శర్మ, కాసుల రాధా కృష్ణ శర్మ, శాస్త్రుల వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం మాయం కేసులో నిందితులకు రిమాండ్



**విశ్వంభర, మచిలీపట్నం:** రేషన్ బియ్యం మాయం కేసులో నిందితులకు మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల రిమాండ్ విధించారు. మచిలీపట్నం సబ్‌జైలుకు నిందితులను తరలించారు. ఈ కేసులో నిందితులుగా గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ మంగరాజు ఉన్నారు. వీరిని రాత్రి 11 గంటలకు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పేర్ని జయసుధకు ఇప్పటికే ముందస్తు బెయిల్ లభించిన విషయం తెలిసిందే.



కొలువైన అయోధ్యరాముడు.. మూడోసారి ప్రధానిగా మోడీ

అమల్లోకి పౌరసత్వ సవరణ చట్టం.. న్యాయ సంహిత

బాబా సిద్ధిఖీపై కాల్పులు.. ఉలిక్కిపడిన ముంబయి..

దిగ్గజాలు రతన్ టాటా, మన్మోహన్ సింగ్ కు వీడ్కోలు..

నేటితో 2024 పాతబడిపోతుంది. కొత్త ఏడాది సంబురాలకు కొన్నిగంటలే ఉంది. అయితే, కొత్త అడుగులు తడబడకుండా ఉండాలంటే.. గతం నేర్పన అనుభవాలు మనలో పదిలంగా ఉండాలి. అందుకే ఈ ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలు ఓసారి చూద్దాం..!

# 2024 సింహావలోకనం

**అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం..**

లోక్‌సభ ఎన్నికలకుముందు కేంద్ర ప్రభుత్వం 'పౌరసత్వ సవరణ చట్టం-2019 (' అమల్లోకి తీసుకువచ్చింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం పౌరసత్వాన్ని ఇచ్చేందుకు ఈ నిబంధనల్ని కేంద్రం రూపొందించింది.

**భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం..**

అలాగే జులై నుంచి భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమైన సంగతి తెలిసిందే. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ)ను కేంద్రం అమల్లోకి తీసుకువచ్చింది. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి.. ఇలా వాటిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**లోక్ సభ ఎన్నికల పండగ..**

ప్రతి ఐదేళ్లకు ఒకసారి మనల్ని పాలించే నేతలను ఎంచుకునే వీలును భారత రాజ్యాంగం కల్పించింది. దానిలో భాగంగా ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. వరాల జల్లు, మాటల తూటాలు, విమర్శనాస్త్రాలతో కొన్నినెలల పాటు రాజకీయాలు వెడెక్కాయి. ఏప్రిల్ నుంచి ఏడు దశలుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. మూడోసారి నరేంద్రమోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక ఆ తర్వాత ఎంతో కీలకమైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అనుకూల ఫలితాలు సాధించింది. మరోపక్క 2019లో ఆర్టికల్ 370 రద్దవడంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఈ ఏడాదే ఎన్నికలు జరిగాయి. అక్కడ 2014 తర్వాత జరిగిన ఎన్నికలు అందరి దృష్టిని ఆకర్షించాయి. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో కాస్త పుంజుకున్నప్పటికీ.. మళ్లీ రాష్ట్రాల విషయానికి వచ్చే సరికి చతికిలపడింది.



**వయనాడ్ లో ప్రకృతి సృష్టించిన పెను విలయం..**

ప్రకృతి అందాలకు నెలవైన కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన పెను విపత్తు ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి గ్రామాలను నేలమట్టం చేశాయి . ఈ వైపరీత్యంలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. ఆస్తి నష్టం గురించి చెప్పనవసరం లేదు. అయినవాళ్లను, ఆస్తులను కోల్పోయిన వయనాడ్ ప్రజల రోదనలకు అంతేలేకుండా పోయింది.

**మాల్దీవుల మంత్రుల నోటిదురుసు..**

ఈ ఏడాది మొదటినెలలో ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటన చేశారు. లక్షద్వీప్‌లో పర్యటించి సాహసాలు చేయాలనుకునేవారు ఇక్కడికి రావాలని పిలుపునివ్వడంపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. దాంతో రెండు దేశాల దౌత్యపరమైన ఒడుదొడుకులు ఏర్పడ్డాయి. తర్వాత ఆ తప్పిదాన్ని మాల్దీవులు సరిదిద్దుకునే ప్రయత్నం చేసింది. ఆ దేశ అధ్యక్షుడు ముయిజ్జు భారత్ పర్యటనకు రావడానికి ముందు ఆ మంత్రులు రాజీనామా చేశారు. ప్రస్తుతం రెండుదేశాల మధ్య సంబంధాలు కాస్త మెరుగైనట్లు కనిపిస్తున్నాయి.

**ఆర్జీకర్ ఆస్పత్రిలో జూనియర్ వైద్యురాలు మృతి**

ఆగస్టు 9న కోల్‌కతా లోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో జూనియర్ వైద్యురాలు సెమినార్ హాల్‌లో అర్ధనగ్న స్థితిలో విగత జీవిగా కన్పించిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సీబీఐ ఆ కేసు విచారిస్తోంది. ఘటన జరిగిన వెంటనే సంజయ్ రాయ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అప్పటి కళాశాల ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌పై ఎన్నో అనుమానాలు వ్యక్తమయ్యాయి. తోటి వైద్యులు, రాజకీయ నేతలు, వివిధ రంగాల ప్రముఖులు, ప్రజల నిరసనలతో కొంతకాలంపాటు పశ్చిమబెంగాల్ హోరెత్తింది. అయితే నెలలు గడుస్తున్నా మృతురాలి తల్లిదండ్రుల ఆవేదనకు మాత్రం ఊరట లభించలేదు.

**భారత్‌లో బంగ్లా ప్రధాని హసీనా ఆశ్రయం..**

భారత మిత్రదేశాల్లో ఒకటైన బంగ్లాదేశ్‌లో ఈ ఏడాది తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంది. రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి, భారత్‌లో ఆశ్రయం పొందాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇంతకాలం ఉక్కుపాదంతో తన వ్యతిరేకులను అణచివేసిన ఆమె.. చివరకు అన్నింటిని వదులుకొని పొరుగు దేశంలో ఆశ్రయం పొందుతున్నారు. ఆ తర్వాత నుంచి బంగ్లాలో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నాయి.

**బాబా సిద్ధిఖీపై కాల్పులు.. ఉలిక్కిపడిన ముంబయి..**

అక్టోబరు 12న ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ ముంబయిలోని తన కుమారుడి కార్యాలయంలో ఉండగా.. కొందరు దుండగులు ఆయనపై కాల్పులకు పాల్పడిన విషయం తెలిసిందే. దసరా పండగ సమయంలో జరిగిన ఆ ఘటనతో ముంబయి నగరం ఉలిక్కిపడింది. ఈ ఘటనకు తామే కారణమని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుంది.

**చైనాతో భారత్ గస్తీ ఒప్పందం..**

భారత్-చైనా సంబంధాలను ప్రభావితం చేసే కీలక పరిణామం అక్టోబర్‌లో చోటుచేసుకుంది. వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు.

**దిగ్గజాలకు వీడ్కోలు..**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, దిగ్గజ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ గ్రహీత, టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా ఈ ఏడాది మనల్ని వీడారు.

### అయోధ్యలో కొలువైన బాలరాముడు...

**ఈ ఏడాది జనవరి 22న కౌసల్య తనయుడు బాలరాముడి రూపంలో ప్రసన్న వదనంతో అయోధ్య లో కొలువయ్యాడు 500ఏళ్ల కల నెరవేరింది. రామనామ స్మరణ మధ్య ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభవంగా జరిగింది. ఆ వేడుకకు దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామీజీలు కలిపి దాదాపు 7 వేల మంది విచ్చేశారు. రాజకీయ, సినీ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు ప్రాణప్రతిష్ఠ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించి పులకించిపోయారు.**

# ప్రపంచ రాజకీయ గతిని మార్చిన ఏడాది!

## బైడెన్‌కు బై బై.. ట్రంప్ రిటర్న్

### ఐదోసారి అధికారాన్ని చేపట్టిన పుతిన్

### బ్రిటన్‌లో లేబర్ పార్టీకి అధికారం..

### పాకిస్తాన్‌లో సంకీర్ణం.. శ్రీలంకకు నూతన అధ్యక్షుడు

భారత్ సహా అనేక దేశాల్లో ఆసక్తికర రాజకీయాలకు ఈ ఏడాది వేదికైంది. ప్రపంచ జనాభాలో దాదాపు సగం (370 కోట్లమంది) జనాభా కలిగి ఉన్న సుమారు 72 దేశాలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నాయి. దక్షిణాఫ్రికా మొదలు భారత్, అమెరికా వంటి దేశాల్లో ప్రజాస్వామ్య పండగ వాతావరణం కనిపించింది. ఉక్రెయిన్ యుద్ధం , పశ్చిమాసియాలో సంక్షోభాలు కొనసాగుతున్న సమయంలోనే ఈ ఎన్నికలు జరగ్గా.. గెలుపోటములతో ఆయా దేశాల్లో రాజకీయంగా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

సుదీర్ఘ కాలంగా అధికారంలో ఉన్న అనేక మంది దేశాధినేతలకు 2024 ఏడాది ఓ సవాళ్ల సంవత్సరంగా మిగిలింది. అగ్రరాజ్యం అమెరికా మొదలు, బ్రిటన్, మెక్సికో తదితర దేశాల్లో నాయకత్వ మార్పిడికి ఓటర్లు జై కొట్టారు.

**బైడెన్‌కు బై బై.. ట్రంప్ రిటర్న్..**

అమెరికా ఓటర్లు.. బైడెన్ పాలనకు బై బై చెప్పారు. డెమోక్రాట్లకు విరామం ఇస్తూ రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ పాలనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇలా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని అమెరికన్లు ఎన్నుకోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం.

**పుతిన్ ఐదోసారి..**

రష్యా ఎన్నికల్లో విజయం సాధించిన వ్లాదిమిర్ పుతిన్ ఐదోసారి అధికారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రక్రియపై అనేక ప్రశ్నలు వచ్చినప్పటికీ.. దాదాపు 80శాతం ఓటర్ల మద్దతుతో గెలిచినట్లు ప్రకటించారు.

**బ్రిటన్‌లో లేబర్ పార్టీకి అధికారం..**

బ్రిటన్ రాజకీయాల్లోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జులైలో జరిగిన ఎన్నికల్లో బ్రిటన్ ఓటర్లు కీలక తీర్పు వెలువరించారు. 14 ఏళ్ల కన్జర్వేటివ్ పార్టీ పాలనకు తెరదించుతూ.. లేబర్ పార్టీకి అధికారం కట్టబెట్టడంతో కీర్ స్టార్మర్ పాలనాపగ్గాలు చేపట్టారు. మెక్సికోలో జరిగిన ఎన్నికల్లో క్లాడియా షీన్‌బామ్ విజయం సాధించారు. దీంతో ఆ దేశ తొలి మహిళా అధ్యక్షురాలిగా నిలిచారు.

**పాకిస్తాన్‌లో సంకీర్ణ ప్రభుత్వం..**

ఫ్రాన్స్‌లో ఈ ఏడాది జూన్‌లో మొదటిదశ, జులైలో రెండో దశలో ఎన్నికలు జరగ్గా.. అధ్యక్షుడు మెక్రాన్ కూటమికి చుక్కెదురయ్యింది. ప్రధాని మంత్రి మైఖేల్ బార్నియర్‌పై విశ్వాస తీర్మానం నెగ్గడంతో నూతన పీఎంగా ఫ్రాంకోయిస్ బెర్నియర్‌ను మెక్రాన్ నియమించారు. జపాన్‌ను సుదీర్ఘ కాలంగా పాలించిన లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ఓటమి చవిచూసింది. దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది.

**పొరుగుదేశాల్లో సంక్షోభాలు..**


భారత్ పొరుగుదేశాలు రాజకీయంగా కీలక పరిణామాలు ఎదుర్కొన్నాయి. పాకిస్థాన్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి జరిగిన ఎన్నికల్లో పీఎంఎల్ఎన్, పీపీపీతోపాటు మరికొన్ని పార్టీలు కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐపై నిషేధం విధించినప్పటికీ.. ఆ పార్టీకి చెందిన అనేక మంది స్వతంత్రులుగా పోటీ చేశారు. వీరిలో దాదాపు 100 మంది విజయం సాధించి నేషనల్ అసెంబ్లీలో అడుగుపెట్టారు.

**నూతన అధ్యక్షున్ని ఎన్నుకొన్న శ్రీలంక...**

రాజకీయ, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న శ్రీలంక.. ఈ ఏడాది నూతన అధ్యక్షుడిని ఎన్నుకొంది. సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పవర్ కూటమి విజయం సాధించింది. దీంతో అనుర కుమార దిసనాయకే శ్రీలంక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.

**బంగ్లాలో మహమ్మద్ యూనస్ తాత్కాలిక నాయకత్వం..**

ఈ ఏడాదిలో బంగ్లా రాజకీయాల్లో ఊహించని సంఘటనలు చోటుచేసుకున్నాయి. జనవరిలో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన షేక్ హసీనా.. దేశ ప్రధానిగా ఐదోసారి బాధ్యతలు చేపట్టారు. కానీ, దేశవ్యాప్తంగా ఉవ్వెత్తున ఎగసిన ఆందోళనలతో కొన్ని నెలల్లోనే ఆమె ప్రభుత్వం పడిపోయింది. ఈ తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో షేక్ హసీనా దేశాన్ని వీడి భారత్‌లో తలదాచుకుంది. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది.



### వ్యాసాలు, కవితలకు ఆహ్వానం

**విశ్వంభర ఎడిటోరియల్ పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను, కవితలను ఆహ్వానిస్తున్నాం. ఈ కింది చిరునామాకు పోస్టులో లేదా ఈ-మెయిల్ ద్వారా పంపించగలరు. మీ వ్యాసం 1000 పదాలకు మించకుండా ఉండాలి. తెలుగు యునీకోడ్‌లో టైప్ చేసి పంపిన వాటికి ప్రాధాన్యం ఉంటుంది. రచయితలు విశ్వంభరకు మాత్రమే పంపుతున్నామని హామీపత్రం జత చేయాలి.**

**చిరునామా:**

V3 న్యూస్, విశ్వంభర తెలుగు దినప్రతిక కార్యాలయం, ప్లాట్ నంబర్ 204, రెండో అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నంబర్ 1560 ఎదురుగా, చైతన్యపురి ఎక్స్ రోడ్డు, హైదరాబాద్-500060

ఈ-మెయిల్: editpagevishwambhara@gmail.com
ఇతర వివరాలకు సెల్ నం: 9441222429 సంప్రదించగలరు.

# అభివృద్ధికి బాట.. సంక్షేమానికి బాసట

> తెలంగాణలో 2024లో రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఆరు గ్యారెంటీలలో కొన్నింటిని పూర్తిచేసింది. మరికొన్నింటి అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. 2024వ సంవత్సరంలో రైతుసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చింది. విద్యారంగానికి, వైద్యరంగానికి, పారిశ్రామిక రంగానికి తగిన ప్రాధాన్యత ఇచ్చింది.

### మహాలక్ష్మి పథకం అమలు..

రూ.1.73 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. రూ.500కు గ్యాస్ సిలిండర్ అందిం చడంతోపాటు 200 యూనిట్లలోపు పేదలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నది. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక చేయూతనిచ్చే ఎల్పీజీ గ్యాస్ సబ్సిడీ రూ. 500లను 43 లక్షల లబ్ధిదారులకు అందజేస్తోంది. గృహజ్యోతి కింద రాష్ట్ర వ్యాప్తంగా 49,54,834 కుటుంబాలు లబ్ధి పొందగా రూ.1,336 కోట్లను ప్రభుత్వం రిలీజ్ చేసింది. హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు 40% పెంచింది. ఇందిరా మహిళా శక్తి పాలసీ ద్వారా వ్యాపారవేత్తలుగా తీర్చిద్దడానికి లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు, రాష్ట్ర వ్యాప్తంగా 150 ఇందిరా మహిళా శక్తి భవనాలు, 57,512 సంఘాలకు రూ.1,747 కోట్ల మేర వడ్డీ లేని రుణాలు ఇవ్వడమే కాకుండా సెర్ప్ ద్వారా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రణాళికలను రచిస్తోంది. ఎస్.హెచ్.జి గ్రూపులకు స్త్రీ నిధి ద్వారా రుణాలు 1,91,154 సభ్యులకు రూ.1747 కోట్ల రుణాలు ఇస్తూ ఆర్థిక చేయూతను ఇస్తోంది.

### రైతు సంక్షేమానికి ప్రాధాన్యత..

2024లో తెలంగాణలో 66 లక్షల పైచిలుకు ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. భారతదేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించారు. కాంగ్రెస్ సర్కారు వరిని ప్రోత్సహించి రూ.500 బోనస్ అందజేస్తున్నది. 2 లక్షల వరకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో కలిపి 25,35,964 రైతు కుటుంబాలకు రూ.20,616.89 కోట్ల రుణమాఫీ చేశారు.

### విద్యారంగానికి ప్రాధాన్యం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికాలంలోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చింది. బడ్జెట్లో విద్యా శాఖకు రూ.21,292 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. పాఠశాలల్లో మౌలిక వసతులకు రూ.1,100 కోట్లు ఖర్చు చేశారు. రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు సర్కారు పదోన్నతులు కల్పించింది. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసింది సర్కారు. ఏటా రెండు సార్లు టెట్ నిర్వహిస్తున్నది. పేద పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 65 ఐటీఐలను రూ.2,106 కోట్ల వ్యయంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఐటీసీ) లుగా మార్చారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించారు. యువత ఆధునిక నైపుణ్యాలు నేర్చుకొని ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేలా ఈ స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలను తీర్చిదిద్దనున్నారు. వీసీల నియామకాలను చేపట్టారు.

### వైద్య రంగం ప్రక్షాళన

2024లో ప్రభుత్వం వైద్యారోగ్య శాఖపై ఏకంగా రూ.10 వేల కోట్లు ఖర్చుచేసింది. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి పది లక్షల రూపాయల విలువైన ఉచిత వైద్యం అందేలా కృషి చేస్తున్నది. ఏడాదిలోనే ఆరోగ్య





శాఖలో 14వేల ఉద్యోగాలను భర్తీ చేశారు. కొత్తగా 213 కొత్త అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. వీటితో కలిపి రాష్ట్రంలో అంబులెన్స్‌ల సంఖ్య 790 నుంచి 1003కి పెరిగింది. ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చింది. దీంతో ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున, మొత్తం 400 ఎంబీబీఎస్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా 50 పీజీ సీట్లు మంజూరయ్యాయి. వీటితో కలిపి ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్య 1191కు చేరింది. 6,956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీచేసింది. 16 నర్సింగ్ కాలేజీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 960 సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. 28 పారా మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ప్రారంభించింది. వైద్య రంగాన్ని సర్కారు ఆధునీకరించింది. పేదల వైద్యం విషయంలో ప్రభుత్వం ఆరోగ్య శ్రీని రూ.10లక్షలకు పెంచి ఆరోగ్య భరోసా ఇస్తోంది. 28 పారా మెడికల్ కాలేజీల ఏర్పాటు, నిమ్స్ హాస్పిటల్లో అన్ని వైద్యసేవలకు ఆరోగ్య శ్రీ వర్తింపు, గాంధీ ఆస్పత్రిలో ఐ.వీ.ఎఫ్, రీజనల్ సెంటర్ల ఏర్పాటు, డిజిటల్ హెల్త్ కార్డ్స్, పెండింగ్ బిల్లులు విడుదల ఇలా 8 నెలల కాలంలోనే వైద్యశాఖలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు.

### పెట్టుబడులకు స్వర్గధామం..

కొద్ది నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారుల బృందం అమెరికా, సౌత్ కొరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా దిగ్గజ కంపెనీల పారిశ్రామికవేత్తలతో అనేక ఒప్పందాలు చేసుకున్నారు. ఇందుకుగాను దాదాపు 35వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఒప్పందాలు పూర్తి చేసుకున్నారు. వీటి వల్ల దాదాపు 30వేల నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి.

### ఏడాదిలో ప్రగతి పనులు, పథకాలకు పునాది కులగణన..హైడ్రా..

దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచేలా ప్రభుత్వం కుల గణన చేపడుతోంది.దీంతో అన్ని కులాలకు తగిన న్యాయం జరగనుంది. దళిత, గిరిజన, ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రపంచస్థాయి సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ కొత్త క్యాంపస్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. హైడ్రాతో చెరువులను, నీటివనరులను కబ్జా చేసిన వారి గుండెల్లో నిద్రపోతున్నారు. చెరువులకు పూర్వవైభవం తెస్తున్నారు. మూసీ నది ప్రక్షాళనకు పూనుకుని హైదరాబాద్ నగరానికి పూర్వవైభవం తేనున్నారు.

### హైదరాబాద్‌లో..


హైదరాబాద్ లో మౌలిక వసతుల పరంగా భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడంతో పాటు పలు పనులకు ప్రారంభోత్సవాలు చేసింది. గ్రేటర్ ప్రగతిలో కీలకమైన జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలు ప్రభుత్వ ఆర్థిక దన్నుతో ప్రత్యేక ప్రాజెక్టులతో ముందుకు సాగాయి. మెట్రోరైలు మొదటిదశలో మిగిలిపోయిన పాతబస్తీ మెట్రోకి సీఎం రేవంత్‌రెడ్డి మార్చి 8న ఫలక్‌నుమాలో శంకుస్థాపన చేశారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కి.మీ. మార్గాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత ఈ మార్గాన్ని చాంద్రాయణగుట్ట వరకు మరో రెండు కిలోమీటర్లు రెండోదశలో పొడిగించారు.మెట్రోరెండో దశలో 116.4 కి.మీ. మార్గానికి అక్టోబరులో మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో మొదటిభాగంలో ఐదు కారిడార్లు.. 76.4 కి.మీ.కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)ను కేంద్రం ఆమోదం కోసం పంపించారు. రూ.24,269 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు.నాగోల్‌శంషాబాద్, రాయదుర్గం కోకాపేట,ఎంజీబీఎస్‌చాంద్రాయణగుట్ట,మియాపూర్ పటాన్‌చెరు, ఎల్బీనగర్‌హయత్‌నగర్ మెట్రో మార్గాలను నాలుగేళ్లలో పూర్తిచేయాలనేది లక్ష్యం. పాతబస్తీ, మెట్రో విస్తరణకు సంబంధించిన పనులకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.1100 కోట్లు ప్రతిపాదించారు.రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెల నుంచి ఆహారభద్రత కార్డు కలిగి ఉండి.. 200 యూనిట్ల లోపు ఉన్న వినియోగదారులకు సున్నా కరెంటు బిల్లుల జారీ ప్రక్రియ మొదలు పెట్టింది. గ్రేటర్‌లో ప్రతినెలా 11 లక్షల మంది ఈ పథకంతో ప్రయోజనం పొందుతున్నారు. వాడకాన్ని బట్టి ప్రయోజనం పొందే వినియోగదారుల సంఖ్య ప్రతి నెలా మారుతోంది.

రాజధానిలో ప్రపంచస్థాయి మౌలిక సౌకర్యాలను సాకారం చేయడమే లక్ష్యంగా ఈ ఏడాదిని జీహెచ్ఎంసీ సద్వినియోగం చేసుకుంది. ప్రభుత్వం నుంచి రూ.550కోట్ల నిధులందాయి.

## 2024 తెలంగాణ రౌండప్

### తెలంగాణ రాజకీయాల్లో..

# ఏడాదంతా మంటలే..




2024 ఏడాదంతా తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్‌లో జోష్ కనిపించగా, బీఆర్ఎస్‌కు కష్టాలు తప్పలేదు. ఇక బీజేపీ స్లో అండ్ స్టడీ అన్నట్లుగా రాజకీయాలు సాగాయి. లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ డక్ ఔట్ అయింది. 17 లోక్‌సభ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేకపోయింది. కాలి తుంటి ఎముక విరిగినా లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి సత్తాచాటాలని గులాబీ బాస్ కేసీఆర్ అనుకున్నారు. ఈమేరకు బస్సుయాత్ర చేశారు. అధికార కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. కానీ పసలేని విమర్శలతో బీఆర్ఎస్‌కు ఎలాంటి లాభం జరుగలేదు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది, చక్రం తిప్పుతామని ఇలా ఎన్నెన్నో చెప్పారు. కానీ, ఎన్నికల ఫలితాలు గులాబీ పార్టీకి షాక్ ఇచ్చాయి. ఒక్క సీటుకూడా గెలుచుకోలేదు. మరీ దారుణం ఏమిటంటే... సగానికిపైగా సీట్లులో డిపాజిట్ కోల్పోయింది. లోక్‌సభ ఎన్నికలు ముందు కవితను ఈడీ అరెస్టు చేసింది. దాదాపు 5 నెలలు ఆమె తిహార్ జైల్లో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆమె జైల్లోనే ఉన్నారు. కవిత అరెస్టు తమకు కలిసి వస్తుందని గులాబీ నేతలు భావించారు. కానీ, కవితను అరెస్టు చేయడం మంచిదే అన్నట్లుగా తెలంగాణ ఓటర్లు బీఆర్ఎస్‌కు తీర్పునిచ్చారు. ఈ పరిణామాన్ని బీఆర్ఎస్ అస్సలు ఊహించలేదు. ఇక ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయి. హైదరాబాద్‌లో పాగా వేయాలనుకున్న బీజేపీ ఆశలు నెరవేరలేదు. ఎంఐఎం తన ఒక్క స్థానం నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ ఓటుబ్యాంకు దారుణంగా పడిపోయింది. ఆ ఓట్లుపూర్తిగా బీజేపీకి బదిలీ అయ్యాయి. అప్పటి నుంచి కేసీఈఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఒక్క రోజు అసెంబ్లీకి వచ్చారు. కేటీఆర్, హరీశ్ పార్టీని జోడెద్దుల్లా నడిపిస్తున్నారు. ఇటీవలే కవిత యాక్టివ్ అయ్యారు. ఇక లోక్‌సభ ఎన్నికల సమయంలో మొదలైన వలసలు లోక్‌సభ ఎన్నికల తర్వాత వరకు కొనసాగాయి. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై అనర్హత వేటు కోసం బీఆర్ఎస్ చేసిన ప్రయత్నాలు కూడా బెడిసి కొట్టాయి. పార్టీకి రిలీఫ్ ఏమిటంటే.. కేటీఆర్, హరీశ్‌రావు యాక్టివ్‌గా పోరాడడమే.

### కాంగ్రెస్‌కు కలిసివచ్చినా అసంతృప్తే..

2023 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లోసంచలన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు 2024 పెద్దగా నష్టం చేయకపోయినా.. చెప్పుకోదగిన లాభం కూడా చేయలేదు. పార్లమెంటు ఎన్నికల్లో 13 గెలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ, కేవలం సింగిల్ డిజిట్ 8కే పరిమితమైంది. బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన బలమైన నేతలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. కానీ 8 స్థానాలకే పరిమితమైంది. ఇక మంత్రివర్గ విస్తరణ జరగడం లేదు. 12 మందితో ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ఇప్పటికీ అదే కొనసాగుతోంది. మంత్రి పదవుల కోసం వేచి చూస్తున్న వారిలో అసంతృప్తి పెరుగుతోంది. ఇక బీఆర్ఎస్ అధికార పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అన్నిరకాలుగా దాడిచేస్తోంది.

### నిదానంగా బీజేపీ...

తెలంగాణలో బీజేపీ స్లో అండ్ స్టడీ ఫార్ములాను అనుసరిస్తోంది. బండిసంజయ్ అధ్యక్షుడిగా పార్టీని పరుగులు పెట్టించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిష్టానం సంజయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. కిషన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీకి పెద్దగా ప్రయోజనాలు చేకూరలేదు. అయినా లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు బీజేపీకి భారీగా ఓట్లు వేశారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి కలిసి వచ్చాయి. కేంద్ర మంత్రిగా, తెలంగాణ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు నిర్వహించడం లేదు. సీనియర్లు, పాత, కొత్త నేతల మధ్య సమన్వయం కుదరడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాలుగ ఎలిచింది. బీజేఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విఫలమయ్యాడు. అదికూడా బీజేపీకి మైనస్‌గా మారింది. 2025లో అయినా బీజేపీ జాతకం మారుతుందో లేదో చూడాలి.

### గ్రేటర్ హైదరాబాద్లో సత్తా చాటిన బీజేపీ.. పత్తాలేని బీఆర్ఎస్.. కాంగ్రెస్ ది రిక్తహస్తం..

గ్రేటర్ పరిధిలో లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో జాతీయస్థాయిలో హేమాహేమీలైన పలువురు నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ కోసం ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు సైతం గ్రేటర్‌లో ప్రచార షోలు నిర్వహించారు. మహా నగర పరిధిలోని నాలుగింట మూడు స్థానాల్లో గెలిచి బీజేపీ తన హవా చాటుకుంది. హైదరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన మాధవీలత పాతబస్తీలో ప్రచారంతో ఫైర్‌బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. ఎప్పటిలాగే హైదరాబాద్ ఎంపీగా ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ (ఐదోసారి) గెలవగా, సికింద్రాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి సిట్టింగ్ సీటును నిలుపుకున్నారు. మరోమారు కేంద్రమంత్రి అయ్యారు. దేశంలోనే అత్యధిక ఓట్లున్న మల్కాజిగిరి నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ గెలుపొందారు. చేవెళ్ల నుంచి అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపొందారు. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి సిట్టింగ్ స్థానాన్ని తిరిగి గెలవలేకపోయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన ఆ నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ జెండా ఎగరలేదు. చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్‌ల నుంచి పోటీ చేసిన ఆపార్టీ అభ్యర్థులు గడ్డం రంజిత్‌రెడ్డి, సునీతా మహేందర్‌రెడ్డి, దానం నాగేందర్‌లు సైతం ఓటమి పాలయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటును కూడా దక్కించుకోలేకపోయింది. సికింద్రాబాద్ స్థానానికి సీనియర్ ఎమ్మెల్యే పద్మారావును బరిలో దింపినా ఫలితం లేకుండా పోయింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేసిన రాగిడి లక్ష్మారెడ్డి, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ఓటమి పాలయ్యారు. కిషన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలో దింపినా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు సికింద్రాబాద్‌లో గెలవలేకపోయాయి. పార్టీ మారి బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన దానం నాగేందర్, బీఆర్ఎస్ నుంచి నిలబడ్డ పద్మారావులు గెలవలేకపోయారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో జరిగిన ఉప ఎన్నికలో బీఆర్ఎస్ నుంచి ఆమె సోదరి నివేదిత, బీజేపీ నుంచి బరిలో నిలిచిన వంశీ తిలక్ గెలవలేకపోయారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన శ్రీగణేశ్ గెలిచారు.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com